CP03Ş211
c

జైలు రోజులు

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

అనువాదం

ఏడిద కామేశ్వరరావు

894.827
K15

దేశి కవితా మండలి
గవర్నరుపేట :: బెజవాడ

Blank Page

1 to 8

Page Missing

1 to 8

Page Missing

CP 0352 211

నా హృదయంలో సుడులు తిరుగుతూవున్న ఈ భావాలను కనిపెట్టిందో, ఏమో! రిటా నావంక చూస్తూనే చటుక్కున దరహాసం చేసింది.

"ఈరోజుల్లో జీవితం ఎంతతమాషాగా వుంటున్నదమ్మా! జైలుకు వెళ్లవలెనని నాకు కూడా కోరిక కలుగుతున్నది!" అన్నది. వెంటనే ఆపసి పిల్ల ధైర్యంచూచి నాకు ఆశ్చర్య సంభ్రమాలు కలిగినవి. యిక విచారించవల సినఅవసరం లేదనుకొన్నాను. హృదయం తేలిక పడ్డది. క్రిందకువంగి 'రిటా' ను గాఢంగా ముద్దుపెట్టుకొన్నాను.

తార అన్నది. "అమ్మా! వెలుపలికి పోదాం, పద. అక్కడ నీవద్ద నుండి మేమందరం వీడ్కోలు పుచ్చుకుంటాం. ఈ యెడబాట్లను మనంఎంత ధైర్యంగా స్వీకరిస్తామో ఆపోలీసులు కళ్లారా చూడవలెనని నాకు ఆశగా వుంది."

నాతోపాటు వాళ్లందరు తలవాకిటకు వచ్చారు. అక్కడ మేమంతా ఒకరి నుండి ఒకరు వీడ్కోలు పుచ్చుకొన్నాం.

"అమ్మా! నీవు ఏమీ విచారించ కుడవద్దు. పిల్లల సంరక్షణ భారం నేనువహిస్తాను. ఏమీ భయం లేకుండా సత్యంగా నే గడచి పోతుంది..." అన్నది లేఖ — నా బుజాలు చుట్టి గట్టిగా కౌగలించుకొంటూ.

"శెలవు తల్లీ! శెలవు! మనప్రతాకాన్ని నిత్యనీరాజనంతో ఎగుర వేస్తూనేవుంటాము" అన్నది తార. ఆమె నేత్రద్వయం శక్తి తారలవలె మెరుస్తున్నాయి ఉత్సాహ సహసంతో మందహాసం చేస్తూ ఆమె నావైపు నిండుగా, కనులపండువగా చూచింది.

రిటా మాత్రం నన్ను గాఢంగా హత్తుకొని కొంతసేపటివరకు వదలి పెట్టలేదు. కాని ఆమె కంఠధ్వనిమాత్రం ఏమీ బెదురులేదు. దృఢంగానే ఆమె అన్నది. "అమ్మా! నీ జాగ్రత నీవు చూచుకో. నిర్బంధవాసంలో నీవు లోపలవుంటే బయటవుండి మేము బ్రిటిష్‌వారితో పోరాడుతూనే వుంటాము."

ఇంతలో మాయింటినొఖరులుకూడా కొందరు అచటికివచ్చారు. అం దువల్ల వారివద్దనుండికూడా వీడ్కోలునందడానికి నాకు అవకాశంకలి గింది. కాని వారిలోకొందరికి నా బిడ్డలకున్నంత ధైర్యంకూడా లేకపోవడం చిత్రం. మేనమామ కొంతమందికళ్ళు అశ్రుపూరితాలైనవి. వారివద్దకూడా

సెలవు పుచ్చుకొని ప్రహరీ గోడ గుమ్మంవైపు నేను ముందునడిచాను. ప్రతి రాత్రిపూటా మామూలుగావుండునట్లుగా అదితాళంవేసేవుంది. దానినిచూచి నాకు ఆశ్చర్యంకలిగింది — మరిపోలీసులు లోనికి ఎట్లురాగలిగారు? ప్రక్కనున్న ఉపద్వారంగుండా లోనికివచ్చివుంటారు. అనుమానమెందుకు? స్పష్టమవుతూనే వున్నదికదా! ఆద్వారంగుండానే మేముబయటకువచ్చేశాము.

రోడ్డుకు అవతల వైపున మూడో, అంతస్తుకుపైగానో పోలీసులారీలు నిలబడివున్నాయి. ఆచిమ్మచీకటిలో వాటిఅసలు సంఖ్యను నేను గుర్తుపట్టలేకపోయాను. సాయుధులైన మనుష్యులు ఇంకా మరికొంతమంది బయట ఆ కీనీడలో మసులుతుతున్నారు. నన్ను మొదట లారీలోఎక్కనున్నారు. డి. యస్. పి. కారు నడపడానికి ముందుకూర్చున్నాడు. నావెనుక సిటీ మాజిస్ట్రేటు మరికొంతమంది ఉపవిష్టులైనారు. లారీలు బయలుదేరాయి.

పట్టణమంతా కొన్నిగంటలనుండి మిలటరీవారి హస్తాల్లోవుంది. 'మార్షల్ - లా' ప్రతిరూపానా రాజ్యంచేస్తున్నది. 'కర్ఫ్యూ' ఉత్తర్వులు అమలులో వున్నాయి. నిస్తబ్ధమైన వాతావరణంలో మా లారీలు పయనంచేస్తున్నవి, 'నైనీ'కి పోయే ఆరోడ్డు నాకు చాలా చిరపరిచితమైనది. రోడ్డువెంట ప్రయాణంచేస్తూవుంటే నామనస్సులో ఎన్నెన్నో భావాలు దొర్లిపోయాయి. 1921 సంవత్సరంనుండి మేమాదారినిచేసిన అగణిత ప్రయాణాలు స్ఫురణకువచ్చి. సినీమాలో చూస్తూవున్న చిత్తరువుల్లా నా మనోఫలకంపై చరచరా తిరిగిపోయాయి.

ఇంతలో మేము 'యమునా వంతెన' వద్దకు చేరుకున్నాము. వంతెనపై చాలా కట్టుదిట్టమైన కాపలాపెట్టబడివుంది. పహరాదారులు బిగబిరా హెచ్చరికలుచేశారు. "స్నేహితులం" - "పోలీసుకారు" అంటూ మాలారీలనుండి ప్రతిధ్వనులు వెలువడినప్పటికిని - అప్రమత్తతే ఆస్థిగాగల ఆపహరావారికి, మమ్మల్ని ముందుకు పోనీయగల నమ్మకం కుదరలేదు! తమకు ఊడిగం చేసేవారిలో ఈబ్రిటిష్‌వాళ్లు ఎంతటి భయకంపితమైన భక్తిప్రపత్తులను కలిగిస్తారు...!!

'నైనీ'కి చేరుకొనగానే — నావెంటవున్న పోలీస్ అధికారులు : "నేను వస్తూవున్నట్లుగా జైలుఉద్యోగులకు ముందుగా తాము తెలియ

చేయలేద"ని నాతో చెప్పారు. అయితే పోలీస్ వారికి కూడా 'నన్ను అరెస్టుచేయవలసినదను ఆజ్ఞలు చాలా పొద్దుపోయిన తరువాతనే చేరినవట! అందుచేతనే జైలు అధికారులకు నారాక విషయమై వర్తమానం ముందుగా ఎరుకపరచలేదుట! ఒక అరగంట ఆగినతరువాత "స్త్రీలజైలు" గుమ్మం తెరువబడ్డది. జైలుమేట్రన్ —మామూలుజైలు మేట్రన్ వలనే— ఎగరోజుకుంటూ, దిగదగ్గుకుంటూ గబగబా చక్కావచ్చింది. ఆమె ఆతురతచూస్తే- 'గుండెలుచెదరి శ్వాస ఆగిపోయినట్లే అయింది ఆమెకా సమయములో...'' అనిపించింది—

నాకు పూర్వపరిచితమైన ఆపాత "శాల"లోనికే నన్ను తీసుకొని వెళ్లారు. అప్పుడు తెల్లవారుఝామున 3 గం|| 45 ని|| లైంది. క్రింద పరుపు పరుచుకొన్నాను. వాళ్లుబయట తాళంవేశారు. నాలో ఒక నూతన జైలు జీవితాధ్యాయం ప్రారంభమైనది...!

తలనొప్పి మిక్కుటమై నన్ను విపరీతంగా బాధపెడుతున్నది. గుండెలు అతివేగంగా కొట్టుకుంటూ వుండడంవల్ల నిద్రపట్టలేదు. అయినా అలానే పక్కమీద పడుకొన్నాను, గడచిన రెండునాళ్ళ సంఘటనలను గురించి ఆలోచిస్తూ...

లేఖను గురించి నాకు ఆతురత ఎక్కువైంది. చివరకు ఆమెకూడా జైలుకు వస్తుందేమోనని నామనస్సు పరిపరివిధాల పోయింది. అంతకిత్రం నాటిరాత్రి ఆమెశయనించబోతూవుంటే — ఆమెతో కొంతసేపు ఆకబుర్లు ఈకబుర్లుచెప్పాను. ఆధోరణిలో — 'ఆ నాటిసంఘటనల ఫలితంగా ఆమెలోకలిగిన ప్రతి భావాలను శమయింపజేయాలని ఎంతో ప్రయత్నించాను. కాని ఆమె విహ్వలచిత్తం కుదుటపడలేదు. ఆర్ద్రహృదయంతోనే ఆమె అన్నది. "... ఈవేళ నేను చూచినవాటిని మరచి పోవాలంటే ...చాలా కాలం పడుతుంది అమ్మా! నా గుండెల్లో పొంగుకొనిపోతూవున్న ఆద్వేషాలన్నితుడిచిపెట్టాలంటే... ఇంకా దీర్ఘమైన కాలంగడచిపోవాలి...!! వెనకటిరోజులలాంటివాటిని ఇకముందు మనం చూడలేము. సాధారణ దైనిక జీవితక్రమంలో తులతూచగల భవిష్యత్కాలం ముమ్మందు మనకు కనపడదు...! వెనుక అడుగు వేయడమనేది మనకిక లేదు.— అంత్యలక్ష్యానికి— ఆ లక్ష్యంఎటువంటిదైనప్పటికి, ఎంతకష్టసాధ్యమైనదైప్పటికిని-తప్ప

కుండా మనంముందుకు తోసుకొని పోవలసినదే...” అంటూ లేఖ ఎంతో ఉద్రేకంతో, ఉద్వేగంతో, ఏమేమో చెప్పింది...!

— ఔను! ఆమె చెప్పినదంతా యదార్థమే! మనం పురోగమిస్తూనే వుండాలి — అంతిమలక్ష్యాన్ని చేరుకొనేవరకు...!!— ఈ ఆలోచనలతో ఎట్టకేలకు నాకు నిద్రపట్టింది.—

1942 ఆగస్టు 13

మెలకువరాగానే — ఈనాడు నా మొదటి తలపులు నాబిడ్డల్ని గురించి. తలనొప్పి బద్దలుగొడుతూనేవుంది. నేనున్న ‘శాల’ను చిమ్మవలెనని చెబుతూ “లంబార్దర్ని” వచ్చేదాకా నేను అలా పక్కమీదపడుకొనే వున్నాను.

వెనుక నాకు పరిచితమైన వాళ్ళలో ఒకరున్నూ ఇప్పుడచట లేరు. ఆ కొత్త మొహాలన్నీ — ప్రదర్శనశాలలోని వస్తువును చూచినట్లు నన్ను ఎగాదిగా చూడసాగినవి. నీళ్ళులేవు. శుచి, శుభ్రతలకు సంబంధించిన ఆరోగ్య సూత్రాలకచట అసలే ఆస్కారంలేదు. ఆదొడ్డిలో ఒకఅరగంటవరకు నేను అటు ఇటు తిరిగాను. చివరకు విశ్వప్రయత్నంమీద నేరస్థులు స్నానంచేసే కొళాయివద్ద కొంచెం నీరు సంపాదించగలిగాను. ఆనీటితోనే ముఖం కడుగుకొన్నాను. ఏడుగంటలయ్యేసరికి మేట్రిన్ వచ్చింది. పదిగంటలలోపుగా జైలులో రేషన్లు సప్లయిచేయబడవు కనుక-తన ఇంటినుండి కొంచెం ‘టీ’ పంపుతానని’ చెప్పింది. ‘మేట్రిన్’ ఇచ్చే ఆ ‘టీ’ని పుచ్చుకొనవలెననే ఇచ్చనాకు లేదుగాని, నొప్పితో నాతల వ్రయ్యలై పోతున్నందువల్ల టీ పుచ్చుకొంటే కొంత ఉపశమిస్తుందేమోనని ఆశపడ్డాను. కాని అదిన్నీ ప్రయోజనం లేకపోయింది. ఆదినమంతా ఆబాధతోనే గడిపాను.

మధ్యాహ్నం దాటుతున్న సమయంలో కొన్ని ముడిరేషన్లు, నాకు పంపించారు. అయినప్పటికీ బొగ్గులు చేరలేదు. అందువల్ల వంటచేసుకొన వీలులేకపోయింది. కొంతసేపైన తరువాత ఒక నేరస్థురాలి సహాయంతో-కొన్ని చితుకులనుచేర్చి నిప్పుచేశాను. వంటచేదామని ప్రయత్నిస్తే ఆచితుకులు మండనందున ఆయత్నంకూడా వృథా అయిపోయింది. ప్రాణం విసిగి

కొంతసేపు చదువుకొని నిద్రపోయాను. తిరిగి లేచేసరికి సాయంత్రం నాల్గు గంటలైంది. అప్పుడే ఈ 'దినచర్య' ను వ్రాయ మొదలుపెట్టాను.—

ఆరుగంటలు కావస్తున్నది. ఇక కొలది నిముషములలో గదులన్నిటికీ బీగాలనుబిగించి వేస్తారు.

అంతలో మేట్రిన్ — కాపలావాండ్రగు వార్డెర్స్‌లను వెంటపెట్టుకొని - చిన్నవూరేగింపులాబయలుదేరి చక్కా వస్తున్నది. యిక దీనితో నాఈమూడవదఫాజైలుజీవితంలో మెదటినాటి దినచర్య సమాప్తమౌతుంది.

బీగాలు వేశేశారు. మరొక్క అరగంటలో మేట్రిన్‌వచ్చి, 'నాకు బైటపడుకోవాలని వున్నట్లయితే — నాగది తెరచి వుంచమని తనకు హుకుమ్ వచ్చినట్లు' చెప్పింది. ఆ మాత్రపుసదుపాయం కలిగించినందుకు నాకుఎంతో ఆనందం కలిగింది. వెళ్ళిపోబోతూ ఆమె వెనక్కు తిరిగి భోజనంలోకి ఏమితయారు చేసుకొన్నారు? అని అడిగింది. అసలు భోజనమంటూవుంటేగదా ఏదోఒకటి తయారుచేసుకొడానికి...? అని నేను చెప్పేసరికి ఆమె తెల్లబోయింది: నాకేదో కొంత ఆహారంపంపుతానని ఆమె చెప్పింది కాని నేను అందుకు అంగీకరించలేదు.

దొడ్డిలో అటూ యిటూ కొంతసేపు పచార్లుచేశాను. మలయపవనంవీస్తూ కొంచెం చల్లగావున్నందువల్ల నాతల బరువు కొంత ఉపశమించింది. అలా తిరుగుతూవున్నప్పుడు-ఆజైలు ఖానానుండి సంవత్సరంన్నర బయటవున్నాననే విషయాన్నే నేను మరచిపోయాను. వెనుకటి జైలు జీవితం ఈనాటిజైలు జీవితం వరకు యింకా నడుస్తూవున్నట్లే నాకు అనిపించింది. ఆరుబైట నాపరుపు పరుచుకొని పడుకొన్నాను. చదువుకొందామనిపుస్తకం తెరచినానుగాని నామనస్సు ఎక్కడెక్కడో తిరుగనారంభించి అక్షరం ముందుకు సాగలేదు. "యింక్విలాబ్ జిందాబాద్" ఆదిగాగల నినాదాలు గోడలుదాటి క్షణక్షణానికి వినవస్తున్నవి. మరి కొంతసేపటికి సందడి తగ్గింది. యించుమించుగా నేను ఏకాంతంగానే వుండిపోయాను. అది ఏమోకాని, ఆఏకాంతము నాకు ఎంతోహాయి అనిపించింది!

విశాలనీలాకాశాన తారకలు పొడసూపుతున్నాయి. కొంతవడి కాటివంక చూస్తూ అలానే పడుకొని — తిరిగి పుస్తకం తెరిచాను. కొంత

సేపు చదువుకొన్నాను. కాని దీపం జ్యోతిలా వెలుగుతూవుండటంవల్ల దండు, దండులుగా క్రిమి కీటకాలు ఎగిరివచ్చి నన్ను చుట్టు ముట్టాయి. తలలో దూరడము, కుట్టడము, మొదలైన వాటివలన చదువు సాగించడం అమితయాతన అయిపోయింది. అందువల్ల 9-30 గంటలకే దీపం ఆర్పి వేయక తప్పిందికాదు.

పదకొండుగంటలకు మెలకువవచ్చి చూతునుగదా—నావొళ్ళు,ప్రక్క—అంతా తడిసిపోతున్నాయి. వర్షం కుంభాపాతంగా కురువ నారంభించింది. ఈలోగా నాపరుపును లోనికి చేర వేసుకొన్నాను. తడిసిన బట్టలు విప్పి, పొడివి కట్టుకొన్నాను. వర్షం వెలిసింది. వాతావరణం. చాలా చల్లగా వుంది. ఆరాత్రి సౌఖ్యంగా, విశ్రాంతికరంగా గడిచిపోయింది.

1942 ఆగస్టు 14

ఉపయాసనిద్రలేవగానే నాకుఎంతో తేలికగావుంది. నూతనోత్తేజం నాలోపొడసూపింది. నవ్యప్రపంచగమనంలో పాల్గొను ఉత్సాహోద్రేకంనాలోఉదయించింది. కాని 8-30 గంటలైనా 'టీ' లేదు, బొగ్గులూ రాలేదు. నాకు ఓర్పు సడలిపోయి కోపంరేకెత్త నారంభించింది. నాకు అప్పుడున్న ఆకలి ఈకోపానికి కొంతవరకు హేతుభూతం కాకపోలేదు. మేట్రిణ్ యింకారాలేదు.అందువల్ల సూపరింటెండెంటుకు ఒకచీటీవ్రాస్తూ జైలులో ప్రవేశపెట్టబడినది లగాయితు యింతవరకు నాకు ఆహారం పంపబడలేదని—మేట్రిణ్ దయాధర్మాన ఆమె యింటినుండి నాకు కొంచెం టీ పంపకపోయినట్లయితే-నేను నిన్నటి రోజంతా పూర్తిగా పస్తువుండి వుండవలసినదేనని—జైలులో ముడి ఆహారవస్తువులు లేకపోయినట్లయితే యితర నేరస్థులకు పెట్టే వండిన ఆహారమైనా నాకు పంపడం ధర్మమని అతనికి తెలియజేశాను. చీటిని పంపినదే తడవుగా మేట్రిణ్ పరిగెత్తుకొంటూ వచ్చింది. రేషణ్ పదార్థాలను పంపడంలో తానుచేసిన జాగుకు క్షమాపణలను చెప్పుకోసాగింది, ఒగుర్పుకొంటూ గుక్కతిప్పుకోకండా.

మరికొంతసేపటికి కొన్ని ఆహారపదార్థాలు, కాయకూరలు, ఓపెద్ద కట్టెడు వంటచెరుకు వచ్చి వాలాయి. అంతకుముందుగానే. నేరస్థులలో

ఒకర్ని సహాయగాంతీసికొని వరండాలో ఓమూల చిన్నగదిలాంటిది- నిర్మించాను. దానినే వంటశాలగా ఉపయోగించుకొన్నాను. కొన్ని కూరలను శుభ్రంచేసికొని సాధారణమైన భోజనాన్ని తయారుచేసుకొన్నాను. ఆకలి దహించేస్తూవుండంవల్ల కాబోలు ఆభోజనమే నాకు పంచభక్ష్యాలతో ఆరగించినట్లు అమితమైన ఆనందాన్ని కలిగించింది.

1942 ఆగస్టు 15

ఆహారం అనేది హెచ్చు మూల్యంగల వస్తువు. జైల్లోవున్నప్పుడు దీని విలువ ఎంత అమితమైనదో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గ్రహిస్తారు. చుట్టుప్రక్కల వాతావరణం శుచియైనదై, అందరూ ఉత్తములై, బాగా వండిన ఆహారం కావలసినంతా చక్కగా వడ్డించే పరిస్థితులన్నీ సమకూరివున్నట్లయితే ప్రతివారికి ఆహ్లాదకరంగానే వుంటుంది. అటువంటిచోట భోజనంచేస్తూ ఎంతైనా ఆనందించవచ్చును. కాని తగిన అవకాశాలు లేనిచోట వంట చేసికోనవలసినప్పుడు, ఆవండుకోనవలసిన రేషన్ పదార్థాలు బూజుపట్టి ముక్కిపోయిన సరుకైనప్పుడు - ఆపొయ్యిమంటవద్ద కాగుతూ ఉడికిపోవలసినప్పుడు- నిజంగా ఆభోజనం తినాలేకాని తింటే కడుపునిండి కళ్ళమ్మట నీళ్ళురావూ! అందుచేత నేనీ దుర్భరానందాన్ని భరించలేక ఈ కర్మకాండకంతకు స్వస్తిచెప్పి- కేవలం రొట్టి, టీ - లతో కాలక్షేపం చేయడానికి ప్రయత్నించవలెనని నిశ్చయించుకొన్నాను.

జైల్లో యిచ్చే 'టీ' ని చూడాలి కాని, చెప్పితే నమ్మకంకుదరదు. 'టీ' విషయంలో నాకు రకరకాల అనుభవంవున్నది. సువాసనలు విరజిమ్ముతూ మధురాతిమధురమైన రుచులను గుభాళించే సుతిమెత్తని తేయాకును మాదాంఛియాంగ్ నాకు పంపుతూవుండేది. అట్టి అపురూపమైన 'టీ' దగ్గరనుంచి-ఎన్నికల హడావిడిలో తల మునకలుగా తిరుగుతూ అవసరం వెంబడి ప్రతివారూ త్రాగుతూవుండవలసిన పాకంవంటి 'టీ'ల వరకు నేను చవిచూచాను. కాని 'జైలు-టీ' వంటి ఆ విచిత్ర ద్రవాన్ని యిచ్చే తేయాకు మాత్రం నేనెన్నడు కనలేదు, వినలేదు; రుచిచూడలేదు. జైల్లో ఆచటి నిర్భాగ్యుల కోసం ప్రత్యేకంగా పంట పండించి తెప్పించిన విషపుటాకుకు సంబంధించిన దేదో అపూర్వమైన ఆకు ఐ వుండాలని నేను స్థిరపరుచుకొన్నాను. నేను స్వంతంగా నావెంట తెచ్చుకొన్న తేయాకు ఏదీ

లేకపోవడంవల్ల ఆ తేయాకు డికాక్షన్‌నే ఒకసారి ఆరగించి జిహ్వేంద్రియం గతులు తప్పి ఎలాగో బయలుపడ్డాను. దానితో నాకు నఖశిఖ పర్యంతము ఒళ్ళు జలదరించి "ఒక్కవారం రోజులపాటు జైలు అధికార్లంతా-ఈజైలు రేషన్‌లను తింటూనే బ్రతికితే ఎలావుంటుందో చూడా"లని అనిపించింది. "మితమైన-పుష్టికరమైన ఆహారం" అంటూ మనం విధి విరామమూ లేకుండా కబుర్లు చెబుతూవుంటాము. కాని ఇతరులకు చెప్పవలసివచ్చినప్పుడే యిట్టి మితాహారాలను గురించి ఉపన్యాసాలిస్తాముగాని, మనవిషయము వచ్చినప్పుడు – పక్వములైన రుచ్యములైన ఆహారాలు మనకు కావలసివస్తూవుంటాయి. "మితము" అనే ఆనీతి ఆసమయంలో అసలు తలపునకేరాదు కొందరికి. సంఘంలో కొందరు ప్రదర్శించే ఈవిచిత్రమనస్తత్వమే నాకు తరుచు ఆశ్చర్యాన్ని కలిగిస్తూవుంటుంది...!

"ప్రపంచ ప్రసిద్ధలేఖలు" అనేగ్రంథాన్ని యిందూ, నాకు ఎరువుగా యిచ్చింది. మరులుగొలిపే ఆపుస్తకాన్ని చదువుకొంటూ ఆనాటి సాయంసమయాన్ని హృదయంగమంగా గడిపివేయాలని ఆశ కలిగింది. ఏదో ఒకపని కల్పించుకొని చిత్తాన్ని అన్యనాయత్తం చేసికొనవలసిన సమయమది. ఏమంటే-యితర విషయాలమాట ఎలావున్నా, సాయం సమయాలలో వెనుకటి సంగతులన్నీ స్ఫురణకు వచ్చి, ఇంటిమీదధ్యాసపోయి, మనస్సు వికలమైపోతూ పైగా యింత కాలం వుంటుంది అంటూ నిర్ధారితం కాని ఈజైలు జీవితం ఎన్నాళ్ళు గడపాలని చికాకు ఒకటి నన్ను కలతపెడుతున్నది. కాగా యిట్టి దుర్బల భావాలనన్నిటిని త్రోసివేసుకొని— ఒక స్థిరమైన భావనిశ్చయానికి రావడం ఎంతైనా ఉత్తమము, శ్రేయస్కరమూను. అట్టి దానికి గ్రంథపఠనం కంటె వేరు తరుణోపాయమేమున్నది?

1942 ఆగష్టు 16 ——

ఈవేళ ఉదయం నేను ప్రప్రథమంగా తెలుసుకొన్నది ఏమంటే-నిన్న పట్టణంలో రెండుసార్లు కాల్పులు జరిగినవనే వార్త! నమ్మదగిన మార్గాంద్వారా ఆవార్త రాకపోయినప్పటికీ-నాకు ఎంతో కలవరపాటు కలిగింది. బయట యితరులు దినదిన గండాలకు లోనవుతూవుండగా నేను లోపల ఈవిధంగా ముక్కుమూసుకొని కూర్చోవడం నాకు మహాదారుణం అనిపించింది.

యింతలో మేట్రిక్ వచ్చి నా ఆలోచనలకు విఘ్నం కలిగించింది. ఆమె వరస చూడగా ఏదో బాతాఖానీకి తీరుబాటు చేసుకొని కనిపించింది. ఆమెతో మాట్లాడవలసినది ఏమీ లేకపోవడం వల్ల నేను నిశ్శబ్దంగా కూర్చున్నాను. తన జీవితకధను అదేపనిగా చెప్పదొడగింది. మధ్యమధ్య తాను పనిచేసిన రకరకాల సూపరింటెండెంట్లను గురించిన విమర్శనలు, వ్యాఖ్యానాలు, తాను చూచినవారు, మాట్లాడినవారు, కొందరు స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్స్‌ను గురించి వివరాలు కూడా ఆమె కధలో దొర్లిపోయాయి. మేట్రిన్ల దృష్టిలో విమర్శితాలయ్యే స్కూళ్ళ పరిపాలనకు సంబంధించిన వివరాలను గురించి వారు చెబుతూవుంటే గమనించడం చాలా సరదాగా వుంటుంది.

'జైళ్ళు-నే నెరిగిన జైలు మేట్రిన్లు' అనే పుస్తకాన్ని ఎప్పుడో ఒకప్పుడు నేను వ్రాస్తాను. కులాసాచదువుకు ఆగ్రంథం చాలా బాగావుంటుంది. ఈనా జైలు జీవితం వలసినంత దీర్ఘమైనదయినట్లయితే-జైలు రాజకీయాలను గురించి భోగట్టా బాగా సంపాదించడానికి వీలుంటుంది. యిప్పటికే వారిని గురించి నాకు అనుకొన్నదానికంటె ఎక్కువగానే అవగాహన అయింది. మానవహృదయాలు ఎలాపనిచేస్తూ వుంటవో వివిధములైన మనః ప్రవృత్తులు ఎలావుంటవో తెలుసుకొనగోరువారికి ఈలాటివి ఆప్టే చిక్కు అయిన అంశాలు గావు.

"ఉత్తరాలు" అనే పుస్తకపఠనంలో గతరాత్రి ఒకగంటసేపు గడిపాను. వాటిలో కొన్ని లేఖలు చాలారమ్యంగావున్నాయి."జీవితానికి ఒకిసి జోలలు పాడతాయి ఉత్తరాలు. లేఖలుఎప్పుడూ బాగావుంటాయి- అందులోను అవి యితరులవైనప్పుడు మరీ రుచిగావుంటాయి" అనివర్ణించాడు అని వాల్టేర్ కవి. "పోష్టువాళ్ళు వున్నంతవరకు మానవ జీవితం సాఫీగానే గడిచిపోతుంది" అని మరియొక అతడు వుత్తరాల ప్రత్యేకతను అభినుతించాడు. ఈనుడులలోని సత్యాన్ని-తమ తమ జీవితాలలో ఎప్పుడో ఒకప్పుడు ఆకళింపును తెచ్చుకొననివారు చాలా సకృత్తుగా వుంటారు. ఆతృతగా మనం ఎదురుచూచే వుత్తరం ఈనాటి పోష్టు, కొనితెస్తుందేమోనని మనం ఎంతో ఆశగా ఊపిరి బిగబట్టి టపావాని కోసం నిరీక్షిస్తూవుంటాము. అది ఏ వుత్తరమైనా కావచ్చు...దూరదేశంలో వున్న బిడ్డయొక్క యోగక్షేమాలు తెలిపేదైనా కావచ్చు-ఎడబాటు

కలిగిన ప్రియస్నేహితుని వద్దనుండైనా కావచ్చు-'ధనమూలమిదం జగత్' అన్నట్లుగా డబ్బుకు సంబంధించినదైనా కావచ్చు. చివరకు కొంతమంది ప్రేమికుల పిచ్చిపిచిగా వ్రాసుకొనే ఒక ప్రేమలేఖ అయినా కావచ్చు. ప్రేమలేఖలు—! ఈపేరువింటే కొందరికి ఉద్వేగమైన ఉత్సాహం ఉబుకెత్తుతుంది...?

యింతకూ ఆప్రేమలేఖల్లో ఏదో అయోమయమైన ఉత్సాహ, ఉద్రేకాలు తప్పితే ఏమీవుండదు. వాటికోసం కొందరు ప్రేమికులు మతిపోయినట్లుగా ఎదురు తెన్నులు చూస్తూవుంటారు. నిజంగా ఆప్రేమ పెన్నిధిఅంతా తన ఒక్కతెసొత్తేనని అటువంటి పదాలను, భావాలను యితర ప్రేమికులుకూడా తనవలెనే అనుభవిస్తున్నారని—యిది ఈసృష్ట్యాది నుండినీ్న జరుగుతూ వస్తున్న రహస్యమేనని కూడా విస్మరించి-కొందరు యువతులు తమప్రేమనుగురించి ఎంతో గురుతరంగా గణించుకొంటూ వుంటారు.

ఈరోజున — నేరస్తురాలైన ఒకపిల్లను—నేను వంటచేసుకొనునప్పుడు శుచిశుభ్రం చేసుకొనునప్పుడు కొంచెం తోడుగా వుంచుకొనడానికి — మేట్రిన్ అంగీకరించింది. ఆమెపేరు 'దుర్గి' — కుమ్మరి కులానికి చెందిన దామె. ఆమె 'చరిత్ర-చీటి'నుంచి ఆమెవయస్సు 26 సంవత్సరాలని, భర్తను చంపిననేరానికి ఆమెశిక్షననుభవిస్తోందని నేను గ్రహించుకొన్నాను. ఆమె ఇప్పటికప్పుడే శిక్షాకాలపరిమితిలో ఎనిమిది సంవత్సరాలు నుంచిపూర్తి చేసింది. ఆమె చాలానల్లగా వుంటుంది; కాని, ఆమెముఖంలోచక్కని కళవళికలు, వున్నాయి. మంచినడవడిక కలదని ఆమె దృక్కులు చెప్పక చెబుతూ వున్నాయి. అందరు శిక్షితులవలెనే ఆమెకూడా ఒక జతలంగాలు పేరు ఊరులేని ఒక పమిటగుడ్డ ధరిస్తుంది. జైలు యూనిఫారం ప్రకారం ఒక చిన్నచొక్కా, లోపల ఒక చిన్నరవికె ధరించాలి. అవి దుంగళ్లా బరువుగా వుంటాయి. వేసవికాలంలో వాటినిధరిస్తే ఒళ్ళుఉక్కిపోతుంది. అందుచేత 'యిన్‌స్పెక్షన్' రోజున మాత్రమే వాటిని అందరూ ధరిస్తూ వుంటారు. దుర్గివి సురూపములైన అవయవాలు; ఆకురచ దుస్తుల అవకాశంలో వాటిని కంటికివిందుగా కాంచవచ్చు. ఆమె నేను మంచినేస్తులం కావాలని నాకు కోరిక కలిగింది.

ఈలోపున వర్షం ధారాపాతంగా కురిసింది. చివరకు వెనుకటికంటె వాతావరణంబాగా చల్లబడింది. ఆకాశం నల్లగా మేఘావృతమైంది. ఈ రాత్రి అంతా తిరిగి గాఢంగావర్షిస్తుంది. నే నున్న కాలఅంతా కురుస్తున్నది. పరుపు తడవకుండా పరుచుకొందామంటే స్థలమే లేకపోయింది. కాళ్ళు తడిసినా నాతలమాత్రం తడవకుండా వుండేస్థలం ఎన్నుకున్నాను. దీపపు పురుగులదండులు అంతకంతకు హెచ్చుపెరిగిపోతున్నాయి. దీపంవెలుగుతూ వుంచడం దుర్భరమైపోయింది. కాని అప్పుడే దీపం ఆర్పివేసి విశ్రమించాలని నాకులేదు. అప్పుడు 7 – 30 గంటలే అయింది అంతత్వరగా పడుకోవడం నాకుఅలవాటులేదు. అందుచేత పుస్తకపఠనంలోమునిగి వీటినన్నిటినిమరచిపోవడం ఉత్తమంఅనిపించింది. 'ఆ బెలార్డ్ 'కు'హెలాయిస్' వ్రాసిన మనోజ్ఞమైన వుత్తరాలను చదువుకోనారంభించాను. బైటవున్నట్లుగానే జైల్లోకూడా చాలా చిక్కైన సాంఘిక తరతమ భేదాలున్నాయి భర్తను వదలి పెట్టిననేరానికిజైలులో చేరినట్లయితే – ఆమెకు సాంఘిక జైలు సోపానంలో చివరి స్థానం లభిస్తుంది– ఆవెనుక జారిణులకు పిమ్మట చోరులు—ఆఖరున ఖూనీలుచేసిన నేరములకు శిక్ష ననుభవిస్తూవున్న స్త్రీలకూను. బందీలందరకు ఈ చివరి తరగతి వారే నాయకులు. తమ నాయకత్వస్థానాలకు వీరెంతో గర్విస్తూవుంటారు. ఎప్పుడైనా బందీలలో ఏదైనా ఒకకలహం బయలుదేరిన దనుకుందాం... అప్పుడు అందులో ఒక స్త్రీ అంటుంది. ''నన్ను ఒక మామూలు దొంగను చూచినట్లుగా చూడవలెననుకుంటున్నావు గాబోలు—ఆపప్పలుడకవు ఖూనీచేసి నేను లోపలికి వచ్చాను. తెలుసుకొని మసులుకో'' అని. ఇట్టివి సర్వసాధారణం!

1932 సంవత్సరంలో నేను మొట్టమొదటి సారిగా జైలుకువచ్చినప్పుడు యిటువంటి వాళ్ళను చూచి చాలాభయపడ్డాను. కాని అచిరకాలంలోనే యథార్థం అర్థమయింది. ఒడలెరుగని కోపంవచ్చినప్పుడుగాని, క్షణికోద్రేకంలోకాని మనసులో ప్రతిఒక్కరము ఏదైనా హింసాకాండను ఆచరించవచ్చు. అంతమాత్రంచేత జార, చోరాది దుష్టక్రియలతో ప్రతిదినము మునిగి తేలేవాని అధమస్థానానికి పతనం చెందించదుగదా! మానవ ప్రకృతిలోని సత్యం యిది...! ఎప్పుడో ఒకప్పుడు ఒక దారుణమైన కార్యాన్ని చేసినట్లయితే—వారు ఎల్లప్పుడు దుర్మార్గులుగానే వుండరుగదా!

1942 ఆగస్టు 17

రాత్రి లగాయతు వర్షం మంటికీ మింటికీ ఏకధారగా ఒక్కటాకీని కురుస్తున్నది. నేనున్న శాల ఒక చిన్న సరస్సుగా మారిపోయింది. ఆసరస్సులో నాపరుపు ఒక చిన్నదీవి. ఆదీవిగలస్థలం ఒక్కటే- పంచభూతాల ప్రకోపాలనుండి కాస్త రక్షించుకోవాలంటే ఆశాలలోవున్న గట్టి ప్రదేశం. ఇంతవరకు చల్లనిగాలి నాకు కొంతవరకు సహాయంచేసింది. నా మనఃస్థితికి అనుగుణంగా ఆగాలి చాలా ఉపకరించింది. నిజానికి ఈరోజున ఎండకాచినట్లయితే నాకెంతో నిరుత్సాహం కలిగివుండేది.

ఆరోజు మెల్లిగా గడిచిపోతూవుంది. నాకు ఏపని చేయడానికి బుద్ధిపుట్టడంలేదు. తినడానికి ఏదైనా చేసిపెట్టమని దుర్గిని అడిగాను; అది ఆమెకు చాలా సులువైనపని అని నాలోనేను తెలియక అనుకొంటూ. కాని ఆమె ఏదో ఇంత చేసిపెట్టింది ; అదిఏదో అసహ్యంగా అంబలిలా తయారై నాకు అరుచికలిగించింది.

వెనుకటివలె బొగ్గులు ఇవ్వడంలేదు. తడిముద్దలైన కట్టెలతో వంట చేయడం చాలా అవస్థగావున్నది. ఇచ్చేరేషన్ పదార్థాలైనా చాలా చవకపాటు రకం దుమ్ము, దూగర, రాళ్లు, రప్పలు, చివరకు ఒకటిరెండు చచ్చిన సాలిపురుగులుకూడా వాటిలో చేర్చబడతాయి బరువుకలిసిరావడానికి. బియ్యాన్ని, పప్పును బాగుచేసుకొంటే అవి పరిమాణంలో చాలా తరిగిపోతాయి. నేను ప్రతిరోజు రేషన్లలో ఏరుతూవున్న చెత్తనంతటిని ఓచోట భద్రపరుస్తున్నాను. 'యిన్‌స్పెక్షన్' రోజున దానిని డాక్టరుకు చూపిస్తాను. నల్లటి- బూడిదరంగుగా వుంటుందినెయ్యి. వాసన అదేదో తమాషాగావుంటుంది. ఆనేతికి 'రుచి' అనేది అసలుండదు; అంచేత దాని లక్షణాలను గురించి మథనపడడం ప్రయోజనంలేనిపని.

వార్తలేవీ తెలియరాకపోవడంవల్ల నాకు పిచ్చికోపం వస్తూవుంది అయితే — పుకారులు మాత్రం లోనికి ప్రవేశిస్తూ వుంటాయి. జైలు ఒక గుసగుసలశాల. ఆ గుసగుసలకు ప్రతిధ్వని ఉచ్చేగ్గుణమున్నది కాబోలు. ఆప్రతిధ్వనులు తిరిగి ప్రతిధ్వనించి సర్వత్రా వ్యాపించిపోతాయి. అటువంటప్పుడు వాటిని వినకుండా ఎలావుండగలము? వదంతులను . వినడంతో తృప్తికలుగదు. అందులో యిటువంటిరోజుల్లో యథార్థమైన, నమ్మకమైన వార్తాసముచ్చయాన్ని ప్రతివారు వాంఛిస్తారు. అట్టి అవకాశం

లేక పోవడంవల్ల నాలో నాకు ఆగ్రహం జనించి—అనవసర వ్యాకుల పాటు కలుగుతూవుంది.

1942 ఆగస్టు 18

సోమవారం—ఖైదీలందరి 'పేరేడ్' జరుగురోజు. తెల్లవారినప్పటి నుంచి ఒకటే గందరగోళం, ఒకటేహడావిడి—చప్పట్లు చరుచుకోవడం, తిట్టుకోవడం, తిమ్ముకోవడం యిటు అటు పరుగులెత్తడం ఒకటే సందడి. చివరకు సూపరింటెండెంటు ఆగమనమూ...! భగవంతుని దయవలన ఆనాటి తణికీ చాలా కొద్దిసేపట్లోనే జరిగిపోయింది. అతనితో ఆక్షణం సేపైనా మాట్లాడటానికి నాకు మనస్కరించలేదు.

చేతికర్ర నొకదానిని అతడు నాకు పంపించాడు. ఆకర్రకు చివరిఅంచున ఒక తోలుతిత్తివంటిది వున్నది. దోమలను తోలుకొనడానికి ఉపయోగిస్తుంది. అది నాకేమైనా ఉపయోగిస్తుందా, లేదా అని అతడు అడిగాడు. "దోమలదండుల్ని దానితో నేను ఎక్కువగా చంపలేకపోయినా- నాబాధని కొంత ఉపశమింప జేసికొనడానికి అది ఉపయోగిస్తుంది" అని అతనికి జవాబిచ్చాను.

"మీకు అంతాసంతృప్తికరంగా వుంటున్నదా?" అనిపృచ్ఛచేశా డతడు తిరిగి—

—ఈ ప్రశ్న అడగడంలో అతని అభిప్రాయం "నీకు యిచట సౌఖ్యంగావున్నదా?" అని- అది నేను గ్రహించి-

"నాకు అట్టిదే వున్నట్లయితే- నేను జైల్లోవుంటానా?" అని ప్రత్యుత్తరమిచ్చాను.

—అంతటితో ఆనాటి 'పరీక్ష' ఆఖరైంది.

సూపరింటెండెంటు అన్నమాటలు - నాలో అనేక ఆలోచలు రేకెత్తడానికి ఆస్కారమిచ్చాయి.

'సంతృప్తి- సౌఖ్యము- సంతోషము- స్వాతంత్ర్యము' ఈపదాలు ఎంత అర్థహీనములైపోయినవో ఈరోజుల్లో! "ఐశ్వర్యము- సౌందర్యము- సత్యము- విజ్ఞానము- ధర్మము- విశ్వప్రేమ- మొదలైన ఆదర్శాల నన్నిటిని- మానవజాతి యింతవరకు కాగితంమీదనే సముపార్జించగలిగింది"—**అన్న బెర్నార్డ్‌షాతో ఏకీభవించవచ్చునని నాకప్పుడు తోచింది, కానిఅవి**

ప్రపంచద్వేషి చెప్పే భావాలు; మతిలేనివాని మాటలు! మనవంటి ప్రజలకవి స్వీకారయోగ్యాలు కావు. స్వాతంత్ర్య పోరాటంలో మునిగివున్న మనకు అట్టి మెట్టవేదాంతాలు- అట్టి నిర్బంధనివాసంలో మనం అణచిపెట్టబడివున్న సమయాలలోనైనా- ఆమోదకరాలు కావు ...అట్టి అభావవైరాగ్యం మనవారిలో జనించినట్లయితే — దానిని నే నెప్పటికైనా ప్రతిఘటించి తీరుతాను.

ఇదంతా వ్రాస్తూ అప్పుడే నేను ఆఖరివాక్యం ముగించాను. యింతలో యింకొక తణిఖీదారు వచ్చినట్లుగా — గుమ్మందగ్గర ఒకధ్వని వినవచింది. ఈసారి ఆ వచ్చినవారు కమీషనుగారు. ఆయన తిన్నగా నాగది వద్దకు వచ్చాడు; గొంతు సవిరించుకొంటూ 'మీకు యిచట సౌఖ్యంగా వున్నదా?, అని అడిగాడు. అతడు అడిగిన ప్రశ్నకు స్పష్టమైన ప్రత్యుత్తరమీయడంలో అర్థమూలేదు, ప్రయోజనమూలేదు; పైగా అట్టి సమాధానాన్ని నావద్దనుండి అతడు ఆశించివుంటాడని కూడా నేననుకోలేదు. అందుచేత నేనేమి చెప్పకండా ఓచిరునవ్వునవ్వి ఊరుకొన్నాను. అంతట ఆశాలలో నలుమూలలా ఏదో హడావిడిగా కలయ చూచి అతడు హుందాగానె చకచకా బయటకు తిరోగమించాడు.

ఈరోజు నేను పుట్టినరోజు—నాబిడ్డలు కొన్నిపుస్తకాలు పంపించారు. కాని ఆబహుమతీ అందుకొన్న సంతోషం క్షణకాలమై పోయింది. ఏవోకొత్త నిబంధనలు అరుదెంచాయని, అవి మాకు వర్తిస్తాయని సూపరింటెండెంటువచ్చి చెప్పాడు. ఇకనుండి మేము 'ఇద్దరు' ఖైదీలుగా పరిగణింపబడతామట, అంటే రెట్టింపు నేరాలుచేసిన వారమని కాబోలు— మమ్మల్ని యిక రెండవతరగతిలో చేర్చుతారట! వార్తా పత్రికలుగాని, ఉత్తరాలుగాని, బంధు సమావేశాలుగాని, యింటివద్దనుండి వచ్చే సరుకులుగాని—యికను మాకు ఒసంగబడవు. జైల్లోయిచ్చే దుస్తులు యికనుండి మాకు ఇస్తూవుంటారు. తలుపులు బంధించివేస్తూ వుంటారు. మాకిచ్చే బత్తెము పన్నెండణాలనుండి తొమ్మిది అణాలకు తగ్గించబడుతుంది.

వీటిలో వేటికీ నేను బాధపడలేదుగాని—'ఉత్తర ప్రత్యుత్తరాలు' వీలులేదనే నిబంధన నాకు చాలానొప్పి కలిగించింది...!

మరికొంతసేపటికి సూపరింటెండెంటు-ఆదారిని పోతూ—అన్నాడు. మీరులేకుండా మీపిల్లలు ఎలాసర్దుకు పోగలుగుతున్నారు? అని.

"తమకు తాము సంరక్షణ ఎలాచేసుకోవాలో వాళ్ళకు బాగా తెలుసు" అన్నాను నేను.

నాప్రత్యుత్తరం విని అతడు కొంచెం ఆశ్చర్యపడ్డాడుగాని— అంతలోనే తల పంకించిఅన్నాడు: "ఔను! అంతటివాళ్లే...! అసాధారణమైన ధైర్యవంతులువాళ్ళు...!"

దుఃఖవార్త! 'హృదయచలనం ఆగిపోవడంవల్ల మహాదేవ్‌దేశాయ్ 15 వ తేదీని మృతిజెందాడు' అనే వార్త పిడుగులాగవచ్చింది. మనస్సు మహాదేవునికి సంబంధించిన దృశ్యాలతో నిండిపోయింది. అతను చాలా యోగ్యుడు- భగవంతుని ఉత్తమపుత్రుల్లో అతడు ఒకడు- అతణ్ణి పోగొట్టుకొన్న మనమే దౌర్భాగ్యులం! పాపం! దుర్గ, ఆపుత్రివాడు ఎక్కడున్నారోగదా! బాపూజీ జైల్లోవున్నాడు; ఇక వాళ్ళకు యిల్లులేదు. దుర్గకు ఒక ఓదార్పు వచనాన్ని పంపాలని నాహృదయం తహతహలాడింది. మహాదేవ్‌భాయ్ మృతిని విన్నప్పటినుండి నామనస్సు అంతాఅపసవ్యంగా మారిపోయింది. రాత్రి అంతా మెలకువగానే పడుకొనివుండి పోయాను. అతనికి సంబంధించిన పెక్కు సంఘటనలు నా మనోఫలకంమీద మళ్లిపోయాయి.

ఆనంద భవనానికి — నాకోసం అతడు నిన్నకాక మొన్న వచ్చినట్లున్నది. వచ్చి, 'మాడరన్ రెవ్యూ' పత్రికలలో అతని మిత్రుడు వ్రాసిన ఒకవ్యాసాన్ని చదవమని చెప్పాడు. ఆ వ్యాసం వ్రాసిన యతణ్ణి 'యువకుడు, ధీవిశేష సంపన్నుడు, ప్రేమింపదగినవాడు' అంటూ అతడు వర్ణించాడు. అది 1920 వ సంవత్సరం. వ్యాసమకుటం 'గురుచరణ సన్నిధి.' వ్యాసరచయిత నామధేయం రంజిత్‌పండిట్. నేటికి 22 ఏండ్లుగా నేను ఆ "ధీవిశేషసంపన్నుడు—ప్రేమింపదగినవాడు" అయిన వారికి అర్ధాంగి నైవున్నాను.

రంజిత్—మహాదేవ్‌లు ఇరువురు కాలేజీలో సహాధ్యాయులు. ఒక్క సంవత్సరంలోనే ఇరువురు పట్టభద్రులైనారు. ఉత్తరప్రత్యుత్తరాలను వ్రాసుకొనడం సకృత్తుఅయినా వారిరువురి నడుమ గాఢమైన ప్రేమ

సానుభూతులున్నాయి మహదేవ్ వెళ్ళిపోయినాడనేవార్త రంజిత్‌ను చాలా కలతపెడుతుంది. మహదేవ్ మహిమాన్వితుడు, ధన్యుడు. మహనీయంగానే పరమపవిత్రమైన మాతృసేవారంగంలోనే అతడు అసువులను బాసి చరితార్థుడైనాడు...!

1942 ఆగస్టు 19

జైల్లో ప్రతి ఒక్కరు విపరీతమైన ఏకాంత వాసాన్ని అనుభవించాలి, అనే అభిప్రాయం సర్వసాధారణంగా సర్వత్రా వున్నట్లు కనబడుతుంది. యిదికొంతవరకు ఒకవిధంగా నిజంకాకపోదుగాని - తనకు సరిపడని దుష్టజనకూటంలో వున్నట్టయితేనే మనిషి తప్పనిసరైన ఏకాంత వాసాన్ని పొందుతాడు కాని — తాను ఒక్కడే వున్నట్లుగా మాత్రం ఎన్నటికినీ బాధ పడడు.

నేను యిక్కడికి వచ్చినవారంగోజుల వ్యవధిలో ఏకాంతంగావుండవలెనని నే నింతకు ముందు ఎన్నడు, ఎక్కడా కోరి వుండనంతగా వాంఛకలిగింది. తెల్లవారినది మొదలు చీకటి పడేవరకు నేను ఒంటరిగా వుండ గలుగునది ఒక్క క్షణమైనాలేదు. ప్రతివాకికీ నామీద అభిమానమే. "యిక్కడ నుండి బయటకు పోవడానికి నే నేమైనా సహాయంచేస్తానేమో" అనే ఆశతో ప్రతిఒక్కతె తనదయనీయ చరిత్రను నా ముందు వెళ్లబోసుకొనడమే. వాళ్ళు చెప్పకొనే గొడవలు — ఒకరినిగురించి ఒకరు చెప్పే ఫిర్యాదులు, కయ్యాలు, దెబ్బలాటలు, యిక తిట్లకు సంబంధించిన కజ్జాలను గురించి వేరుగా చెప్పనక్కరలేదు — ఒకటేమిటి? ఈ గందరగోళంతో నా ప్రాణంవిసిగెత్తి పోతున్నది; నా నవనాడులు కృంగిపోతూన్నాయి.

రాత్రులు కూడా ఈ విపరీతపు ధ్వనులతోనే నిండి పోతున్నాయి. ఆధ్వనులు చిన్నవి చితకవి కావు — అనుకోకుండా అమాంతంగా బయలుదేరే ఆ ధ్వనులను జైలు బయట నుండి కూడా సునాయాసంగా వినవచ్చు. నరాలను పొడుచుకొని పోయేటట్లుగా — ఆ దుశ్శబ్దాలు అవిరామంగా అసహ్యాకరంగా ఆలా వెలువడుతూనే వుంటాయి.

'ఎర్నెస్ట్‌టాలర్' జైలునుగురించి తన ఉత్తరాలలో ఒకదానిలో అన్నట్లుగా "రోజువెంబడి రోజు శబ్దాలు గొలుసుల తరబడిగావచ్చి

తమ వికృత ధ్వనులతో నిన్ను చుట్టుముట్టి, వేధించి ఊపిరిపీల్చుకోనీయకుండా చంపివేస్తాయి.” ఖైదీలుగావున్నవారైతేనే ఈఘటనలలోని భావాన్ని సంపూర్తిగా అవగాహన చేసుకోగలుగుతారు.

అయితే_ఈవికృత ధ్వనులు, ప్రిప్రథమంలో చాలా దుర్భరంగా వుంటాయికాని-కాలంగడచినకొలదీ_బుద్ధిపూర్వకంగా ప్రయత్నించినట్లయితే-ప్రతివారూ ఈగొడవలనుండి తప్పించుకోగలుగుతారు.

వాగుతూ, కలహిస్తూవుండే స్త్రీలతో నిండిన ఈశాలలోనేవుండి. కొన్నాళ్ళకు వారితో సంబంధం లేకుండా నన్నునేను కొంతవరకు వేరు చేసుకోగలిగాను. అయితే ఇట్టి దానిని సాధించడానికి కాలవ్యయం అవుతుంది తప్పదు. దానికితోడు కొంతపాటి మనోనిశ్చలత, దార్ఢ్యం కూడా వుండాలి. కాని ప్రస్తుతం అవే నాకులేవు.

రాత్రిలప్పుడు ఈ స్థలం ఏదో పెద్ద భూతంలా మారిపోతూ వుంటుంది. దడ దడ లాడుతూ వుండే ఆ చిన్నజైలు లాంతరు పొడుగుపాటి కీనీడలను పరుపుతూవుంటుంది. అవి దెయ్యాల్లా కనపడుతూ వుంటాయి. అలాగే కూర్చొని వాటివంకచూస్తూ – నా సరదాకు తమాషా అయిన కథలల్లుకొంటూ వుంటాను.

నే నున్న శాల సమకోణాత్మకమైన ఒక గది. పండ్రెండు అంతకు మించిన ఖైదీలకు అచట తావుకల్పించడానికి ఉద్దేశింపబడినది. కొంచెం కొంచెం దూరంలో గది పొడుగునా ఒకవైపున యినుపతడకలు అమర్చబడ్డాయి. వాటిలో ఒకటి తలుపుగా ఏర్పాటైంది. రాత్రులందు ఆ తలుపుమూసి తాళంవేస్తూ వుంటారు. ఈ శాలలో ఒక ప్రక్క నాల్గుగుమ్మాల ఎత్తుకు దిమ్మలా ఒకటి కట్టబడింది. తాళాలు వేసిన తరువాత _ అది ‘పాకీదొడ్డి’ గా ఉపయోగపడుతూ వుంటుంది. ఒక స్నానాల గది, పాకీదొడ్డి కూడా వేరే ఈ శాలకు వున్నాయి; అవి పగటిపూట వాడకానికి మాత్రమే. క్రితంసారి నేను జైలులోకి వచ్చినప్పుడు సౌకర్యం కోసంగాను యిది నిర్మింపబడింది. నిజానికి అది ఆనాడు నాకు చాలా ఉపకరించింది. కాని ఈ నాడు అది పూర్తిగా మరమ్మతు కోరుతూ వుంది. కప్పుమీద పెంకులు కూడా మార్పించాలి.

పెదుళ్ళతో చేయబడిన “జైలుమంచము” ఊగిసలాడుతూ వున్న ఒక ఓటియినుపబల్ల మాత్రమే నాకు సప్లయి చేశారు. ‘పాకీదొడ్డి’ కి

దూరంగా — శాలలోని కొండవకోనలో నా పరుపును వుంచుకొంటూ వుంటాను. వెనుకటి అనుభవంవల్ల — యితరఖైదీలు రావడానికి ముందుగానే నాకు అవసరమైన వాటినన్నిటిని యిచటకు చేరవేసుకొని జాగ్రత్త పడ్డాను. దొడ్డిలోకి బాగా కనపడే ఒక తడకకు దగ్గరగా నా పరుపుండంవల్ల జైలు వెలుపలిగుమ్మం నాకు బాగా నకబడుతూవుంటుంది. కాపలామనిషి ఆగుమ్మాన్ని ఎప్పుడైనా మెల్లిగా తెరిచినట్లయితే- బయటి పచ్చికబయళ్ళను, కొంత రోడ్డును అప్పుడప్పుడు చూడగలిగేవాన్ని, ఆమాత్రపు దృశ్యమైనా లభించినందున కలిగే - ఆనందం ఎట్టి నూతనోత్సాహాన్ని కలుగజేస్తుంది?

మమ్మలను పరివేష్టించి పెద్దపెద్ద ప్రాకారాలున్నాయి. బయటి వృక్షసంతతినికూడా కనపడనీయనంతటి ఎత్తైన గోడలవి. ఆదొడ్డి ఎప్పుడూ బావురుమంటూ వుంటుంది. అందులో ఒక్క— చిన్న చెట్టుమాత్రమేవుంది. తగినంతకాలం నేనిచట వున్నట్లయితే - ఒక తోటను పెంచడానికి ప్రయత్నిస్తాను.-

నేనున్న దొడ్డిలోనే యింకొక శాలవుంది. ప్రస్తుతం అది ఖాళీగానే వుంది. ఈదొడ్డి గోడకు అవతలవైపున యింకొక దొడ్డివుంది; దానిలోకూడా ఖైదీలు వున్నారు. చిన్నజైలు గనుక అందులో సుమారు నలభైనలుగురు నేరస్థులు మాత్రమే వున్నారు. వారందరు యిక్కడ బాగా అలవాటు పడినవారే.

యిదివరలో ఒకసారి నే నిచట జైలుశిక్ష ననుభవించడంవ. వారిలో నే నెరిగిన కొంతమంది ఖైదీలువున్నారు. ఏదైనా ప్రత్యేక కా. వుంటేనేతప్ప - వారు నేనున్నదొడ్డిలోనికి రావీలులేదు. కాని దొడ్డి తలుపు తెరిచివున్నట్లయితే ఒకర్నిఒకరు పలకరించుకొంటూ వుంటా స్నేహపూర్వకంగా చిరునవ్వులునవ్వుతూ వాళ్లు నాబిడ్డల క్షేమాన్ని గురించి ఎంతో ఆప్యాయంగా అప్పుడప్పుడు ప్రశ్నలవేస్తూ వుంటారు. ఆదొడ్డిలోకూడా నిర్మానుష్యమైన శాలలున్నాయి. వాటిదృశ్యం నన్ను భయకంపితను జేస్తూవుంటుంది. మానవమాత్రులైన వారిని వాటిలో బంధించివుంచడానికి కూడా అవితగవు. ప్రస్తుతం. అందులో ఒక స్త్రీవుంది. ఆమెచేసిన నేరమేమో సరిగా నేను తెలిసికొనలేకపోయాను గాని- రాత్రింబగళ్ళు ఆమె ఏడ్పులుమాత్రం నా కప్పుడప్పుడు వినపడుతూవుం

టాయి. ఆశ అనేది నశించి, విహ్వలహృదయము అయిపోయిన ఒక స్త్రీ ఖైదీరోదనధ్వను లవి! అబ్బ! విన దుస్సహంగా వుంటూవుంటాయి.

ఆమె జీవిత కథనాన్ని దుర్గి చెబుతూవుంటుంది. ఆమెచేసిన నేరం కూడా సర్వసాధారణమైనదే-ఆమె తనభర్తనుచంపింది. భర్త ఆమెనెప్పుడూ బాదుతూ వుండేవాడు. కడుపునిండా తిండి అయినా పెట్టేవాడుగాదు. ఆమెచేసిన ఖూనీనిగురించిన వివరాలను భయంకరంగా వర్ణించి నాకుచెప్పి- అందుమీద దుర్గి ఏదో పెద్దగా సంతుష్టి పొందినట్లు కనపడుతూవుంటుంది. దుర్గి భావాలను విపులీకరించడానికి వేరొకచోట ప్రయత్నిస్తాను. కాని- దుర్గికి ఆకథచెబుతూ అంత సంతుష్టి కలగడానికి హేతువేమంటే-"తాను కూడా భర్తను చంపివుండడంవల్ల- ఆమె ఇప్పటికీ ద్వేషించే తన అత్తగారికి తగిన ప్రాయశ్చిత్తం చేయగలిగానుగదా" అనేదే...! ఆమెకు ఒక చిన్న కొడుకువున్నాడు. ఆకుర్రవాణ్ణి ఇంటివద్ద దిగవిడిచి_ ఆరువారాల ఈడుగల చంటిపిల్లతో జైలుకువచ్చింది; కాని ఆపిల్ల ఇటీవలనే చనిపోయింది. దుర్గికి పిల్లలంటే చాలాప్రీతి. "చేతబడిమూలంగా ఆపసికందు చనిపోయిందని చెబుతూ- దుర్గి ఎంతో ఖేదపడుతూవుంటుంది. చేతబడులు, గీతబడులు, ఏమీలేవని నేనెంతచెప్పినా దుర్గికిమాత్రం నమ్మకం కుదరదు. అప్పుడప్పుడు తన కొడుకుకోసం దుర్గి ఏడుస్తూవుంటుంది. వాడు ఈసరికి పదకొండు ఏళ్ళవాడు అవుతాడు. జైల్లోకి వచ్చినతరువాత వాణ్ణి దుర్గి ఎన్నడూ తిరిగిచూడలేదు.

ఇక ఈదొడ్డిలోవున్న కప్పల విషయం కొంచెంచెబుతాను, వాటి ఖ్య ఇంతని చెప్పనశక్యం. పెద్దవి, చిన్నవి, అవకరమైనవి, అన్ని కాలవి- దొంగచూపులుచూస్తూ అవి సర్వత్రావున్నాయి. వాటినిచూస్తూ ంటే నాకు ఈయుద్ధకాలంలో అధికలాభాలు తీస్తూవున్నవారు స్మరణకు వస్తూవుంటారు. వారు సంచరించేదే లోకమనుకొని, ప్రజలను పీడించి ధనం గుంజుకొంటూ వుంటారు. వెలుపల యింకా ప్రపంచం వున్నదనివారు ఈ కప్పలవలె పూర్తిగా విస్మరిస్తూ వుంటారు.

సాయంత్రంపూట కప్పలు బెకబెకలాడటం మొదలుపెడతాయి; వాటిని వినలేక నాకునిస్త్రాణ కలుగుతూవుంటుంది. ఒకొక్కప్పుడు ఒక్క- అరుపే వినబడుతుంటుంది. మరియొకప్పుడు ఒకసాట క్రమంలో అరుపులు బయలుదేరుతాయి. పోనుపోను ఆబెకబెకలు పెద్దవై మనిషికిపిచ్చెత్తించేస్తూ

వుంటాయి. నిన్న నేమిజరిగినదంటే- తొందరగా పరుపుమీదనుంచిలేచి, క్రింద చూచుకోకుండా అడుగువేశాను. ఒక వికృతమైన బోదురుగప్పమీద నాపాదం పడింది. నాప్రాణం నిలువునా ఎగిరిపోయింది. బ్రతికి బయట పడడమేకాదు సరిగదా చెంగుచెంగున గెంతుకొంటూ దొడ్డిలోకి ఉడాయించింది.

1941 సంవత్సరంలో నేను ఈజైల్లో వున్నప్పుడు ఒక పిల్లికూన కూడా ఈశాలలో వుండేది. అది యిప్పుడు పెరిగి పెద్దదై అసహ్యంగా తయారైంది. ఆపిల్లివచ్చి మా ఆహారాన్ని దొంగిలిస్తూవుంటుంది. యిటు అటు చుట్టూ పడివుండే మెతుకులను తినడానికి వస్తూవుంటుంది. సగం పస్తులు. మాడినదానికంటెకూడా ఎక్కువగాచిక్కి శల్యమైవున్నదానిని చెప్పుతో కొట్టి బయటకు తోలివెయ్యడానికి నాకుచేతులువచ్చేవికావు, పిల్లి అంటే నాకు పరమఅసహ్యం; వాటితో కులాసాగా వుండలేను. అందుచేత ఈపిల్లిమీద దయచూపవలసిరావడం నాకు చాలా కష్టమవుతున్నది. ఇంత వరకు ఎలుకలు, చుంచులు, ఈశాలమీదికి ఎన్నడూ దాడిచెయ్యలేదుగాని, అవికూడా ఎప్పుడో దయచేయకమానవు. 1941 లో నేనిక్కడ వున్నప్పుడు ఈస్థలాన్ని పూర్తిగా గుత్తకుతీసుకొన్న ఒక ఎలుకల సంసారంతో నేను సకల యాతనలకులోనైన జీవితాన్ని గడిపాను.

ఈ రెండు దొడ్లకు మధ్య గోడకువున్న తలుపు తెరిచినప్పుడు-అవతల శాలలో నాపరిచితులు కొందరు కనబడుతూవుంటారు.

'పార్వతీ' ఇంకా ఇక్కడనే వున్నది. వెనుక నే నామెను చూచిన నాటికంటె జబ్బుతో చాలా చిక్కి, శల్యమైవుంది. వెనుకటి జబ్బుతో నే యింకా బాధ పడుతున్నట్లు రక్తక్షయ యింకా పీడిస్తున్నట్లు ఆమె చెప్పింది.

'నారాయణి'కూడా యింకా యిక్కడనే వున్నది; 'జానీవాకర్' వలె ఆమె యింకనూ బలిసి పోతూవుంది. కిందటేడు ఆమె ఒక అఘాయిత్యం కూడా చేసినదట! ఒకనాడు ఆమె ఆత్మహత్య చేసుకొంటానని ఎంతో భయపెట్టిందట! ఆ దొడ్డిలో వున్న ఒక వేపచెట్టు నెక్కి, పమిటకొంగు, ఓవైపున, కంఠానికి చుట్టుకొని, రెండోకొంగు చెట్టుకొమ్మకు ముడివేసి ఉరి వేసుకొని చనిపోతానని ఆమె బెదరించినదట!!. దానితో జైలులో పెద్ద గలభా బయలుదేరింది. తోడిఖైదీలందరు ఆమెను 'ప్రాణం

తీసుకోవద్దని' ఎంతో ప్రాధేయపడ్డారు. తన శిక్షా కాలపరిమితి తగ్గించక పోయినట్లయితే — చనిపోవడం తథ్యమని ఆమె అలా చెట్టుమీదనే వుండి పెద్ద పేచీ పెట్టిందట! మేట్రిన్ ఆమెను భయపెట్టింది, బ్రతిమలాడింది; చివరకు యితరులవలెనే భంగపడింది. అంతట సూపరింటెండెంటుకు కబురు వెళ్ళగా అతడు అరుదెంచాడు. అతడువచ్చి ఏమి 'మాజిక్' చేశాడో ఏమో నాకు తెలియదుగాని — క్రిందకు దిగిరమ్మని మాత్రం ఆమెకు నచ్చ జెప్పగలిగాడు. చివరకు ఫలితాంశం ఏమిటంటే — ఆమె ఆ పట్టున చెట్టు మీదనుంచి క్రిందకు ఒక్క దూకు దూకి, ఓ ప్రక్కటెముక; మరో చేతి యెముక విరగగొట్టుకొన్నది. తాను ఆనాడు చేసిన ఘన కార్యానికి చిహ్నాలుగా ఏర్పడిన చేతిమీది మచ్చలను ఆమె సగర్వంగా నాకు చూపించింది.

నారాయణి - అంటే నాకు కొంచెం భయంగావుంటుంది. జైలుకు రావడం ఆమెకిది పదకొండవపర్యాయం. ఈసారి- ఒక దుప్పటీని దొంగిలించిన నేరానికి ఆమె ఏడు సంవత్సరాల శిక్షతో లోనికివచ్చింది. ఆమెలో స్త్రీత్వం ఏమీ కనుపించదు. నల్లగా, చిక్కని చిన్నజుట్టుతో, ముక్కు పలువరసతో ఆమె చూడటానికి చాలా అసహ్యంగావుంటుంది; ఎలాంచెబితే అలావినే మెత్తని శరీరం ఆమెది. యాభైఏళ్ళవయస్సు వున్నప్పటికి - పిల్లివలె సులువుగాను, చురుకుగాను, చెట్లనెక్కగలదు. నిండా [illegible]లు వేసుకొనడమంటే ఆమెకు కిట్టదు; ఎంతతక్కువ అవసరమో అంతే [illegible]ంది. రంగు గుడ్డలంటే ఆమెకు ఎంతోమక్కువ. వెనక ఆమెకువున్న [illegible]ంగు దుస్తులనుగురించి ఎంతో ఆశగా చెబుతూవుంటుంది. ఆమెధోరణికి ఆమెను వదిలివేసినట్లయితే ఆమె అంత మంచిమనిషిమట్టుకు మరివుండదు. కాని ఆమెను కొంచెం రెచ్చగొట్టారా - ఆమె ఆ ఆగ్రహంలో ఓరాక్షసిలా మారిపోతుంది. తిట్ల పురాణాన్ని మహాదారుణంగా ఆమె ప్రయోగిస్తుంది. కాని, సర్వసాధారణంగా ఆమె ఆగ్రహావేశాలన్నీ ఓ కన్నీటి తుపానులో కరిగి ఆఖరు అవుతూవుంటాయి.

నేను ఎరిగివున్న ముఖాలు యింకా కనపడుతున్నాయి; కాని వారి పేర్లు నాకు జ్ఞప్తికి రాకుండావున్నాయి. ముమ్ముందు మెల్లిగా నాదగ్గరకు వారు రాకపోరు. అప్పుడైనా తిరిగి వారివారి వివరాలు తెలుస్తవి.

ఇక్కడున్న వార్డ్రెస్‌లు — ఒక విచిత్రమైన కూటం!
వారు ఐదుగురు — జోరా, జైనాబ్, విష్ణుదాయ్, శ్యామ, సాలమ

'జోరా' చాలా భయంకరమైన స్త్రీ. అవకరమైన ఆకారం
అలవాట్లతోను — ఆమె పుట్టుకతోనే నీచురాలు. ఒకరి దయ
ఎంత ఏహ్యమైన పనినైనా చేయడానికి ఆమె వెనుదీయదు.
నమ్మడానికి వీలులేని దానివలె కనబడుతుంది. ఈమెతో మాత్రం నాకు
స్నేహం కలగదని నాకు ధైర్యమే...!

జైనాబ్ — కొంచెం స్థూలంగా— మెత్తనిమనిషి. చెడవాగుతుంది.
ఆమె వెనుకటి జీవితంలోని అగణితములైన ఘట్టాలను గురించి అస్తమా
నమూ చెబుతూ వుంటుంది జైల్లో పనిచేస్తూవున్నా ఆమె నోటు
వారిపోలేదు. సున్నితమైన ఆమె హాస్యం వినవిందుగా వుంటుంది.

విష్ణుదాయ్ సన్నగా ఊచకోలలా పొడుగ్గావుంటుంది. పొడుగు
లోను, ఆకారంలోను, ఆమె ఆదర్శమైన 'వార్డ్రెస్' 'యూనిఫారం'
దుస్తులు ధరించినప్పుడు ఆమె మరీగంభీరంగా చూడముచ్చటగా కనబడు
తుంది. ఆమె కొంచెం ముభావి; అందుచేత ఎక్కువగా మాట్లాడదు.

శ్యామపూర్తిగా ఒక కొత్తరకం మనిషి. అటువంటి మనిషిని సాధా
రణంగా ఎవరూ చూచివుండరు. ఆమెను మంచిదనీ చెప్పలేము, చెడ్డదనీ
నిర్ణయించలేము. ఆమెదంతా అదొకతరహా...!

సాలమన్ సతి అందరిలోకి మంచిదానిలా కనబడుతుంది. మా
త్వంఅనేది కొంచెంవుండటంవల్ల ఆమె ఇతరులకంటె చాలా ఉత్తమ
గోచరిస్తుంది. నడవడిలో కూడా మంచిసౌమ్యత వున్నదామెకు. క్రై
మతస్తురాలు; తానొక ప్రత్యేక తరగతికి చెందినదానిగా ఆమె భా
కొంటుంది. భారత దేశంలో క్రైస్తవమతంలోకి మార్చబడిన యిత
మాదిరిగనే జీవితంలో తాహతుకు మించిన స్థానానికి ఆమె లేవనెత్త
డింది. నిత్యమూ ఆర్థిక సుడిగుండాల్లో మునిగి వుంటుంది. ఆమె సంసా
కష్టాలు నాకు ఈవరకే కొంత తెలుసు — పాపం! ఆ కష్టాలనువెళ్లబెట్టు
కోవడంలోనే కొంత ఓదార్పును పొందుతూ వుంటుందామె. చక్కని
ముఖము,మృదువైన నేత్రాలుబూడిదరంగు జుట్టు, ఆమెకొక వింత
సోయగాన్ని కూర్చినవి. జైలు చాకిరీతో అటువంటి ఆమెకు సంబంధంకుద
రడం, నిజంగా దయనీయమైన విషయమే,చిత్రమైనహాంశమే...!

1942 ఆగస్టు 20

[illegible]లు బీగాలు తెరవడానికి ముందుగా నేనీవేళ నిద్రనుండి [illegible]న్నాను. ఇంటికప్పుకేసిచూస్తూ పరుపుమీద అలానేపడుకొని [illegible] యిదివవరకుకంటెకూడా ఈశాల బాగాశిథిలమైపోయింది. [illegible]నుండి దుమ్ము, దూగర అస్తమానమూ క్రిందరాలుతూ వుంటుంది. నా [illegible]పుమీద, నా చుట్టూ నేలమీదపడి దీనితో నానా అసహ్యామూ కలుగు[illegible]తూవుంటుంది. పైన పెంకులు చాలా అడ్డదిడ్డంగా పరిచివున్నాయి. ఎండ వానలు వాటి యిష్టంవచ్చినట్లుగా లోన ప్రవేశిస్తూ వుంటాయి. ఎండ చాలా విపరీతముగా కాస్తున్నది. నా 'చలవఅద్దాల'ను యించుమించుగా పగటిపూట అంతా ధరించవలసి వస్తున్నది. నేల అంతా హెచ్చుతగ్గులుగా వుంది. రాత్రిలు కాలివేళ్లు బ్రిద్దలవకుండా యిటునుంచి అటునడవడం కష్టం. వీటికితోడు గబ్బిలాలు, కప్పలు తరుచుగా దయచేస్తూవుంటాయి; అవి అంటే నాకున్నభయంతోనే యిచట ఎలాగో కాపరంచేస్తున్నాను.

ఈపూట అర్థరాత్రివేళ ఈ 'దినచర్య' వ్రాస్తూవున్నాను. ప్రశాంతంగావుండే సమయం యిదే. అయితే— కొంత గొడవగాకూడా లేకపో[illegible]దు గాని - రేయిమాత్రం చాలా గంభీరంగావున్నది. రాత్రిలప్పుడు [illegible]ంకాపలాదారులు దఫదఫాలుగా ఖైదీలను లెక్కపెట్టే ఆచారాన్ని పుర[illegible]ంచుకొని చేస్తూవుండే సందడితప్ప ఆనాడు వేరుధ్వనులు ఏవీలేవు.

కటకటాల తడికవద్ద కూర్చుని - మినుకు మినుకుమనే నక్షత్రసం[illegible]ంవైపు చూస్తున్నాను. వాటినిచూస్తూవుంటే నాలో "నిర్భయత్వం" [illegible]వం ధృఢతరం కాజొచ్చింది. నిశ్చలంగా, నిర్మలంగా, నిరంత[illegible]ంగా భూమిమీదిమానవులాచరించే ఘోరాలకుకూడా ఏవీ చలిం[illegible]ండా అవి అలానే వుంటున్నాయి. అప్పుడప్పుడు చంద్ర కిరణాలు [illegible]డా లోపల చొరబడుతూవుంటాయి; అంతట నేలమీద ఒక వెండి వెన్నెల ప్రవాహం నడుస్తూవుంటుంది. ఆకాశంలో విమానాలుకూడా చాలా అరుదుగా పరుగులు తీస్తూవుంటాయి; వాటిధ్వని విన్నమాత్రంగా నేను విశ్రాంతి రహితనైపోతూవుంటాను.

ఈ ఇనుపఊచలను త్రెంచుకొని ఎగిరి పోదామా అనిపిస్తూ వుంటుంది అప్పుడప్పుడు. మానవులను ఈ విధంగా నిర్బంధించడంలో వివేకం లేదు. ఈలాటినిర్బంధం ఏసమస్యను పరిష్కరించదు; పైపెచ్చు కొత్త చిక్కులను కూడా తెచ్చిపెడుతుంది. ప్రపంచం వలయాకారంలో గమిస్తూ వుంటుంది; బయలుదేరిన చోటికే తిరిగి మనం వస్తూవుంటాము. అయినా కొందరు ప్రగతి, ప్రగతి, అంటూ ఏమేమో చెబుతూ వుంటారు. "ప్రగతి" అనేది భాషార్ణవంలో వున్న ఒకపదం — ఇక దానికేమి అర్థమున్నదో కాని దానిని వింటే తరచు, నాకు ఆశ్చర్యం కలుగుతూ వుంటుంది.

ఈరోజున కూడా జైల్లో ఓ పెద్దగందరగోళం జరిగింది. ఒక ఖైదీకి బంధువుతో సమావేశం జరుగవలసి వున్నది. డబ్బు ఖర్చు పెట్టుకోగల తాహతు లేకపోయినా ఆబంధువు కొంత వ్యయాన్ని భరించి చాలా దూరంనుంచి వచ్చాడు పాపం! రాగానే — ఒక 'వార్డ్రెస' — తనకు కొంతముట్టజెబితేనే గాని, తన చుట్టపు ఖైదీని చూడడానికి వీలులేదని — అతనికి చెప్పింది. ఇది మామూలు విషయమే — ఖైదీల బంధువులకు సర్వసాధారణంగా యిది తెలిసే వుంటుంది. తాను చాలా పేదవాడనని, దయచేసి క్షమించి కరుణించమని మొదట అతడు బ్రతిమలాడినాడు కాని - చివరకు రెండురూపాయలామెకు చదివించుకొన్నాడు. వాటిని వెంట ఆమె జేబులో వేసుకొన్నది. ఖైదీని బంధు సమావేశం నిమిత్తం బయట తీసుకొని వెళ్లుతూ వుండగా 'వార్డ్రెస్' ఆమెలో ఏదో తమాషా అం తప్పును కనిపెట్టి — దెబ్బలాట మొదలు పెట్టి, ఖైదీని తిరిగి ఆమె లోనికి తీసుకొని పొమ్మని ఆజ్ఞాపించి, సమావేశాన్ని రద్దు చేసి. అయితే — మాకు ఆకారణం తెలియకపోలేదు. ఆ ఖైదీ పాపము, ఆరో అంతా ఏడుస్తూనేవుంది; ఆమె స్నేహితురాండ్రు జైలు అధికార్లపై తిట్ల వర్షాన్ని కురిపించారు.

యిక్కడ నడిచే లంచాల తతంగం చాలా ఘోరంగా వుంటుంది. అనేక రకాలుగా - అప్పుడప్పుడు బహిరంగంగాకూడా - అది నడుస్తూవుంటుంది.

…ఫే మినెషల్ జైలునుగురించి ఒకతూరి ఇలావర్ణించాడు.

"జైలుఅంటే మనుష్యులను సజీవులుగా పాతిపెట్టేగోరీ- అర్ధసంవత్సరం జైల్లోవున్నట్లయితే-నూరు పౌన్లను ఖర్చుపెట్టి 'వెస్టు మినిస్టర్'లో అభ్యసించే న్యాయశాస్త్రకంటె - ఎక్కువగా అచట ఒకడు నేర్చుకోగలుగుతాడు అది ఒక సూక్ష్మ ప్రపంచం; ఒక దౌర్భాగ్యలోకం, అష్టకష్టాలు కాపురముండే ప్రదేశం; వ్యభిచార గృహములలోను, కసాయి క్షేత్రాలలోను, పానశాలల్లోను తిరిగి సంపాదించే దానికంటె ఒక యువకుడు- సమర్ధుడైనట్లయితే - ఆరుమానముల వ్యవధిలోనే అన్ని వ్యసనాలనుమించిన క్రౌర్యాన్ని ఆర్జించ గలుగుతాడు. వృద్ధుడైనట్లయితే - యితరతాత్రి తెలుసుకొన్న దానికంటె ఎక్కువనీతిని, వివేకాన్ని అచటకూడగట్టుగొనగలుగుతాడు. 'ప్లేగ్' రోగం విజృంభించే రోజుల్లో ప్రత్యేకించే స్థలాలలోకంటె- అచట అగణితములైన రోగాలు నెలకొనివుంటాయి. ఆగస్టుమాసంలో 'లార్డ్- మేయర్'గారి బండబయలు భూమికంటె- అది దుర్గంధం కొడుతూవుంటుంది"

—యింతకంటె జైళ్ళనుగురించి ఎక్కువ చెప్పనక్కరలేదు...!

1942 ఆగస్టు 21

నిన్నరాత్రి నాకు నిద్రపట్టలేదు. నేనున్నగదిలో అటూ యిటూ చాకీలుచేశాను. కొంతసేపు పుస్తకం చదువుకొన్నాను. నాకళ్లు అమితంగా అలిసిపోయి, నొప్పులుపుట్టసాగాయి. కాని ఎప్పటివలెనే నిద్రమాత్రం నాకు చాలాదూరంలో వుండిపోయింది. పరుపుమీద పడుకుని కళ్లు మూసుకొన్నాను. అలాగైనా కునుకుపడుతుందేమోనని; కాని అలాటి అదృష్టం లేకపోయింది. అప్పుడు పన్నెండు గంటలైంది- ఒకటి రెండు- మూడు- గంటలుకూడా కొట్టింది. అటూ యిటూ దొర్లుతూ గంటలు లెక్కించుకొనడంతో సరిపోయింది. చివరకు మూడుగంటలు దాటిన తరువాత నాకు నిద్రపట్టింది. ఆనిద్రలో ఒక వింతకల గన్నాను. అంతకిత్రం నాటి సాయంకాలం జైలులోని సంఘటనలపై నాలోకలిగిన భావాలు ఆలోచనల పరిణామమే ఆకల.

"నేనొక ఏకాంతమైన ఖైదులో వున్నాను. నేను సరిగా నిలుచుండడానికి కూడా వీలులేనంత ఎత్తుకలది. ఆగది రెండు చేతులు చాచినట్లయితే యిరువైపుల నున్న గోడలు తగులుతవి. పైకప్పు పాడైపోయినందువల్ల వర్షం పెద్దపెద్ద చినుకులుగా నాతలమీద పడుతున్నది. ఆవర్షపు చినుకులు నాకు తగిలేటప్పటికి అవిరూపాయిలుగా మారిపోయి; నా తలను బొప్పులు కట్టనారంభించాయి. ఈ దెబ్బలకు తాళలేక నేనుబయట పడాలని ప్రయత్నించాను. కాని గది బంధించివున్నది. యిక తప్పించుకోనడానికి వేరు తెరువులేదు. ఆ వెండి వర్షపుచినుకులు అలా కురుస్తూనే వుండడంవల్ల నా తలలో ఒక రంధ్రం ఏర్పడిపోయింది. ఆ బాధ వర్ణనాతీతమైపోయింది. దానితో చచ్చిపోతా నేమోనని కూడా నిశ్చయించుకొన్నాను.

యింతలో చటుక్కున మెలకువ వచ్చింది. నాగదిలో నేను నాపరుపుమీద పడుకొని వున్నాను. వెలుపల వర్షం కుంభవృష్టిగా కురుస్తున్నది. చిల్లులుపడి వున్న యింటికప్పునుండి వానచినుకులు నా ఫాలభాగంమీద పడుతున్నాయి. ఆ వర్షధ్వనిని మించిపోయి — ప్రక్క దొడ్డిలో ఎవరో నిర్భాగ్య ఖైదీమీద 'వాడ్రస్రీ' వేస్తూవున్న కేకలు నాకు విన వచ్చాయి.

యిటువంటి కల వచ్చిన తరువాత — తిరిగి నిద్రపోవడం సాధ్యమైన పనిగాదు. అందుచేత ప్రొద్దెక్కడాన్ని చూస్తూ పక్కమీద పడుకొన్నాను. యింతలో 'ఈల' వినవచ్చింది; యిక గదులన్నిటి బీగాలుతీసివేయ సమయమైనదన్నమాట! ఎంతో బడలికంగా వుండడంవల్ల — లేచి దైనికచర్యలలోప్రాల్గొన నిష్టంలేక — అలా పక్కమీదనే పడుకొని వుండిపోయాను. ఆ సమయంలో వెనకెప్పుడో చదువుకొన్న ఈదిగువపద్య సందర్భస్ఫూర్తిగా స్మరణకువచ్చింది:

...అదియు చొచ్చిన దుర్గమమైన కాన
కానబడెనొక్క యాభీలగహ్వరమ్ము
నరక కూపంబు లింతకు నయమటంచు
తననివాసమ్ము నెంచి భూతంబు పొంగె॥

మరి ఆ నరకంలో జైళ్ళు ఎలావుంటాయో నాకు తెలియదు. కాని-నేను ఎప్పటికైనా ఆ ప్రాంతాలకు పోగలిగినట్లయితే- బ్రిటిష్- ఇండియాలోని జైళ్ళలో నాకు కలుగుతూవున్న అనుభవంవల్ల—— ఆదెయ్యానికి

క్కడ జైళ్ళ నెలాబాగుచెయ్యాలో కొన్నిసలహా లివ్వగలుగుతాను. యథార్థమైన సమర్థతలుగల కొంతమంది జైలర్లు, మేట్రిన్‌లు, వార్డర్సులు. తక్కువగల వారలనుకూడా కొంతమందిని ఆచెయ్యానికి సిఫార్సుచేయగలు గుతాను కూడాను. ఎంతైనా - కొన్నాళ్ళకు వాళ్ళకుకూడా కొత్త ఉద్యో గాలు కావలసివస్తాయి; బాగా అనుభవంవున్నపనికంటె, వేరొకటి వారికెందుకు?

ఈ ఉదయాన నేను చేసిన మొదటిపని ఏమిటంటే- రెండవ శాలకు అంటి పెట్టుకొనివున్న ఆచిన్నగదిని చూడబోవడం. ఖైదీల. బిడ్డలకోసం అచ్చట కొన్ని 'శిశురక్షణ' ఏర్పాట్లను, నిరుటి సంవత్సరం, నేనిక్కడ వున్నప్పుడు చేశాను.

కాని – ఆగది ఇప్పుడు సగం సామాను గది కింద, సగం ఆఫీసు గది కింద, మారిపోయింది. గోడల మీద నేను వేసిన బొమ్మలు చాలా వరకు మాసిపోయాయి. ప్రత్యేకంగా నేను తయారు చేసిన మట్టి బొమ్మ లన్నీ విరిగి – ఆ ముక్కలు అచ్చట ఒక బల్లమీద పడి వున్నాయి. పిల్లలు కూర్చునే గడ్డిచాపలు అదృశ్యమైపోయాయి. నల్లబల్ల విరిగి, మట్టికొట్టుకొని యి ఓ మూల పడివున్నది.

కావలసినంతకష్టము, విచారముకలగ డానికి ఇవిచాలు; కాని అంత ంటె నామనస్సును బాధపెట్టినది—ఆ పిల్లలు లోనైవున్నదయనీయస్థితి. లో కొంతమంది, తల్లులను విడిచి పెట్టడంవల్ల జైలు నుంచి వెళ్లిపో రు. ఆ పాతజట్టు పిల్లలలో కొంత మంది మాత్రమే మిగిలి వున్నారు. ంగ ఆ పిల్లలు పాడైపోతూవున్నారు; అనాదరణకు ఉపేక్షకు గురియై పోతూవున్నారు. ఏ కష్టంమీదనో మేము నిరుడు ఆ పిల్లలకు బోధించిన వాటిని వారు పూర్తిగా మరచి పోయారు. వెనుకటి దురలవాట్లన్నీ వారిలో పునః ప్రతిష్టనందినవి. 'జమిని' పొగాకును నములుతూ వుండగా చూచాను ఆమె తల్లి – (గతకొలది మాసముల వ్యవధిలో ఆమె విడిచి పెట్టబడి దొంగతనం చేసిన నేరానికి తిరిగి జైలుకు వచ్చింది.) పొగాకు లేకుండా.ఆమె వుండ లేదని నాకు ప్రత్యుత్తర మిచ్చింది.'మున్ని' ఈ పది హేను మాసముల వ్యవధిలో ఒక అంగుళం మాత్రమైనా ఎదిగినట్లు కన

బడలేదు. వాడి ముందరిపళ్లు ముక్క విరిగిపోయాయి; సన్నం మిక్కిలి బలహీనంగాను వున్నాడు. వాని చక్కనికళ్లు మాత్రం పె వలనే నిలిచి మిలమిలలాడుతున్నాయి. వాడికి ఏడేళ్లు వున్న నమ్మడం కష్టం.

ఒక కొత్తబిడ్డ వచ్చింది — చాలా ముద్దువస్తూవుంటుంది. పే "షకో్క". ఆపిల్ల వయస్సు రెండున్నర సంవత్సరాలు. బూడిద వర్ణం వున్న కళ్లు, బంగారు ముఖకవళిక, తేనెరంగువంటి జుట్టుతో చక్క వుంది. ఆబిడ్డ ఆబిడ్డతల్లి—బాగా అలవాటైన చోరవృత్తి ఫలితంగా జైలుకు వచ్చింది— ఇది ఏడవపర్యాయం. రాక్షసివంటి మనిషి! 'షకో్క'వంటి అక్షతమైన అందపురాసిని ఆమె ఎలా కనగలిగిందో నేను ఊహించలేకపో తున్నాను. ఈ ముగ్గురు పిల్లలు కాక- అక్కడ యింకొక బిడ్డకూడా వున్నది. కాని ఆబిడ్డ మామూలుగా కాక ఏదోలావున్నది.

యింతేగాక- ఈ సంవత్సరం ఖైదీలందరకు హిందీ, ఉర్దూ పాఠా లను సరిగా నేర్పడంలేదనికూడా నేను తెలుసుకొన్నాను. ఉపాధ్యాయిని- బొత్తాజుసతి- వార్డరుపిల్లలకు చదువుచెప్పడంలో ఉదయమంతా తుంది. స్త్రీఖైదీల తాలూకు పిల్లలెవరైనా అక్కడి తరగ చదువుకోవాలి. మధ్యాహ్నమప్పుడు స్త్రీలకు ఆమె చదువు వున్నదిగాని- ఇంతవరకు అటువంటి చిహ్నములు నాకంటబడలేదు. వారి చదువంటే అసహ్యం; కాస్త కునుకు లాగడానికి అటువంటి అవకా లభించడమే ఆ ఉపాధ్యాయినికి పరమానందం. 'పరీక్షగో మాత్రం, పుస్తకాలు పలకలు కంటికి కనపడుతూవుంటాయి, వారిలో ఏమైనా అభివృద్ధివున్నదో లేదో-తమంతట తాము చూదామనేబుద్ధి ఆపరీక్షాధికారులకు రవంతైనా తోచదు...చిత్రం...

1942 ఆగస్టు 22

ఈ వేళ మధ్యాహ్నం రెండుగంటలయ్యేసరికి అకస్మాత్తుగా వర్షం ప్రారంభమై ధారాపాతంగా కురవనారంభించింది. కొలది నిముషాలలోనే కప్పునుండి నీరు కారసాగింది. పరుపు తడిసిపోకుండా అటు,.ఇటు, మంచి చోటుకు మార్చుకోవడంతో ఓ అరగంట దొర్లిపోయింది. యినపకట

అ ప్పలోంచి కూడా లోనికి వాన ముంచెత్తేసింది. పైనుంచి పెద్దపెద్ద చినుకులు కప్పుగుండా రాలిపోయాయి. యికచేసేది ఏమీలేక, కాళ్ళ పరుపు తడిసిపోతున్నా చూస్తూ ఊరుకున్నాను. పాదాలను, పీతై వరకు పరుపును, తడిసిపోకుండా పెనలు దిప్పుతూ తంటాలుపడ్డాను; కాని ప్రయోజనం లేకపోయింది. ఎంత హఠాత్తుగా ప్రారంభమైనదో అంత తటాలుననే వర్షం వెలిసిపోయింది. ఆకాశం నిర్మలమై ఉదారంగు కనిపించబోసింది. వాతావరణం కొంచెం చెమ్మగావున్నా, ఉక్క ఎక్కువైంది.

దుస్తులు, వండుకొన్న పదార్థాలు పాచిపడ్డాయి. ఎల్లెడల దుర్గంధం ముసిరి పోయింది. నేను కట్టుకున్న గుడ్డలు ముక్కి వాసనకొడుతున్నాయి. యిక జైలుగుడ్డలే కట్టుకొనివున్నట్లయితే ఎలా వుండేదోకదా అనిపించింది. ఖద్దరు కట్టుకొనడానికి నేను అలవాటుపడ్డానుకనుక ఏఅవస్థ లేకపోయింది

పుస్తకాలవిషయ మొక్కటే నన్ను కలత పెడుతున్నది. కొత్త నిబంధన ప్రకారం పుస్తకాలు, పత్రికలు- అన్నికూడా జిల్లా మేజస్ట్రేటు ద్వారా రావాలి. అందువల్ల సగం పుస్తకాలు అసలు మాకు చేరనేచేరవు; పోయి మావద్దకు చేరడానికిముందుగా కొన్ని మజిలీలుచేస్తూ వారాల తరబడిగా ప్రయాణం చేయవలసివుంటుంది. చదువుకొనడానికి ఒక్క పుస్తకమైనాలేక- నాకు మతిపోయినట్లయింది. పగళ్లు సుదీర్ఘంగావుంటున్నవి. యిక ‘జైలురాత్రిలు’ అంటే- యితరులకంటే అవి కొన్నిగం హెచ్చుగానే వుంటాయి. కాలం విశేషంగా పొడుగు అయిపోతూ వుంది- “ప్రతిరోజు ఒక మాసములాగ-ప్రతిమాసము ఒక సంవత్సరం ఒక శతాబ్దం వరకు ఆ కాలాన్ని వెళ్ళబొయ్యవలసి వున్నట్లుంది.

నాజన్మదినంనాడు- సూపరింటెండెంటు అడిగాడు: “మీ వయస్సు ఎంత?” అని. ఒన్నిగం

‘నాకు తెలియదు- కొన్ని శతాబ్దాలు జీవించినట్లుగాడుసిపోతూ కొంటున్నాను’ అని నేను బదులుచెప్పాను. సతం

ఈ సంభాషణ ముగిసిన తరువాత — ఈసందర్భానికి శీవించినట్లుం ఒక గ్రంథభాగం నాకు స్ఫురణకు వచ్చింది:—

దర్భానికి

"... కాలం యొక్క అనంతత్వాన్ని ఒక ఘటికా యంత్రం గాని, మానవుని దైనిక చర్య అనే కొలబద్దగాని కొలవలేవు. ఆపనిని ఆత్మ మాత్రమే చేయగలదు. ఆత్మనిర్జీవంగా ప్రమత్తమై పడివుండినట్లయితే- కాలం ఎప్పటికిని అనంతము, అపారము ఐనదవుతుంది. ఆత్మకనుక జాగరితమైవుండి నట్లయితే—ఈప్రపంచం ఆశా నిరాశలు, సుఖదుఃఖాలు, సందేహావిషమస్థితులతో నిండివున్నట్లు కనిపిస్తుంది; ఆయావివిధావస్థలను లోనై వాటిలో మునిగి తేలుతూ గంట గంటకు ఫలితరహితాలైన శూన్య జీవితాలను గడుపుకొంటూవుండేప్రాణులు కంటపడతాయి. అట్టి వ్యర్థమైన కాలాన్ని—అదెంత దీర్ఘమైనదైనా-మనం వాంఛించరాదు. ప్రతివిషయంలోనూ సూక్ష్మాతి సూక్ష్మంగా ప్రవహించ శక్తిగల గురుతర గుణయుతమైన 'ఆత్మ' యే మనం కోరుకొనవలసినది. సజీవమైన, చైతన్యవంతమైన అట్టి "ఆత్మ" నే మనం ఆశించవలసినది."

అట్టి "గురుతరగుణయుతమైన—చైతన్యవంతమైన ఆత్మ"యే కాబోలు ప్రస్తుతసమయంలో—ఎన్నో శతాబ్దులనుండి జీవిస్తూ వస్తున్నట్లు నన్ను భావింపజేసింది...!

రోజూ సాధారణంగా వుండే వాటికంటే — ఈ రోజున దెబ్బలా
కనయుప్పుడయ్యాయి. తాళాలు బిగించే సమయానికైనా ఆ కజ్జాలు చల్ల
నుభి సంతిలభించలేదు. రాత్రియొక్క సుమనోహరమైన ప్రశాంతత, గం
కే వాటికకొట్లటలకు కొట్లాటలవల్ల, ధ్వనులవల్ల భగ్నమై పోతూవుంది. రాత్రిపూట
మాత్రిటకరాలు, టకటాలవద్ద కూర్చొని, ఆకాశంలో చిరుమబ్బులు పరుగిడుతూ
కాలం ల అట్టి - వాటిమాటునుండి తారకలు తళతళలాడుతూ వెలుపలికి తొంగి
మైవుండికాలం వుంటే వాటిని కనిపెట్టుకొని చూస్తూ కూర్చోవడం నాకు ఎంతో
సందేతమైవుండి మిణుకు మిణుకు మంటూ నక్షత్రాలు నభోమండలాన మెరుస్తూ
యాత్ర సందే గుదేహృదయానందకరంగా వుంటుంది. యింతవరకుచంద్రుడు రాలేదు.
కూడా త్యాణయుతడు కూడా త్వరలోనే వస్తాడని నేను ఆశగా ఎదురు చూస్తూ
నమ్మదగినదైన అతడునమ్మదగినవాడు కాడు. కళాకళలమనిషి. ఈరోజునవున్నకళ
జైళ్లంటే అనుండదు. జైళ్లంటే అతనికి యిష్టంలేదు. అయినప్పటికీ ఈజైళ్లకు

సరాసరిగా పైన అతడు మబ్బులతో దాగుడు మూతలాడుతూ వుండడం నేను చాలా సార్లు చూచాను. నేను తనకు జ్ఞాపకమున్నానని చెప్పడానికి కాబోలు గుర్తుగా తనవెండి వెలుగులను నాగదిలోకి అప్పుడప్పుడు పరు పుతూ వుంటాడు ... కొంటె చంద్రుడు ... !!

1942 ఆగస్టు 23

నిన్న రాత్రికూడా తిరిగి నాకు నిద్రపట్టలేదు; ఈఉదయం లేచే సరికి నాకు చాలా బద్ధకంగాను నీరసంగాను వున్నది. దీనికి సాయంగా రోజంతా రకరకాల నొప్పులు, బాధలు బయలుదేరి నాపరిస్థితిని ఇంకా అధ్వాన్నంచేసివేశాయి. ప్రొద్దుటిపూట అంతా నేను సోమరిగానే గడి పాను. చదుకోవాలనిగాని, వ్రాసుకోవాలనిగాని, అసలు ఏపనిచేయడానికీ కూడా నాకు బుద్ధిపుట్టలేదు. వర్షంమూలాన బయటి దొడ్డిలోకి వెళ్ళ డానికి వీలుకలగలేదు. ఏదో బోనులోపెట్టినట్లు మనశ్శాంతి లేకపోవడం వల్ల నేనున్న శాలలోనే ఒక గంటకు పైగా పచారీలు చేశాను. చివరకు పడుకొన్నాను.

మధ్యాహ్నం మేట్రిన్ వచ్చి, నాస్నేహితురాలు పంపిన నాల్గు పుస్తకాలను తెచ్చి యిచ్చింది. వాటిని తీసుకొని "ఓ, యింకేమి? ఫరవా లేదు...! అనుకొన్నాను. ఒక్క-క్షణంలో నన్ను ఆవరించివున్న బరువు, బద్ధకము మాయమై పోయాయి. "బాహ్య ప్రపంచంతో ఏమాత్రపు సం బంధం లభించినా ఈమెకు పరిస్థితులన్నీ సుకరం అయిపోతాయి!—" అని నన్నుగురించి యితరులు అనుకొంటారు కాబోలు! ఏమోకాని... పుస్తకాలు మాత్రం బాగా వుండేటట్లు కనపడుతున్నాయి; యిక సాయం కాలం, వస్తున్నది అంటే నాకు అణుమాత్రమూ భయంలేదు—

1942 ఆగస్టు 24

జైలులో కూడా కొంత వినోదం లేకపోలేదు. నిన్న మేట్రిన్ నాతో అన్నది: "ప్రతిఉదయము నీగది తాళం తెరిచేటప్పుడు నీకు నిద్రా భంగం కలగకుండా వుండాలని చప్పుడుకాకుండా జాగ్రత్తగా తలుపు

తీస్తూవుంటాను. ఏమంటే రాత్రిలు నీవు సరిగా నిద్రపోవని నాకు తెలుసు. యిది నీకు తెలుసునా? కాని నాకున్న అధికారాన్ని బట్టి నిన్ను పిలిచి, లేపవలసివుంది. ఎందుకంటే — రాత్రినీవు మరణించి వున్నట్లయితే నాకెలా తెలుస్తుంది.?" అని —

మేట్రిన్ మాటలు వినగానే నాకు లోలోన నవ్వువచ్చింది. యిటువంటివాళ్లనే మనం 'పదవీ ప్రలోభులు' అంటూవుంటామని నే ననుకొన్నాను. 'రాత్రిపూట మరణం' మంచి భానం! కాని, యింత కంటె నాకు దుర్భరమరణాలున్నాయేమో అనిపిస్తున్నది.

జన్మదినపు బహుమతిగా— నా స్నేహితురాలు పంపిన పుస్తకాలలో ఒకటి చదివాను: "Escape from prison"— అది చాలా చక్కగా రచింపబడింది. ఒక్క గుక్కలో అంతా చదివేదాకా విడువబుద్ధి పుట్టిందికాదు. 'నాటికలు' గల పుస్తకాన్ని నాజీవితంలో అంధకారబంధురమైన దినాలు, అనగా కష్టదినాల నాటికి అట్టేవుంచాను. భగవంతుని దయవలన అవిత్వరగావస్తే బాగుండును అయితే ఆ'అంధకార దినాలు'లో కొంచెం పాలు ప్రారంభమైంది; కాని అవి అప్పుడే తమ అంధకారాన్ని కొద్దికొద్దిగా కోల్పోతున్నాయి. త్వరలో అవి పూర్తిగా ప్రభాసమానం అవుతాయని నేను ఆశిస్తున్నాను. ఇంతకూ అదృష్టవశాత్తు నేను ఆశావాదినిగా జన్మించాను...!

నిన్న సాయంకాలం నాల్గు గంటలకు ఇంకొక రాజకీయ నేరస్తురాలిని జైలులోనికి తీసుకొని వచ్చారు. ఆమె ఒక ఆర్. ఐ. యస్. శాఖాధికారి భార్యా అని తరువాత తెలిసింది. ఆమె భర్త, మామగారు అంతకుముందుగానే జైల్లోవున్నారు. ఆమె ఏవిధమైన రాజకీయ కార్యక్రమంలోను పాల్గొనకపోయినా — ఆమె నిర్బంధింపబడింది!

ఆమెకు ఏడేండ్లకుమార్తె ఒకతె వున్నది. ఆ బిడ్డ ఎవరి వద్దనైనా విడిచి పెట్టడానికి ఎవరూలేరు; అందువల్ల ఆమె చాలా దిగులు జెంది వున్నది.

వెంటనే జైల్లో మరొక అలజడి బయలు దేరింది; అయితే ఈ సారి లోనికి వస్తూవున్నవారెవ్వరు? పూర్ణిమ!! ఆమెను చూడగానే నాకెంతో ఆనందం కలిగింది. రాత్రిచాలా పొద్దు పోయే వరకు మేమిరు

పురము మాట్లాడుకొంటూ కూర్చున్నాము. తరువాత నాకు నిద్రపట్టక — తెల్లవారేవరకు మెలకువగానే వున్నాను. దొడ్డి అంతా వెన్నెలతో నిండి వింతసోయగాన్ని కూర్చింది. జైల్లో — సౌందర్యం కూడా మనుష్యులకు 'శాంతి, విశ్రాంతి' లేకుండా చేస్తుంది కాబోలు!

ఈ నాడు కూడా తిరిగి పేరేడ్ రోజు; మామూలు హంగామాకు ఏమాత్రమూ కొరతలేదు.

మిష్టర్ గార్డెనర్ నాతో చెప్పాడు. "ఊర్మిలా త్రిపతి కూడా అరెస్టయినదని — అయితే మావలె, అంటే ఇద్దరు నేరస్థులు సూత్రంక్రింద కాదని, ఆమె 'బందిపోటు' చేసినదనే నేరం క్రింద నిర్బంధింపబడిన దని — బహుశః సాధారణ నేరస్థునివలె పరిగణింపబడుతుందనీన్నీ ...—" బందిపోటు చేసినదా? ఇది అసంభవం ఏమంటే? ధైర్యం, సాహసం, శక్తి కావలసిన ఏపనినైనా చేయడానికి ఆమె పూర్తిగా అసమర్థురాలు! ఆమె అంత ఉద్రేక సాహసాలుగల మనిషిగాదు: వొట్టి అమాయకురాలు తన గృహం తప్పితే ఆమెకు ఎందులోనూ ఆసక్తిలేదు. ఇక రాజకీయా లంటే ఆమెకున్న జ్ఞానం అసలే సున్న.

ఆరోజున దారుణమైన ఎండకాసింది: అపరాహ్ణం దాటినదంటే భయం- సూర్యుడు కటకటాలగుండా లోపలదూరి వేయి రీతులు వేడిగా వెలిగిపోయాడు...!

1942 ఆగస్టు 25 ....

నిన్నరాత్రి విపరీతమైన ఉక్కగాను వేడిగానువుంది. కాని దొడ్డిఅంతా చంద్రుని వెండి వెలుగులతో నిండిపోయింది.

ఈ ఉదయంకూడా వేడిగా చిటచిట లాడుతున్నది. అందుచేత ఈరోజంతా మాడ్చేస్తుందని ముందుగానే అనుకొన్నాము. తెల్లవారి లేచినప్పటినుండి నాతల నొప్పితో పగిలిపోతున్నది. 'ఆస్ప్రి' మందు మ్రింగి నప్పటికి గుండెలు వేగంగా కొట్టుకొనడం హెచ్చిపోయింది. కాని తగ్గుదల చూపలేదు. సౌఖ్యము, సంతోషము లేకుండా ఈరోజంతా నాకు యిలానేవుంటుందేమోనని మొదట్లోనే భీతి జనించింది.

1942 ఆగష్టు 26

పూర్ణిమ తనతో కూడా ఒక కేలండరును పట్టుకొని వచ్చింది. మొట్ట మొదట దానిని చూచి ఆనందపడ్డాను గాని, దానికి మనస్సును కలత పెట్టే గుణం వున్నదని యిప్పుడు గ్రహించుకొన్నాను. ఏదైనా నిర్దిష్టమైన ఒక రోజుకోసం ఎదురుచూచేవారికి తప్ప మావంటి వారికి— కేలెండరువల్ల ప్రత్యేక ప్రాధాన్యతగల ఒక దినం వుండవలెగదా! తారీకులను చూస్తూ ప్రయోజనం ఏమున్నది? అన్నీ రోజులే. వాటిలో రోజులను లెక్కపెట్టుకొనకుండా వుండడమే నాకు చాలా మంచిదనిపించింది.

నిన్న సాయంకాలం, యిక తాళాలు బిగించడం జరుగుతుందనగా— యింకొక ఆమెను-జానకీదేవిని జైలులోకి తీసుకువచ్చారు ఈజిల్లాలో ఒక రైల్వేస్టేషనును దోచుకొని తగులపెట్టినదనే నేరం మోపబడి ఆమె అరెస్టు చేయబడింది. మాదొడ్డిలోనుండి ఆమెను తిన్నగా తీసికొనిపోయి లోనవున్న నిర్మానుష్యమైన కొట్టులలో బంధించారు. ఆమెను ఆరీతిగా ఎందుకు శిక్షిస్తున్నారని మేట్రిన్‌ను అడుగగా— 'పోలీసువారి ఆజ్ఞలననుసరించి తామట్లు చేయవలసి వచ్చిన'దని మాత్రం ఆమె చెప్పింది. దానిపై ఆమెతో మేము చాలా వాదించి, జైలుమాన్యూల్‌ను చూడమని, సూపరింటెండెంటుతో ఆలోచించమని మేట్రిన్‌తో చెప్పినాము. ఒకే తప్పిదానికి నిర్బంధింపబడిన యిద్దరు స్త్రీలు-ఈవిధంగా భిన్నరీతులలో శిక్షింపబడడం అర్థంలేదు; న్యాయం అంతకంటె లేదు.

చివరకు బీగాలు బిగింపబడిన ఒక గంటసేపటికి — మేట్రిన్ తిరిగి వచ్చి, జానకీదేవిని - ఊర్మిళాత్రిపతివున్న శాలలోకి మార్చింది. దీనివల్ల- పూర్ణిమకు నాకు ఎంతో పెద్దహృదయభారం తొలగిపోయినట్లయింది.

ఈవేళ ప్రొద్దుట జానకీదేవినిచూచి మాట్లాడాను. అలహాబాదులోని 'నార్మల్ స్కూలులో' ఆమె విద్యాభ్యాసంచేస్తూ వుండినది. మంచి తెలివితేటలుకల మనిషిలా కనపడ్డది.

ఉష్ణతాపం యథాలాపంగా రాజ్యంచేస్తోంది. మేమున్నశాల ఒక గాడిపొయ్యిలా మారిపోయింది. నా ముఖంనుండి, శరీరంనుండి స్వేదం కాలువలు కట్టసాగింది; తల నొప్పితో బద్ధలైపోతున్నది. అతి తరుచుగా

వస్తూవుండే ఈ నొప్పులు, మంటలువల్ల నాకు ఎంతో చిన్నతనమవుతున్నది. యింతకుపూర్వం నేను జైలుకు వచ్చినప్పుడల్లా జైలుక్రిమానికి ఒకటి రెండు రోజులలో అలవాటుపడి ప్రతిక్షణాన్ని వృథాపోనీయకుండా వినియోగించుకోగలిగే దానను. కాని ఈపర్యాయం అట్లులేదు. తెరలు తెరలుగా అశాంతి నన్ను ఆవేశించి అప్పుడప్పుడు క్రుంగదీసేస్తోంది. అందులోను నాబిడ్డలను గురించిన తలపులు నన్ను పూర్తిగా వివశను చేస్తున్నాయి. — అందువల్ల ప్రస్తుతపు కలత వేరొక విధంగా వుంటున్నది. — ఏ పనిలో నిమగ్నమవడానికీ కూడా అశక్తురాలనైపోతున్నాను. యిట్టి వైక్లబ్యస్థితిలో — ఆమూలనున్న పూర్ణిమకేసి చూస్తినా - ఆమెకూడా యిట్టి వ్యాకులపాటులో మునిగివున్నట్లు కనపడుతున్నది. సరే. మేమిద్దరం కొద్దికాలంలోనే ఓకొత్తవిధానంలో ఒకవిధంగా అలవాటై పోవడం చాలా మంచిదని తోచి నాకు అంతలోనే ధైర్యం కలిగింది.

ఈవేళ 'రక్షాబంధన' దినమని నాకు చెప్పారు. ఉదయం - జైలు ఉపాధ్యాయిని శ్రీమతి బోతాజుసతి - మణికట్టుకు పసుపుతోరం కట్టుకొని చక్కావచ్చింది. నల్లచేవమానువంటి ఆమెశరీరపు రంగుకు పచ్చని ఆతోరం వింత అందాన్ని చేకూర్చింది. ఈపచ్చదనాల పర్వానికి చిహ్నంగా యిదొక్కటే జైల్లో మేము కాంచగలిగినది.

చివరకు కుండలతో పోసినట్లు వర్షందిమ్మరించింది; అంతటితో ఈనాటి ఉష్ణం చల్లబడింది.

1942 ఆగస్టు 27

" దైనందిన కష్టాలకు అతీతంగా నామనస్సును నిలిపివుంచుకొను శక్తిని ప్రసాదించు. !!

యింకొకరోజు! — అచ్చంగా వెనుకటివాటివలెనే. అట్టి చీదరలతోనే — యిది కూడా గడిచిపోతుందేమో! ఆలోచించడానికి గాని, అనుభవించడానికిగాని అశక్తత ఆవహిల్లినప్పుడు ప్రతివారు అదొకమాదిరి 'తిమ్మిరు'గా వున్నట్లు బాధపడతారు. నొప్పితో తల పగులుతున్నది. నిద్రమత్తుగా మెదడు తిమ్మిరెక్కిపోయింది.

ఈవేళ – జైనాబ్ కొన్ని పువ్వులవంటి తోరాలను మేట్రిన్ కోసం పట్టుకొని వచ్చింది. ఆమె అసలు హిందువుగా జన్మించింది. కాని చాలా చిన్నతనంలోనే భర్త గృహం నుండి లేవదీసుకొనిరాబడి –యిస్లాముమతంలోకి మార్చబడి వివాహం చేసుకొన్నది. యిన్ని ఏళ్ళ నుంచి అతనితోనే నిలకడగావుండి – వానిసౌఖ్యంకోసం ఆమె సర్వవిధములా శ్రమిస్తున్నది. హైందపర్వాలను, పండుగులను, ఆమె ఆచరిస్తుంది. గంగానదిలో కూడా స్నానం చేస్తుంది. చాలా అణకువకలది. యితరులకంటె చాలా అరుదుగా కలహిస్తూ వుంటుంది. అమాయికురాలు, సర్వదా వినోదంగా నవ్వుతూవుంటుంది. నిజానికి ఆమె అమాయకత్వము ఆమె మంచి తనాన్ని పెంచి, పెంచి – చాలా వలంగా తయారు చేసింది. రంగు రంగుల గుడ్డపేలికలతో గుట్టిన పెద్ద బంతివలె ఆమెను తయారు చేసింది; ఆమెజీవిత గమనం–తృప్తికరంగా ఊగులాడుతూ పోయే ఒక ముసలి బాతునడకలా ఉంటుంది.

మేము ఖైదులో మగ్గుతూవుండడం ఆమెకు నిత్యవిచారకారకం ఐపోయింది. నాకుటుంబ క్షేమాన్ని కోరుతూ ఆమె భగవంతునికి ప్రార్థనల నర్పిస్తూవుంటుంది. నాభోజనవిషయం ఆమెకు మరొక విచారహేతువు. “మంచి ఆహారం” అనిచెబుతూ–వున్నంతలో తినమని నాకు నచ్చజెప్పడానికి ఆమెతరుచు ప్రయత్నిస్తూవుంటుంది. అమితంగా రొట్టె, వెన్న, తింటూ, టీ త్రాగుతూవుండేవాళ్ళను చూస్తే ఆమె మథనపడుతుంది. ఆమెస్థూలాకారాన్నిచూపి, ఆమెలా లావుఎక్కవలెననే కోరిక లేదనినేనంటే-ఆమె రెండు నేత్రాలను ఆకాశంవంక ఎత్తి “దానికీ ఆహారానికీ ఏమీ సంబంధంలేదు; అది అంతా అదృష్టం...” అని సమాధానమిస్తుంది. ప్రస్తుతం ఆమె మనస్సుకొక బాధపట్టుకొని పీడిస్తున్నది. జపాను దండయాత్రవచ్చినట్లయితే-అంతలావుగా వున్నందువల్ల తాను పరిగెత్తుకొని పారిపోలేనేమోనని ఆమె భయం! పైగా, జపాన్‌వాళ్ళు నరమాంస భక్షకులు, రాక్షసులు అనికూడా ఆమె విన్నదట!...భలే! ఘోరమైన సంగతి!!

1942 ఆగష్టు 28

ఉష్ణతాపము-చిరచిరలతో రోజంతా నిండిపోయింది. శాలలో ఈగలు, దోమలు, చీమలు, -తదితర క్రిమికీటకాలు విజృంభించ సాగినవి. ముఖంనుండి, వంటినుండి చెమట వరదలుగా కారిపోతూ నాకు ఒక్క-చిన్నస్నానం చేసినట్లయిపోయింది. పైన ఉరుములు మెరుములు మార్మ్రోగుతున్నాయిగాని-యింతవరకు ఒక్క చినుకైనా పడలేదు...!

లేఖ- నిన్నటిరోజున 'లైఫ్,-టైమ్' పత్రికల ప్రతులను కొన్నింటిని పంపించింది. కొన్నిగంటలు గడిపివెయ్యడానికి అవి నాకు చాలా సహాయపడ్డాయి. వాటిలోనిప్రకటనలు ఒక చిత్రమైన అభిమానజనితాలు అవుతూవుంటారు. అవి నాకు'రిటా'ను జ్ఞాపకం చేస్తుంటాయి.

మూడువారాలకు ముందు బొంబాయి వెళ్లిన రంజిత్ను గురించి నాకింతవరకు ఏభోగట్టా తెలియలేదు. అతణ్ణిగురించికూడా నాకు కలవరపాటు ప్రారంభమైంది. ఆరోగ్యాన్నిగురించి జాగ్రతవహించవలసినదిగా అతనికి ఒక వుత్తరం వ్రాయాలనివున్నది. అన్నయ్య ఎక్కడవున్నాడో కూడా తెలియకపోవడం మరికొంతబాధగావుంది. అతడు కులాసాగా వున్నాడని, వేటికొరకు యిబ్బంది పడటంలేదని అనుకొంటాను.

పరుపుమీద పడుకొని ఆయాసపడడంతప్ప ఎండవేడివల్ల ఏపనిచేయడానికీ దుస్సాధ్యంగావుంది.

నేను పడుకొనివున్న చోటినుంచి, కటకటాలగుండా దొడ్డిలోని గేటువంకచూస్తూ — ఆగేటులోవున్న చిన్న యినుపతలుపుచుట్టూ బుల్లి బుల్లి కథలు అల్లడం మొదలుపెట్టాను; 'బంధిత ద్వారం : విచారమయ దృశ్యం'అనే మకుటం ఆబుల్లికథల సంపుటానికి చక్కగానే ధ్వనిస్తోంది!

సాయంకాలం మేట్రన్ బయటకు వెళ్లిపోతోంది. మళ్ళీతిరిగి వస్తుంది. -లేతగులాబిరంగు దుస్తులను అలంకరించుకొని. అన్నట్లు, క్రిందటి సూపరింటెండెంటుకు వీడ్కోలువిందు చేసిన సందర్భంలో ఆ దుస్తులు కుట్టించుకొన్నదట! ఆమె చెప్పింది! మేట్రన్లు అందరూ జుట్టుకు రంగు వేస్తారెందుకో? చిరకాలంనుంచి ఈ సమస్య నన్ను ఆలోచనలలో ముంచి వేస్తోంది...! ఎప్పుడో ఒకరోజున నేను కూడా వెళ్లి నాజుట్టుకు ఎర్రటి రంగు పులిమేస్తాను... అదే ఒక రకమైన విముక్తి!!

1942 ఆగష్టు 29

నిన్న రాత్రికూడా ఉక్క మమ్మల్ని ఉక్కిరిబిక్కిరిచేసింది. గది అంతా వెచ్చగా మారి మమ్మల్ని కావువేసేసింది. దోమలు గదినిండా ఆవరించాయి. అనిశ్శబ్ద నిశీధిలో వాటి సంగీతాలు నాకు దుర్భరమై పోయాయి. రాత్రి అంతా పక్కలమీద దొర్లుతూనే వున్నాము. చివరకు దోమలబాధ కొంత తగ్గి, పరిస్థితి కొంచెం చక్కబడుతూ వుండగా ఇంతలో 4-30 గంటలైపోయింది. వెంటనే 'బిగిల్' వినపడ్డది. దానితో నిద్ర ఆశలు శలవు పుచ్చుకొన్నాయి.

గదులన్నిటికి బంధముక్తి అయిన మరుక్షణం నుంచి ధ్వనికర్రి మేణా హెచ్చడం ప్రారంభిస్తుంది ఒకగంటదాటే సరికి-తను అనుకొనేది తనకే వినపడనంతగా గొడవపెరిగి పోతుంది. ఎంత బధకంగా వున్నప్పటికి ఆసమయంలో పక్కమీద పడుకొని వుండడం అసాధ్యం. ఆతరువాత 8 గంటలకల్లా జైలుదొడ్డిలో పరిస్థితులు కొంచెం స్థిమితబడతాయి; కాని తిరిగి పడుకొనడానికి అది అసమయం. అందుచేత మధ్యాహ్నం నిదురించవలెనని ప్రతివారు ఆశపడతారు.

కాని మధ్యాహ్నం సమీపిస్తున్నట్లుగానే ఈగలు గూడా హెచ్చిపోతాయి. వెలుపల ఎండ, లోపల వడగాలి, అటుయిటూచిన్న ఈగలు గుంపులు తయారై మనస్సు చీకాకెత్తి పోతుంది. ఆ ఉక్కలో ముసుగు పెట్టుకొని పడుకోవడం దుర్లభం; ముసుగులేకుండా పడుకోవడమంటే- ఈగల విజృంభణకు ఆస్కారమివ్వడమే అందుచేత విసనకర్రతో ఈగలను తోలుకొంటూ వళ్ళు చల్లబరచుకొంటూ పరుపుమీద పడుకోవడమే శరణ్యం. యింతలో కొంచెం నిద్రపట్టగానే చేతిలోని విసనకర్ర క్రింద పడిపోతోంది. ఆపళంగా ఈగలు, ద్విగుణీకృతశౌర్యంతో ముఖంమీద పరుగులు తీస్తాయి. చటుక్కున మెలకువవచ్చి ఉత్తర క్షణంలో విసనకర్ర ఆడడం ప్రారంభిస్తుంది. వేసవిలో యిది విసువు విరామములేని దినచర్య...!

1942 ఆగస్టు 30

ఈవేళ ఉదయం నిద్రలేచేసరికి నా కెంతో బడలికగా వుండి సుస్తీ చేసినట్లుగా ఐపోయింది. పరుపుమీదనుంచి లేద్దామనే బుద్ధిపుట్ట లేదు. కాని గొడవమూలాన, దొడ్డంతా చిమ్ముతూ వుండడంవల్ల రేగిన దుమ్మువల్ల పక్కమీదనుంచి లేవక తప్పినదిగాదు. 9 గంటలవేళ కొంచెం టీ, త్రాగి-పరుపుమీద కూర్చుని చదువుకొందామని పుస్తకం తెరిచాను. యింతలో పూర్ణిమ ఏదో తెల్లబోతూచూస్తూవుంటే ఆమెగది తడకవైపు నాదృష్టులు ఆకర్షింపబడ్డాయి. లేఖ! నేను విస్మయంతో చకితనైపోయాను! పూలహారాలు గంపెడు మోసుకొంటూ మేట్రీ వెనకాల నడుస్తూ దొడ్డిలోంచి లేఖ వస్తున్నది!!

ఆమె ఎందుచేత వస్తున్నదో నాకేమీ అర్థమవలేదు. నన్నుచూచి పోవడానికి వస్తున్నదేమో అనేభావం నాలో ఓసారి మెరిసింది, కాని పువ్వుల దండలు ఎందుకు? పోనీ మమ్మల్ని కారాగార విముక్తుల్ని చేయబోతూవుంటే ప్రత్యుత్థానం చెయ్యడానికి ఆమెవస్తున్నదా?... ఏమో! యింతలో లేఖ గదిలోకి వచ్చింది. తానుకూడా అరెస్టయినట్లు సగర్వంగా చెప్పింది. నాకు ఎంతసేపటికీ నమ్మకం కలగలేదు; లేఖ అరెస్టయిందా?? ఏమంటే—ఆమెయింకా చిన్నపిల్ల! రాజకీయాలను అర్థం చేసుకోగల ఈడు అయినా లేదామెకు! ఆలాగే వాళ్ళను పంటరిపాటుగా- అమాయికంగా జీవించ నీయకూడదూ!!

లేఖ-తాను ఎలా అరెస్టయినదీ - వివరంగా పూర్ణిమతో ఎంతో ఆవేశపూర్వకంగా చెబుతూవుంటే - ఆశ్చర్యంగా వింటూనేను అచేతననై పోయాను, ఒక్కమాటైనా నోటరాక—ఆలానెనిలబడిపోయాను; లేఖ గత పద్ధెనిమిది సంవత్సరాల జీవిత ఘట్టాలను మనోఫలకంమీద దర్శిస్తూ...!

జూహూ సైకత స్థలాలలో బంతిలా దొర్లుతూవుండే లేఖ బాల్యఘట్టం మొట్టమొదలుగా తలపుకువచ్చింది. ఆతరువాత తప్పటడుగులు వేస్తూ వచ్చిరాని మాటలు అంటూ వున్ననాటిలేఖ, ఆవెనుక 'మాంటెస్సోరీ' విద్యాలయంలో ఆడుతూవున్న నాటిలేఖ నాకు గోచరించింది. అబ్బ! ఆపెద్ద జబ్బు-అప్పుడు అదృష్ట వశాన దానినుండి ఆమె బయటపడడం కేవలం పునర్జన్మనంది మళ్లీ ప్రజలలోకి రావడమే-జ్ఞప్తికి వచ్చింది. 1932 లో నేను, రంజిత్ ప్రప్రథమంగా అరెస్టయినప్పుడు రైల్వేస్టేషనులో-పూనా స్కూలుకు ఒక్కతే ప్రయాణమై వెడుతూవుండడము స్ఫురించింది. విప్పారిన విశాల నేత్రాలనుండి బాష్పాలు రాలుతూవుంటే-పెద్ద త్రివర్ణ పతాకాన్ని చేతపట్టుకొని-ఎనిమిదేళ్ళవయస్సులో లేఖ కిమ్మనకుండా అక్కడ కూర్చుని వున్నప్పుడు "అంత పెద్దజెండాను నువ్వు మోయలేవమ్మా—! నీకెందుకది! యిలా యిచ్చివెయ్యి" అని నేనంటే-"పోలీసు వాళ్ళను భయపెట్టడానికి అమ్మా..."అని లేఖ ప్రత్యుత్తరమిచ్చింది...! అబ్బ! ఎంత సంభ్రమ పూరితమైన ఘట్టమది...!

ఆతరువాత మరొక మధురఘట్టం:

అన్ని అందాలు పుణికి పుచ్చుకొన్నట్లుగా-చక్కని స్వెట్టర్ తొడుక్కొని చిన్నిజెంపర్లుధరించి—ముద్దులు మూటకడుతూ రాజకోట లోని 'స్వాతీ విద్యాలయం' నుండి అప్పుడే వచ్చి—ఆ మెరిసిపోతూ వున్న కళ్ళల్లో ఆవేశం తొణికిసలాడుతూ వుండగా లేఖ అన్నది. "అమ్మా! ఇకనుండి నేను "కాక్-టైల్" ఆట నేర్చుకోవాలట! అది బాగా వుంటుందిగాదమ్మా!"

ఆ వెనుక "ఈదటం నేర్పబడి"లో లేఖ-తదుపరి కొంచెం ఎదిగిన లేఖ—నవ్వుతూ కలకలలాడుతూవుండేది. పిమ్మట వయసు వచ్చిన లేఖ-ఒక క్రొత్త ఆశయాన్ని జీవితంలో మననంచేస్తూ. తరువాత పదునెనిమిదవ జన్మదినోత్సవంనాటి లేఖ-ప్రతిక్షణంలోను నవ్యత్వాన్ని ఆస్వాదిస్తూ ఎంతో సంతోషంగా ఉత్సాహంగా వుండేది.

చివరకు ఆ కడాపటి ఘట్టం: నేను అరెస్టయిననాటి రాత్రి ఆనందభవనంలో మెట్లమీద నిలబడి నాకు వీడ్కోలు చెబుతూవుండిన లేఖ—స్వాతంత్ర్య పరిపూరితమై, స్థిరాభిప్రాయమనస్కురాలై ఒక నవ్యాశయం నేత్రాలలో ప్రతిఫలిస్తూవుండే నవోఢ లేఖ—ఆమె యువతి...!

ఇప్పుడు ఆమె ఈజైలులోవున్నది. ఆడవాళ్ళకు ఈడు ఎంతలో వచ్చేస్తుంది! బహుశః ఆమెకు ఇది అవశ్యవరణీయం కాబోలు.

అంతట - ఆనందభవనంలో ఒంటరిగావున్న తార, రీటాలు—సి. ఐ. డి. ల తోటి, పోలీసులతోటి చుట్టుముట్టబడివున్న ఆభవనం—తలుచుకొంటే నాహృదయం తరుగుకొనిపోయింది.

లేఖ అరెస్టు కథ అంతా మామూలు పరిహాసనమే. పోలీసులు, సాయుధ భటులు సి. ఐ. డి లు—మొదలైన యథాపూర్వకతతంగమంతా—నిన్న సాయంత్రం సుమారు 9 గంటలకు ఆనందభవనానికి వెళ్లింది: ఆ సమయానికి పిల్లలంతా స్నేహితులతో కలిసి 'రామబాగ్' లో జరుగుతున్న ఒక విందుకు వెళ్లివున్నారు ఇన్స్పెక్టరు లేఖ ఎక్కడున్నదని అడిగాడు. ఆమె బయటకు వెళ్లివున్నదని సమాధానం చెప్పారు. వారు కొంతసేపటి వరకు వేచివున్నారు. ఈలోగా ఆమె గదిని సోదాకూడ చేశారు. ఇదంతా ముగిసినప్పటికి నాలేఖ ఇంటికి తిరిగి రాలేదు; అందుచేత వారు వెళ్ళి పోయారు.—ఈ ఉదయం 9 గంటలకు ఆమె అరెస్టు జరిగింది.

ఆసమయంలో లేఖ ఒక తమాషా చేసినట్లు చెప్పింది: లోలోపల మనస్సు గుబులు గుబులు మంటున్నా బయటకు ఏమీ చలించనిదానివలె కనపడాలని నిశ్చయించుకొన్నదట! భోజనానికి కూర్చుని కొంచెం ఆలస్యం చేయాలనే తలంపుతో మరికొంత ఎక్కువగానే తిన్నదట! పోలీసు వాళ్ళను బయట కొంతసేపు నిలబెట్టాలని,—ఈఉదంతానికి తానేమీ ప్రత్యేకప్రాధాన్యత నీయటంలేనట్లుగా వారికి సూచించాలని అలా ప్రవర్తించినదట! ఇంతకీ యిదంతా మామగారిని (జవహర్లాల్ నెహ్రూను) అనుకరించాలని ఓచిన్న ప్రయత్నం...!

1942 ఆగష్టు 31

లేఖ ఓ వార్త పట్టుకొచ్చింది, టింగిల్, (మాపిల్లలు ఆడుకొనే కుక్కపిల్ల) ఏదో అపరిమితంగా బాధపడుతున్నదని...! నేను కోరినమీదట సూపరింటెండెంటు, మా ఇంటికి ఒక కబురు పంపించాడు—ఆచిన్న జంతువుకు రోగనివృత్తిచేయడం అసాధ్యం– అయితేదానిబాధనుండి దానికి విముక్తి చేకూర్చుమని–రాత్రి అంతా ఆకుక్కపిల్ల నాకలల్లోనేవుంది, ఏదో విపృతంగాబాధ పడుతూవున్నట్లు కొంచెం కనిపెట్టుకొని చూచేవారైనా దగ్గర లేనట్లూను.

సూపరింటెండెంటు మాయింటికి తిరిగి 'టెలిఫోన్' చేసి, తారతో మాట్లాడానని చెప్పాడు. వైద్యుడు వచ్చి కుక్కకు ఏదోమందు వేశాడట, కొంతసేపటికి దానికి బాధా శమనమైనదట. దానిని కాపాడడానికి వైద్యుడు సాయశక్తులా శ్రమిస్తున్నాడట.

లేఖకు ఈరోజున కొంచెం జలుబుచేసింది. అది శ్రుతిమించి పోకుండా వుంటే మంచిది. జబ్బుచేసి మంచంపట్టడానికి జైళ్ళు అనుకూల స్థలాలు కావు.

లాహోర్‌లో 'జిజ్జాభాయ్' (శ్రీమతిరామేశ్వరినెహ్రూ) అరష్టయినదని విని–మేము చాలా కలత పడ్డాము.

1942 సెప్టెంబరు 1

ఈవేళనుంచి మాగడియారాలన్నీ ఒకగంట ముందుకు గంతువేసి నడువడం మొదలుపెట్టాయి ఈలా గడియారాన్ని గంటముందుకు త్రిప్పి వేయడం మాకు చాలా చిక్కు తెచ్చిపెట్టింది. ఏమంటే? గదులన్నిటి బీగాలు బిగించడం సాధారణంగా సాయంకాలం 6 గంటలకు జరుగుతుంది కాని ఈ 'గంటగంతు' వల్ల ఈనాటినుండి సాయంకాలం '5 గంటలకే' తలుపులు బంధించ బడతాయన్నమాట! అందువల్ల ఒకగంట స్వేచ్ఛను మేము కోల్పోవలసి వస్తున్నది. అందులోనూ చల్లని సాయంసమయాన..!

నిన్నరాత్రి గాలి కొంచెం ధారాళంగా వచ్చింది; అందుచేత దోమలు మమ్మల్ని ప్రశాంతంగా వదలిపెట్టాయి. కొన్నినాళ్ళుగా మాకు ఒకింత విశ్రాంతిగల రేయి అది ఒక్కటే...!

మేమున్న దొడ్డికి సాధారణ ఖైదీలున్న దొడ్డికి మధ్యగల తడకల్ని మూసివేశారు. ఏమంటే? మేము చాలా ప్రమాదకరమైనవాళ్ళం!! అలవాటుగా నేరాలుచేస్తూవుండే ఆఖైదీలు మావల్ల పాడైపోతారు!! మావల్ల వారిమనస్సులు మాలిన్యం కాకుండా వుండాలంటే మాసాంగత్యం వారికి లేకుండా చెయ్యడమే ఉత్తమ తరుణోపాయం...!!!

లేఖ—నేను కలిసి 'బెర్నార్డ్-షా' గ్రంథాన్ని కొంతసేపు చదువుకొని ఆనందించాం. కొంతవడి వర్షంకూడా వచ్చింది. వాతావరణం పరిశుభ్రంగాను, చల్లగాను వుండి మాకు హాయినిచ్చింది. 'బెర్నార్డ్-షా' నాటకాన్ని పూర్తిచేసి-మేము 'థామస్ బ్రౌన్' చే రచింపబడిన "డ్రాయింగ్ రూమ్" అనే ఒక బృహత్ నాటికను చదవడం ఆరంభించాము. ఇంతలో గదులకు 'బీగాల బిగింపు' అయిపోయింది. ఆ నాటికలో ఒక సంసారం - మాసంసారం వంటిది మాత్రం గాదు - వర్ణితమైనది. అందులో అడుగడుగునా హాస్యం చిప్పిలింది. మేము ఆ నవ్వు తాలతోనే ఎంతో ఆనందించాము.

1942 సెప్టెంబరు 2

రాత్రి చల్లగానేవున్నది. ఈఉదయం వానకురిసింది, కాని అది ఒక జడిగావచ్చి వెళ్ళిపోయింది. ఇప్పుడు చాలా ఉక్కగావుంది; మరి, ఈరోజంతాకూడా ఈలా నేవుండేటట్లు కనపడుతోంది...!

మా పెంపుడు కుక్క 'టాంగిల్' మరణించింది! ఈవార్త ఇప్పుడే చేరింది. నిన్నరాత్రి అమితమైన బాధతో కుక్క వేదనపడ్డది; ఆబాధ నుండి దానికి విముక్తి కలిగించటంకోసం ఒక 'ఇంజక్షన్' ఇచ్చారు; దానితో దానికి శాశ్వతంగా విముక్తిలభించింది! పాపం! మమ్మల్ని ఎంతో విశ్వాసంతో ప్రేమించింది అది...!!

194[illegible] సెప్టెంబరు 4 ——————————

చేతనా చేతన సమర్థుడగు ఈశ్వరుని లీలలు— జైలు అధికారుల విధానాలు అత్యంత నిగూఢములైనవి!

ప్రస్తుతం మా దినబత్తెముకు తొమ్మిది అణాలు అనుగ్రహింపబడుతున్నది. నేను జైలుకు వచ్చిన మొదటివారం-ఈక్రొత్తనిబంధనలు అమలులోనికి రాకపూర్వం పన్నెండణాలు ఇస్తూవుండేవారు "తగ్గింపబడిన మూడణాలు నాఖాతాను నిల్వగా వుంటున్నదా? వుంటున్నట్లయితే ఆడబ్బుతో వారానికి ఒకసారి పండ్లు సప్లయిచేస్తారా?" అని జైలు అధికార్లను అడిగాను.

"ఓ! నిరభ్యంతరంగా...!" అని ప్రత్యుత్తరం వచ్చింది! "ఆహా! ఎంత ఉపకారబుద్ధి! ఎంతదయ!!" అని నాలోనేను ఆశ్చర్యపోయాను, అడగగానే వచ్చిన ఆసుముఖమైన ప్రత్యుత్తరానికి...! వీరి మంచితనం నాకు ఆవంతైనా తెలియకపోయిందే"! అనుకొంటూ తెల్లబోయాను.

మొదటివారం కొన్నిపళ్ళు అందినవి. ఆతరువాత మరిరాలేదు. చీట్లువ్రాశాను, కబుర్లు పంపాను. కాని ప్రయోజనంమాత్రం శూన్యం. శ్రమఅంతా ఏదో అందరానివానికి మొక్కుకున్నట్లే అయిపోయింది.

మాకీయవలసిన పైకం మాత్రం పేరుకొనిపోతూవుంటుంది కాని పండ్లు మాత్రం మాకు చేరవు. ఈఉదంతంతో 'ఓర్పు' అంటే ఏమిటో నాకు బాగా బోధపడింది!

నేనిక్కడకు వచ్చినప్పటినుండి-కలహాకంఠిలా-నేను ప్రతి నిత్యమూ కలహానికి కాలుదువ్వుతున్నట్లుగా కనబడుతోంది. వెనుక-జైలు అధికార్లను యింతగా ఎన్నడూ నేను వేపుకుతినలేదు. కాని ఈసారి పరిస్థితులన్నీ దుస్సహంగావున్నాయి. పళ్ళకోసం నేను కబురుచేస్తే-అవి వచ్చేటప్పటికి పది, పన్నెండు రోజులు పడుతుంది. చివరకు ఆరు అరటిపళ్ళు, బాగా

నలిగిపోయినవి, నాచేతిలో పెడతారు. సహజంగా ఆ పాడైపోయిన పండ్లను వెంటనే తిప్పి పంపివేస్తాను. మరునాడు ఉదయం ఆఫీసునుండి ఓ చీటి వస్తుంది: "ఆపళ్ళకు డబ్బు ఎవరిచ్చుకొంటారు?" అని. "ఎవరేమిటి? జైలే యిచ్చుకోవాలి!" అని నేను సమాధాన మిస్తాను.

జైలు ఆఫీసునుండి నాకు చీట్లు—నావద్దనుండి పండ్లకోసం వారికి విన్నపాలు-అగణితంగా నడుస్తూవుంటాయి - ఈలోపుగా - నా తొమ్మిది అణాల బత్తెంను పోను మిగిలిన శేషము నాకాతాలో పేరుకొనిపోతూవుంటుంది. నాతాలూకు సుమారు రెండురూపాయలు యింకా నిలవవున్నప్పటికిని-నాకు అసలు పండ్లే చేరటంలేదని నేను, గట్టిగా చెబితే-'కంట్రాక్టరుకు మార్కెట్టులో అసలుపండ్లే దొరకటం లేదని నాకు సమాధానం వస్తూవుంటుంది. ఆపళంగా-ఒళ్ళుమండి-'కంట్రాక్టరు ఒట్టిదగా కోరు పీనుగు ఐనట్లయితే- అతని మూలాన నేను ఇలా అవస్థ పడడంలో అర్థమూలేదు. అవసరమూలేదు' అని సూపరింటెండెంటుకు వ్రాస్తూవుంటాను. నాకు కావలసినపండ్లు రాకపోతే-ఉన్నతాధికారికి సాధారణంగా ఓపామూలు ఫిర్యాదుచేసుకోవడంలో తప్పులేదు. అంతట ఏమి జరుగుతూవుంటుంది? జైలు పావురాయి గూళ్ళన్నిటిలోను పెద్దగలభా రేగుతుంది. ఫలితంగా రెండు చక్కని కాశ్మీర్ ఆపిల్ పళ్లు నావద్ద వచ్చివాలుతూ వుంటాయి! ఆపళ్ళు ఎంతమనోహరంగా వుంటాయో! వాటికోసం జరిగిన గ్రంథంకూడా అంతసరదానే వుంటూవుంటుంది!

నిజానికి నాకు పళ్ళువున్నా, లేకపోయినా-పళ్ళేకాదు-మరేమిలేకపోయినాసరే-నేను అంతగా లక్ష్యంచెయ్యను. కాని-నేను-నాదినబత్తెం కంటె తక్కువతింటూ వున్నప్పుడు-అందుమూలంగా వచ్చేఫలితం జైలు ఎందుకుపొందాలి? యిందులో ఆవంతైనా న్యాయంలేదు.-

1942 సెప్టెంబరు 5

అమితమైన ఆగ్రహంతో ఈవేళ నిద్రనుండి లేచాను. నిన్న సాయంకాలంనుండి-రాత్రి తెల్లవార్లు ఎడతెరపిలేకుండా వర్షం కురుస్తూనే వుంది. మేమున్నశాల యావత్తూ నీటిమయమైపోయింది. కూర్చొనడానికైనా వలసినంత పొడిస్థలం అందులో లేదు. రాత్రి నాపరుపులో కొంత

భాగం తడిసిపోయింది; లేఖ పూర్తిగా నానిపోయింది. ఏదిమాత్రామన్నా మతిపోయి, నవనాళ్ళు కుంగిపోతున్నాయి. కట్టెలు తడిసి ముద్దలై పోయాయి. వాటిని అంటించి నిప్పుచేయడం మాతరమైందిగాదు. అప్పటికి 9 గంటలైనప్పటికి పాలురాలేదు. ఈవాన వెలిసి తెరిపి యిస్తేనేగాని—రేషన్లుకూడా రావుకాబోలు! ఒక్కనాడు అవిరామంగా వర్షం కురిసినంత మాత్రాన—జైలు నిర్వహణయంత్రం అందులోను సెంట్రల్ జైలు నడక యిలా తల్లకిందులైపోతే—యిక శత్రు దండయాత్రకనక ప్రాప్తమయ్యే కల్పంలో అసలు ఏమైపోతుందో-నేను ఊహించుకోలేకపోయాను. బర్మాలో-జైళ్ళనన్నిటినీ తెరిచి-హడావిడిగా బీదలను, పిచ్చివాళ్ళను కూడా వదిలిపెట్టివేసినప్పుడు-ఆనాడచట ఏమిజరిగివున్నదో ఊహించుకోవడం అంతకష్టమైన పనికాదు....!

పూర్ణిమకుంపటి అంటించాలని తాపత్రయపడుతోంది. వంట పొయ్యిలో మిగిలిన బొగ్గులను కుంపటిలోవేసి నిప్పుచేయాలని ఆమె తంటాలు పడుతున్నది. ఆమెకుతోడుగా 'భగవాన్‌దాయ్'-దాసీమనిషి—కూడా విసనకర్ర పుచ్చుకొని విసరనారంభించింది. ఒకరితరువాత మరి ఒకరుగా యిద్దరున్ను రెక్కల్లో శక్తివున్నంతవరకు విసిరివిసిరి, వేసారి పోయారు. కాని కుంపటిలోంచి పొగవస్తున్నదిగాని మంట అనేది కంటికి కనిపించటంలేదు. పొగతో మాగదిఅంతా నిండిపోయి కళ్లుమండటం తప్ప కుంపటి మాత్రం అంటుకోలేదు.

గం॥ 9-20 లకు పాలువచ్చాయి. అప్పటికీ యింకా రేషన్‌లురాలేదు. ఒక్కటొక్కటి చొప్పున చివరకు అపరాహ్ణం తిరిగేసరికి అన్నీ చేరుకొన్నాయి. జైలులో మితిమీరిన ఆందోళన, అల్లరి బయలుదేరింది. మేట్రన్ వారాంతపు శలవమీద వెళ్ళివుండడం ఈ అల్లరికి మరికొంత కారణమైంది.

1942 సెప్టెంబరు 6 ________________

నిన్నరాత్రి అంతా ధారాపాతంగా వర్షంకురిసి, తెల్లవారి ఝామువేళకు కొంత తగ్గింది. యిప్పుడు బాగాతెరిపి యిచ్చింది.

ఈ మధ్య పాలు ఎప్పుడూ ఆలస్యంగా రావడమే...ఎప్పుడో

పొద్దెక్కి—తొమ్మిది, పది గంటల మధ్య పాలు వస్తూవుండటంవల్ల వాటి కోసం ఎదురుచూస్తూ ప్రాణం ఉగ్గబెట్టుకొని కూర్చోవలసివస్తున్నది. రేషన్ పదార్థాలు 10-30 దాటితేనేగానిరావు. కూరలు 11 గంటలకు, రొట్టె సాయంకాలం 4 గంటలకు మాకు చేరుతున్నాయి. యిక సాయంకాలం పాలు—మేము అదృష్టవంతులమైతే - గదులకు తాళాలు బిగించే సమయంలో వస్తూవుంటాయి.

ప్రతీదీ-జైల్లో అపసవ్యంగాను, అసమయంగాను జరిగిపోతున్నాయి. దీనికి ఎవరూ కారకులని చెప్పలేము. నియమబద్ధంగా పనులు చేసుకొంటూ పోవడమనేది నశించింది. అనియమానికే ఎక్కువ అలవాటైపోయిన ఆ జైలు వాతావరణంలో రోజులను గడుపుకొనవలసివస్తున్నది. ఆలాగే దినాలు దొర్లిపోతున్నాయి.

మాకిచ్చే రేషన్ పదార్థాలు నానాటికి అసహ్యంగా తయారవుతున్నాయి. వాటిలో కొన్ని ఉపయోగించుకొనడానికే పనికిరానివి. బంగాళా దుంపలను సప్లయి చేయడం మానివేశారు. ఎందుచేతనంటే—బజారులో వాటి ధర చాలా హెచ్చుగావుండడము—దానిపై కంట్రాక్టరు వేసే మూల్యం మరీ ఎక్కువగావుండడము—వాటిని కొనడానికి మాకిచ్చే బత్యపు డబ్బులు చాలకపోవడము—కారణాలుగా చెప్పబడుతున్నాయి.— జైలు ఆవరణలోని తోటలో కావలసినన్ని కూరలు కాస్తున్నవి; అయినప్పటికీ మాకిచ్చేది మాత్రం బజారునుంచి కొనితెచ్చినవే. జైల్లోపండే కూరలన్నీ జైలు ఉన్నతాధికారులకు ముందుగా వెళ్ళిపోతాయి. అక్కడ నుంచి తరగతులవారీగా అధికారులకు, వారి ఆశ్రితులకు అవి భుక్తం ఐపోతూవుంటాయి. చివరకు 'రాజకీయ ఖైదీలకు' యివ్వవలసివచ్చే సరికి ఏమీ మిగలవు.

నేరస్థులకు యివ్వబడే 'వండిన అన్నం' చూడడానికి తినడానికి కూడా ఘోరంగావుంటుంది. ఆలాటివండిన 'ఆహారాన్ని' నేను వెనుక చాలాసారులు తిన్నాను, కాని—యింతరోత పుట్టించే పదార్థాన్ని ఎన్నడూ నేను చూచివుండలేదు. ఆహారవిషయాలలో అభివృద్ధిచూపడానికి అవకాశాలు ఉన్నప్పటికిని అవి ఆచరించబడవు.

పప్పుపులుసు ఒకటి పోస్తూవుంటారు. అది ఏదోబురదనీటిలా— ఏవోకొన్ని ఎఱ్ఱని మిరపకాయ ముక్కలు పైన తేలుతూ—అసహ్యంగా వుంటుంది. యిక కూరచూడవస్తే — అందులో ఏమీ మార్పువుండదు. అసలు ఆకూరలను ముందుగా కడగకుండానే వండుతారు కాబోలు, అలావుంటాయి. పోనీ కూరలవైపు పరీక్షగా చూడడంకూడా భయం! తీరాచూస్తే లోపల యింకాఏమేమి కనపడతాయో అనిపిస్తుంది. యింతకీ ఆయిచ్చేకూర అయినా రవంతవుంటుంది. పోతే—రొట్టెలవిషయం బూజు పట్టి ముక్కవాసన కొడుతూవుంటాయి అవి.

జైల్లోని పురుషుల భాగంలో వంటలు జరుగుతాయి. అక్కడనుంచి పెద్దపెద్ద బొక్కెనలతో అన్నం స్త్రీల వాటాలోకి పంపబడుతూవుంటుంది. ఆలా అక్కడనుంచి యిక్కడకు తీసుకొనిరావడంలో మధ్య కొంతభాగం ప్రతిదినమూ మాయమైపోతూవుంటుంది. ఫలితంగా కొంతమంది స్త్రీలకు-వారికి రావలసినదానికంటె తక్కువ అయిపోతూవుంటుంది. అందువల్ల తరుచుగా పెద్దగోల బయలుదేరుతూవుంటుంది.

అధికారులలో నాకు గౌరవం నశించిపోతోంది.

కొన్నాళ్ళ క్రిందట—"నాకు రేషన్ ప్రకారం యిచ్చే 'టీ' కి బదులుగా 'కాఫీ' యిస్తారా?" అని అధికారులను అడిగాను. ఆమాట ఉచ్చరించడానికే వీలులేదన్నారు. జైలు 'మేన్యుఅల్' లో 'టీ' పేర్కొనబడినదట కాని, 'కాఫీ' పేరు ఉదహరింపబడలేదట! దీనికి ప్రభుత్వానుజ్ఞ అవసరం కనుక—'అది తెచ్చుకొనవచ్చునేమో ప్రయత్నిస్తా'నని సూపరింటెండెంటు సమాధానం పంపాడు. మూడువారాలైన తరువాత—"'టీ' రేషన్‌ను నేను వదులుకొన్నట్లయితే—ఒక డబ్బా కాఫీగుండ కొనుక్కోవచ్చు'నని నాకు తెలియజేశారు. అంతట ఒక అరపౌను కాఫీ పొడి కోసం నేను కబురుచేశాను. దానికి కంట్రాక్టరు రు 1-4-0 పుచ్చుకొన్నాడు. కాని బజారులో దాని వెల అ. 14 లు మాత్రమే వుంటుంది.

నాకిచ్చే దినబత్తెము 9 అణాలు—అంటే—నేను రెండురోజుల బత్తెమును,-పైగా రెండణాలను—కాఫీకోసం చెల్లించాలన్నమాట అయినా ఈఅరపౌను కాఫీపొడి నాకు పదిహేను రోజులకు మాత్రమే సరిపోతుంది. కాగా ప్రతిపదిహేను రోజులకు రెండేసి రోజుల చొప్పున నేను రేషన్లను

పుచ్చుకోకుండా వుండాలన్న మాట, ఈ కాఫీకోసం...! అయితే కొన్ని రోజులు పస్తులుండడంవల్ల నా ఆరోగ్యం బాగుపడుతుంది; సందేహంలేదు. అందుచేత-ఈపాడుభోజనం కంటె కాఫీనే నేను తెప్పించుకోదలచాను. అందువల్ల రెండువిధాల ప్రయోజనం సిద్ధిస్తున్నది, చెడు ఆహారం తప్పడము అందుమూలంగా ఆరోగ్యం బాగుపడడమూను.

యింతకీ-జైలులోని అసందర్భపు నిబంధనలను చూస్తూవుంటే నాకు ఒళ్ళుమండుతూవుంటుంది అప్పుడప్పుడు... కాని...

1942 సెప్టెంబరు 7

మళ్లీ సోమవారం వచ్చింది! 'పేరెడ్' జరిగే రోజు త్వరత్వరగా వచ్చేస్తూవున్నట్లు వుంటుంది. కాని కేలెండరుకేసి చూస్తేమాత్రం ఇన్నాళ్ళుగడిచి ముందుకు పోయామని అనిపించదు.—

ఈవేళ-సాయంత్రం 'బీగాల బిగింత'కు ముందు-నాతోకూడా దొడ్డిలో పచారులుచేస్తూ మేట్రిన్-ఒక రష్యన్ గెరిల్లా దళానికి చెందిన ఒకానొక రష్యన్ యువతి ఆచరించిన సాహసకృత్యాలను, వీరోచిత కార్యాలను వర్ణిస్తూ ఒక ఉదంతం చెప్పింది. టెలిగ్రాఫ్ తీగలను తెంచడంలోను, రైల్వే పట్టాలను పెరికివేయడంలోను, స్టేషన్లను తగలబెట్టడంలోను ఆరష్యన్ యువతి అవలంబించిన విధానాలు, మేట్రిన్‌కు బాగా నచ్చి, సంస్తుతి పాత్రములయ్యాయి.

చివరకు నేను-మెల్లిగానే-యిలా అనకుండావుండలేకపోయాను: "జానకిమీద ఆరోపింపబడిన అంశాలు వీటిలో కొన్నివున్నాయి. ఈ దేశంలోవున్న పరాయి ప్రభుత్వపు భాషలో ఆపనులన్నీ 'బందిపోట్లు, అల్లరులు, దారుణాలు'గా పేర్కొనబడతాయిగాని-'శౌర్యసాహసాలు'గా చెల్లుబాటుగావు...సరియైన ఋజువు లేకపోయినప్పటికి మనకు పదేండ్ల ఖైదు శిక్ష విధింపబడుతుంది...!"

మాసంభాషణ-నేనీ మాటలను అన్నతరువాత అంతమైపోవడం—సహజం—!

1942 సెప్టెంబరు 8

నిన్నరాత్రి-పైకప్పునుంచి నామీద ఇసుక, దుమ్ము రాలుతూ వుండినందున నాకు సరిగా నిద్రపట్టలేదు. ఘడియఘడియకు లేస్తూవుండడము, పక్క దులుపుకొంటూ వుండడముతో సరిపోయింది. సుమారు గం 2-30 లకు లేఖ ఓవెర్రికేకవేసి పరుపుమీదనుంచి ఎగిరి గంతువేసింది. ఒక పెద్దగబ్బిలం పైకప్పునుంచి సరిగ్గా ఆమెవక్షం మీద పడింది. పక్క మీదనుంచి ఆగబ్బిలాన్ని మేము తీసిపారవేశాము. కాని-అది గదిలో గంటల తరబడిగా గిరగిరా చక్రాలు తిరుగుతూనేవుంది. ఏమైనా ఆతరువాత పడుకొని నిద్రపోవడానికి మాకు చాలా భయంవేసింది. ఇక జైలుజీవితంలో విభ్రాంతులు, విశేషాలువుండవని ఎవరన గలుగుతారు మరి...?

1942 సెప్టెంబరు 10

పువ్వులగుత్తిని ఎవరో మాకు పంపించారు. ఈయమలోకంవంటి స్థలంలోకూడా-పువ్వులు ఎంత చైతన్యం కల్పించగలుగుతాయి! ఆశ్చర్యం కలుగుతుంది!!

1942 సెప్టెంబరు 11

నిన్న-గదులకు తాళాలువేసిన పిమ్మట ఒకఅరగంట అయిన తరువాత-వెలుపలి గుమ్మం వద్ద విపరీతంగా తలుపు చప్పుడు వినిపించింది. వెంటనే-మేట్రిన్ "శ్రీమతి యిందిర వచ్చింది." అని ఆవేశంతో చెబుతూ ఒగుర్చుకుంటూ లోనికి వచ్చింది. ఒక్కనిమిషానికి యిందు, మరి ఐదుగురు మహిళామణులు లోపల ప్రవేశించారు. ఆ ఐదుగురు-రామ్‌కాళీదేవి, మహాదేవిఢాబ్, లక్ష్మీబాయి బాపట్,-యిద్దరు యువతులు-విద్యావతి, గోవిందదేవిని...!

వీరందరు ఒక సభ జరుపుదామని అనుకొన్నారట! కాని ఆసభ యింకా ప్రారంభం అవడానికి ముందుగానే పోలీసులు వచ్చి, 'యిందు'ను అచటనున్న మరికొందరు స్త్రీలను అరెస్టు చేయడానికి ప్రయత్నించారట! అందువల్ల సభకోసం సమకూడిన ప్రజలకు, పోలీసులకు మధ్య కొంత

ఘర్షణ జరిగినదట! ఆసందడిలో 'యిందు'ను వెలుపలికి తోసివేశారు. ఆమె ఒళ్లంతా కమిలిపోయింది; బట్టలు చినిగిపోయాయి. చివరకు వీరం దర్శి ఇచ్చటికి తీసుకువచ్చారు. ఫెరోజ్ కూడా ఆనాడే అరెస్టు అయినాడు.

మాశాలలో పెద్ద హడావిడి బయలుదేరింది. 'యిందు'ను మావద్ద మిగిలినవారు ముఖాముఖిగావున్న శాలలోను వుంచారు. ఆవేశ సంభ్రియా లతో వారు చాలాసేపు మాట్లాడుకొన్నారు; ఈలోగా మేమంతా ఓచోట చేరుకొన్నాము.

'అన్నయ్య' నుగురించి యిందుకుకూడా ఎట్టి వార్తా తెలియదు; అది నాకు చాలా వ్యాసులం కలిగించింది. 'బాపు'ను గురించి ఆమెకు తెలిసినకొద్ది వివరాలుకూడా—అంత ఉత్సాహకరంగా లేవు.

రంజిత్‌కు చాలా జబ్బుగావున్నది. అందుచేత అనుకొన్నట్లుగా బొంబాయి విడిచిపెట్టడానికి వీలులేకపోయింది. అలహాబాద్‌కు రావడా నికి ముందుగా—'ఖాలీ'లో పది రోజులువుండడానికి అతడు నిశ్చయించు కొన్నాడు. రంజిత్‌ను గురించి నాకు చాలా దిగులుగావుంది; అతనికి ఈసమయంలో ఎంతో జాగ్రత్త అయిన సంరక్షణ కావాలి మరి...!

1942 సెప్టెంబరు 12 ——————————

ఆవృద్ధ మహారాష్ట్రి మహిళామణితో మాకందరకు పెద్ద పేచీయే వచ్చేటట్టున్నది. భిన్నభావాలు, అప్రియవాతావరణము మామధ్య ఉత్ప న్నంకాకుండా వుండవలెనని నేను గాఢంగా వాంఛిస్తున్నాను. 1932 సంవ త్సరానికి పూర్వంనుండి ఆమెను నేనెరుగుదును. నావిచారణ ముగియగానే నన్ను లక్నోకు తీసుకొనిపోయారు; ఆమెను ఫతేగర్హ్‌కు మార్చివేశారు. కాని ఈపర్యాయం — యిక్కడున్నంతకాలమూ — ఆమెతోనే ఎలాగో అలాగు కాలక్షేపం చేయకతప్పనట్లు కనిపిస్తున్నది. ఆమె వాదస్తాలతో మేము వేగిపోకుండా భగవంతుడు కరుణించాలని నేను కోరుకొంటున్నాను.

ఉదయము, సాయంకాలము—రెండు పూటలా రెండు గంటలసేపు ఆమె భగవద్గీతపారాయణచేస్తుంది. గాద్గదిక స్వరంతో ఆమె గట్టిగా చదువుతూవుంటే మనం భరించి వూరుకోవలసినదే—మిగిలిన సమయంలో ఆమె ప్రపంచాన్ని గురించి విమర్శిస్తూవుంటుంది; మహారాష్ట్రియుగంలోని ఘనతలను గురించి, మహారాష్ట్రుల శౌర్యవిజ్ఞానప్రతాపాలను గురించి, తన

పూర్వుల ప్రజ్ఞాపరిభవాలను గురించి ఆమె అస్తమానమూ చెబుతూ వుంటుంది. ఆమె వయస్సు అరవై ఏళ్ళకు పైచిలుకుగానే వుంటుంది.

1942 సెప్టెంబరు 13

ఈవేళ విపరీతంగా ఎండకాసింది; బహుశః మేము చూచిన మిక్కిలి ఎండ రోజులలో యిది ఒకటి అని చెప్పవచ్చును. తాపశమనం కోసం నేను ఈవేళ మూడు సార్లు స్నానంచేశాను; కాని ప్రయోజనం లేకపోయింది. రెండు రోజులనుంచి నాకు సరిగా అన్నహితవులేదు; ఏదో రవంత కక్కుర్తిపడటంతోనే సరిపోతోంది. ప్రతిరోజూ ఏవో మందులు మాకులు మింగలేక నానోరుపోతోంది;, ప్రాణం విసిగిపోతోంది. 'ఇందు'కు ఉష్ణం వచ్చింది. ఆమె పరిస్థితి చూడడానికి ఏమీ బాగాలేదు.

విద్యావతికి గర్భిణీ చిహ్నాలు కనపడుతున్నాయి; యిది ఈనాడు మేము కనిపెట్టగలిగాము. 'గోవింది'కి పన్నెండు ఏళ్ళే వయస్సు. వీరిద్దరిని కూడా తప్పకుండా విడిచిపెట్టాలి. గర్భిణీతో వున్న ఒక యువతిని ముక్కుపచ్చలారని పసిపిల్లను జైల్లో నిర్బంధించి వుంచడంకంటె అన్యాయమైనది వేరొకటి వుండదు; అందులోను 'ఒక సభకు హాజరైనది' అనే నామమాత్రమైన నేరానికి ఆమెను శిక్షించడం మరీ అపహాస్యకరం.

ఈప్రభుత్వానికి—ఇలాంటి పనులు చేయడానికి—ఏమి వచ్చిందో... మరి!

ఈవేళ బాలచంద్రుని దర్శనమైంది. మాశాలకప్పుకు కొంచెంపైగా—వెండి కొడవలిని వ్రేలాడవేసినట్లు నెలవంక—సన్నగా, సున్నితంగా, సుకుమారంగా, సుందరంగా చూడ ముచ్చటగావుంది.—

ఇందు లేఖ, నేను—ముగ్గురమూ కూర్చుని దైనిక కార్యక్రమాన్ని రచించాము. మధ్యాహ్నం వంట నేను చెయ్యాలి. వాళ్ళిద్దరు కలిసి సాయంకాలపు భోజనం తయారుచేస్తారు. ప్రొద్దుటపూట 'టీ' మాత్రమే తాగుతాము కనుక—చేయడానికి అంత పెద్ద పనేమీవుండదు.

క్షణంకూడా వృథా కాకుండా—చదువుకొనడానికి, ఏదో పెద్ద విధానాన్నే వాళ్ళిద్దరు తయారుచేస్తున్నారు. లేఖ ఫ్రెంచి భాషాభ్యసనానికి ఇందు సహాయపడడానికికూడా అంగీకరించింది. తన పుస్తకాలను వెంట తెచ్చుకొనడానికి లేఖ అధికారులవద్దనుంచి అనుజ్ఞపొందింది. పరీక్ష

లను పోవడానికిగాను అవిరామంగా చదువుకోనవలెనని ఆమె ఆయత్తపడు తోంది. కుర్చీలు, బల్లలు లేకుండా చదువు సాగించడం అంత సుకరం గాదు. ఆమధ్య నాకొక కుర్చీకావాలని బైట అధికారులను అడిగాను; కాని--జైలు సామానుకొట్టులో ఒక్కటికూడా లేదని వారు సమాధానం పంపించారు.—

—కుర్చీమాట దేవుడెరుగుగాని_అంతకంటె మాకు అత్యవసరంగా పెట్టె ఒకటి ముఖ్యంగా కావాలి. చీమలు పంచదారను కనపడనియ్యటం లేదు; పిల్లి పాలను దక్కనియ్యటంలేదు. మా రేషన్లను పొదుపుగా దాచు కొనడానికి ఒక గట్టిపెట్టె ముఖ్యంగా కావలసివచ్చింది.—

1942 సెప్టెంబరు 15 ————

లారెన్సు హౌస్‌మన్ విరచితమైన ఆత్మకథ—"అనపేక్షిత సంవత్స రాలు" అనే గ్రంథాన్ని చదువుతున్నాను.

తాను చదువుకొనే రోజుల్ని గురించి వర్ణిస్తూ అతడు ఇలా అన్నాడు:

"...బహిరంగపాఠశాల ద్వారా విద్యాబోధన క్రమం నేను చదువుకొనే రోజుల్లోవుండేది-ఆపద్ధతిని ప్రతిపాదించి, ఎల్లకాలమూ అట్టి విధానమేవుండాలని వాదించేవారు. ఆనాడు ఒకపద్ధతి ప్రవేశపెట్టారు. పిల్లలను బెదిరించడం, భయపెట్టడం చాలా మంచిది. అది వారిలో మంచి వర్తనను కొనితెస్తుంది. వారినడతలపై చక్కని కట్టుబాట్లను అది క్రమాను గతిని సరిదిద్దుతుంది' అంటూ వారు చెప్పేవారు. అది యథార్థమే కావ చ్చును. కాని-ఆలా బెదిరించి, భయపెట్టే వారిలో-ఆవిధానం కొనితెచ్చే మార్పులు ఏమిటి? నాదృష్టిలో అది.బలముకలవారిలో తుచ్ఛమైన ఒక అహంభావాన్ని పెంపొందిస్తుంది. దుర్బలులను హింసపెట్టే ఒక నీచమైన దుర్గుణాన్ని వారిలో పెంచి పెద్దను చేస్తుంది...

పాలితప్రజల బాగు కొరకే తాము శ్రమిస్తున్నామనే కూటనీతు లతో - వారిని కొల్లగొట్టుకొంటూ కేవలం బుకాయింపులతోను, దబా యింపులతోను, ప్రపంచంలో తోసుకొని వస్తూవుండే ఈనాటి 'సామ్రా జ్యవాద'ముకు వున్న ఆపరమపవిత్ర స్వత్వం - హక్కు మొదలైన అహం భావపు బుద్ధులకు - అంకురార్పణ - ఈనాడు బహిరంగ పాఠశాలలలో

మనం చూస్తూవున్న 'బెదిరించడం భయపెట్టడం' అనే విధానంలోనే పూర్తిగావున్నది. ఈదుర్బుద్ధులకు తల్లివేరు ఈపాఠశాలలోనే బాగా నాటబడుతున్నది..."

ఆ గ్రంథంలోనే మరియొకచోట అతడు యిలా వ్రాశాడు:

"...నావిద్యార్థిదశానుభవం—అతిత్వరలోనే నాకొక సత్యాన్ని ఆకళింపుకు తెచ్చింది. 'డెల్ఫి' పట్టణ దేవాలయంపై "ఒక మనిషిని పూర్తిగా అర్థం చేసుకోవలెనంటే—వాని హస్తాల్లో అధికారం పెట్టు" అనే ఒక గ్రీకు సామెత చెక్కబడింది. ఈప్రవచనం అక్షరాలా సత్యం! ఆచరణరూపంలోవున్న అధికార ప్రవృత్తిని—ఆ అధికారం—కొందరు అభినుతించే 'దయగల నిరంకుశత్వం' వంటి అధికారమైనా సరే—చూచినట్లయితే—దాని ఫలితమెప్పుడూ 'మానవునియొక్క ఉత్తమాధమ గుణగణాలను బహిర్గతపరచే సాధనం'గా వుంటుందని నేను ఘంటాపథంగా చెబుతాను.

ఆలా అధికారం చెలాయించేవారు, చెలాయింపబడేవారు—ఇరువురును నైతికంగా పతనం చెందకుండా వుండడం చాలా అరుదు. ఇది అనుభవపూర్వకంగా నేను చూచి గ్రహించిన సత్యం...నిర్దాక్షిణ్యము, క్రౌర్యము—మానవజాతిలో చాలా లోతుగా పాతుకొనిపోయాయి. చివరకు యోగులు, ఋషులు అనుకొనే వారికికూడా—యితరులపై స్వారీచేయగల అపరిమితాధికారాలు నిక్షిప్తమైపోయాయి."

—యిక వీటిపైన వ్యాఖ్యానం అనవసరం.

1942 సెప్టెంబరు 17 ——

నేను ఒక 'సంఘవ్యతిరేకి' నని యిప్పుడిప్పుడే ఒకనిశ్చితాభిప్రాయానికి వస్తున్నాను. నాసహచరులను చూస్తున్నకొలదీ నాకు ఏకాంతంపై దృష్టిమళ్ళిపోతూవుంది. యిక్కడికి వచ్చిన మొదటిపక్షం దినాలలో-నేను ఒంటరితనంవల్ల కొన్నిసమయాలలో బాధపడ్డాను. సహజంగా జైలుజీవితానికి అలవాటు పడలేక మరికొంత కలతపడ్డాను. బహిఃప్రపంచంలో జరుగుతూవున్న సంఘటనలను గురించి, నాబిడ్డలను గురించి ఇంకొంత వ్యథ జెందినాను. కాని ఈచీకాకులన్నీ యిప్పుడు క్రమంగా సద్దణిగాయి.

యిదివరలో నెలల తరబడిగా జైల్లో కాలం గడిపినానుగాని-ఎన్నడు సహవాసం కోసం నేను సతమతమై పోలేదు.

గత కొలదిరోజులనుంచీ చాలా గొడవగావుంది. ఎవరంతటవాళ్ళు ఏదైనా ఆలోచించుకొనేందుకు కూడా అశక్యంగావుంది. చదువుకోవడం పూర్తిగా అలవిగానిపని అయిపోయింది. అందువల్ల నాకు పిచ్చివెక్కినట్లవుతున్నది.

పైగా-యిది చాలనట్లు కొన్ని కొత్తనిబంధనలుకూడా వచ్చిపడ్డాయి. రాత్రి తెల్లవారు - ప్రతి పదిహేను నిమిషాలకు ఒకసారి— మామూలుగా జరిగేపద్ధతిలో ఖైదీల సందర్శన లెఖ్ఖపెట్టాలట. అంటే-నిద్రపట్టకుండా ఇక ధ్వని, గొడవ అస్తమానమూ వుంటుందన్నమాట!

నిజానికి జైలుఅధికారుల విధానాలు - న్యాయానికి, పరీక్షకు అతీతాలుగదా!

1942 సెప్టెంబరు 19 ————————

ఈవేళ ఉదయం 6 గంటలకు ఆనందభవనంవద్ద రంజిత్ అరెస్టు అయినాడు. అంతకిత్రం రాత్రి ఆయన బొంబాయినుంచి తిరిగి వచ్చినారు. తార, రిటా-దురదృష్టవంతురాండ్రు కనీసం ఒకవారం రోజులపాటైనా వారు తండ్రిగారితో వుంటారనుకొన్నాను. కాని ఈరోజుల్లో మానవులొకటి తలిస్తే-బ్రిటిష్ప్రభుత్వం వేరొకటి తలుస్తుంది!

ఫిరోజ్ ఒకసంవత్సరం కఠినశిక్ష, 200 రూపాయలు జరిమానా విధింపబడ్డాడు.

త్రిశంకు స్వర్గాన యిలా గాలిలో ఎగరడంకంటె-నాశిక్షా కాల పరిమితి ఎంతకాలమో నాకుమటుకు తెలుసును కనుకనా - నాస్వంత విషయం నాకు తెలియకపోయినా అతనివిషయంనాకు తెలిసింది-నాసందర్భంలోకాని, యితరుల సందర్భమైగాని శిక్షాకాలపరిమితి ఎంత? అనేవిషయమై నేనెప్పుడూ మథనపడలేదు సుమీ...!

(8)

1942 సెప్టెంబరు 20

ఉదయాన—సూపరింటెండెంటు అకస్మాత్తుగావచ్చి,—నాకు కాఫీ యివ్వడానికి తనకేమీ అధికారం లేదని చెప్పాడు. ఏవేవో నిబంధనలను అతడుఏకరు పెట్టాడు. యింతకీ అతని మనోగతాభిప్రాయమేమిటంటే—జైలు నిబంధన ప్రకారం అవకాశం లేకపోయినా—నాకు అక్కరలను తీర్చడానికి తాము ప్రయత్నిస్తున్నట్లుగా నాకు తెలియాలని! నాకు వొళ్లు మండుకుపోయింది. ఆఫలంగా—వారి దయాదాన ధర్మాలు నాకేమీ అక్కరలేదని కరుకుగా చెప్పేశాను. కావలిస్తే కాఫీని తిరిగి పట్టుకొని పోవచ్చునని—చెప్పడానికి నాకు చాలా కష్టంగావుంది—సూపరింటెండెంటు పాదాలకు దగ్గరగా నేలమీద ఆకాఫీ డబ్బాను విసిరిపారేశాను. తరువాత టీకి బదులుగా కాఫీని నేను కొనుక్కోవచ్చునని, అందుకు ఏమీ అభ్యంతరాలు లేవని నాకు కబురు వచ్చింది.

1942 సెప్టెంబరు 23

రాత్రి అంతా లేఖకు కంటిమీద కునుకులేదు. సెగగడ్డలు యింతలో చితికే లక్షణాలు కనిపించటంలేదు. నిన్నటికంటె యీరోజునకూడా వాటిలో మంచిమార్పు గోచరించడంలేదు. యమబాధ పడుతోంది. మనిషి చాలా వాడిపోయింది. 99-100 డిగ్రీలకు మధ్యగా ఆమెకు జ్వరం ఒకేటా కీని అలానే నిలిచివుంది.

'ఇందు' ను నిన్నరాత్రి బయట పడుకో నిచ్చారు. అయినప్పటికిని ఆమెకు సుఖనిద్రపట్టలేదు. ఏమంటే— వరండాలో ఆమె పరుపువేసుకొని పడుకున్నది. దానికి వ్యతిరేకప్రదిశలో గాలి వీస్తుంది. అందువల్ల బయట పడుకున్నా కూడా గాల కరువైపోయింది. అప్పట్లో మాకేవిషయం గుర్తుకు రాలేదు. అంతా అయిపోయిన తరువాత, ఇక పరుపును అక్కడ నుంచి మార్చుకొనడానికి అవకాశం లేనిసమయంలోఆయంశం స్ఫురణకు వచ్చింది...!

1942 సెప్టెంబరు 24

నిన్న సాయంకాలం నాకుచాలా నీరసంకలిగింది. అంతగా బడలిపోవడానికి తగినకారణంకూడా లేదు. రాత్రి ఎనిమిదిగంటలయ్యే సరికి నాకు కూర్చోలేనంత నిస్త్రాణ కలిగింది. లేఖ చేతికి కట్టుకట్టినదే తడవుగా నిద్రపోయాను. సుమారు 40 నిమిషాలసేపు ఒడలెరుగని నిద్రపట్టింది. రాత్రిచల్లగా వున్నా, అంతగా దోమలబాధ లేకపోయినా, నాకు సరిగా నిద్ర పట్టలేదు. అయినా ఈవేళ పూర్తిగా కాకపోయినా కొంచెం తేలికగానే వుంది.—

లేఖ సెగగడ్డ ఇంకా పెద్దదయింది. చర్మం పైపొర చిట్లినా, గడ్డ చితకలేదు. పొరలోపల మొన బాగా ఏర్పడింది. ఇంతకు పూర్వమే మొనదేలినా—కురుపు త్వరలో చితికే చిహ్నాలు కనిపించటంలేదు. ఆగడ్డలతో లేఖ బాధపడుతూవుండడం చూచి నాకు వ్యాకులత ఎక్కువైనది గాని, లేఖమాత్రం ధైర్యంగా ఓర్చుకొంటూనేవుంది.

'యిందు' రాత్రిఅంతా బాగానే గడిపింది. ఆమె లోపలనే పడుకొన్నది. బాగా చల్లగావుండడంవల్ల సుఖంగానే నిద్రించింది.

1942 సెప్టెంబరు 27

అంతా మామూలుగానేవుంది. అసలు రోజులు అటువంటివి. రోజులు బొత్తిగా కదులుతూవున్నట్లే కనిపించటంలేదు; కాలం స్తంభించి పోయిందా అనిపిస్తోంది. చివరకు లేఖ సెగగడ్డ—ఈజైలు వాతావరణం సోకింది కాబోలు—యిక ఎదగడం మానేసింది.

ఇందు నిన్నటినుంచి కొంచెం తెలివిగానేవుంది; ఆరోగ్యంకూడా అభివృద్ధిచెందింది. ఆమె ఉష్ణపరిమాణం—ఉదయం పూట 99.2 డిగ్రీలు వుంటోంది. సాయంత్రంపూటల మాత్రం అప్పుడప్పుడు రెండు, నాల్గు డిగ్రీలు వరకు హెచ్చుతూవుంది; అయినా ఆమె బడలికగొనినరోజున విశ్రాంతి లభించనినాడూను.

1942 సెప్టెంబరు 28

ఫిరోజ్‌ను, అతనితోపాటు మరి నూర్గురను 'మలక్కా' నుండి ఈ జైలుకు ఖైదీలుగా కొనివచ్చినారని, 'సి' క్లాసులో వుంచినారని మాకీ వేళ తెలిసింది. మాకీవార్త మిక్కిలి ఆరాటాన్ని కలిగించింది.

యిందును అనారోగ్యకారణాలవల్ల విడుదల చేయడానికి నిశ్చయింపబడినట్లుకూడా మాకు తెలియవచ్చింది. ఆమె ఉపం శేమాదిరిగా ఈమధ్య నిలిచివుంటున్నది.

ఈనాటినుంచి ప్రతి సోమవారంనాడు ఉపప ఉపద్ధిరండేపద్ధతిని పునరాచరణలో పెడితే చాలా బాగుంటుందని అనుకొ అన_రెంని_రెండు రోజులనుంచి నాకు చాలా నీరసంగాను, నిస్సత్తువుగాను వుండటంవల్ల_మరి కొన్నాళ్ళు వేచివుండడం మంచిదనిపించింది.

అందరికీ కూడా జలుబు చేసినట్లు కనబడుతున్నది. చీదడాలు, దగ్గడాలు, నన్ను చుట్టుముట్టినవి. ఈ పడిశప్రకోపవాతావరణం నుండి నేను బయట పడడానికి ఇంకా ఎన్నాళ్ళు పడుతుందో తెలియదు. ఈగది చలికాలంలో గడ్డకట్టుకొని పోతుంది: వేసవి కాలంలో కొరివిలా మండి పోతుంది. నిజంగా విచిత్రమైన స్థలం! మరి, జైళ్ళను ఎవరు నిర్మిస్తారో కాని...!

చీకటి తన పూర్ణస్వరూపాన్ని పుణికిపుచ్చుకొన్నట్లుగావుంది. రాత్రి బహిఃప్రాకారంపైఅంచు ఒకగీతమాత్రంగానైనా గోచరించటంలేదు. రాత్రిపూట ఆగోడ ఏదో పెద్ద అవరోధంగా సర్వాన్ని వారించునంతటి శక్తికలదిగా కనబడుతూవుండేది. దొడ్డిలోకి చూడకుండా మనుష్యులను ఆటంకపెట్టాలని_ఏదో పెద్ద నల్లటితెర మాముందు వ్రేలాడ కట్టినట్లున్నది

పురుషుల జైలులోకి ప్రతిదినము రాజకీయఖైదీలు అగణితక్రమంలో వస్తున్నారు. పోలీసులారీలు వచ్చి అచట నిలువడము, ఆవెనుక జై జై నినాదాలు బయలుదేరుతూవుండడంవల్ల - వారందరు మాకులంవారేనని, జైలుకు కొనిరాబడుతున్నారని మేము గ్రహించుకొంటున్నాము.

మాదొడ్డికి అవతల భాగంలో — బాలురను చితకబాదుతూవుండే శబ్దాలు, బాలుర రోదనధ్వనులు అప్పుడప్పుడు మాకు వినపడుతూవుంటాయి. కొంచెం తెలివితేట లుపయోగించి, నేర్పుగా కొందరిని ప్రశ్నలువేసి అసలురహస్యాన్ని కనిపెట్టగలిగాము; ఈలా కొట్టడం, హింసించడం జైల్లోఅరుదుగాదట! జట్లుజట్లుగా విద్యార్థులు అరెస్టు అయినారు. వారిలో అధికసంఖ్యాకులను నానావిధాలుగా హింసించారు. తరువాత వారిని విడుదలచేసివేశారు. వారిలో కొంతమంది పసిపిల్లలు. ఒక 'ఊరేగింపు'లో సరదాగా కలిసి తిరగడమో, లేక ఒక 'సభ'కు హాజరుకావడమో—వీరు చేసిన అపరాధం.

1942 అక్టోబరు 1 ______

ఉదయకాంతులు మనోహరంగావున్నాయి. కరకరలాడుతూ భానుడు బయలుదేరాడు. నిన్నటిరాత్రి సుఖంగా గడిచింది. ఈవేళ నాకు చాలా ఉత్సాహంగావుంది. గత కొలదినాళ్లుగా యిట్టిసౌఖ్యమే నాకు కరువైపోయింది.

మున్నీకి, పసిబిడ్డ 'షకోర్'కు పదిరోజులనుంచి జబ్బుగావుంది. ఈవేళ కొంత ఆందోళన జరిపి, పెద్దడాక్టరును తీసుకొనివచ్చి పరీక్ష చేయించమని మేట్రిన్‌కు నచ్చజెప్ప గలిగాము. పరిశీలించగా ఆబిడ్డలకు 'విషపడిశము' కొద్దిగా 'రొమ్ముపడిశము' తగిలినట్లు తేలింది. షకోర్ పరిస్థితిమాత్రం చాలా దయనీయంగావుంది; అసలు ఆమెకు ఆహారంకూడా యివ్వటం లేదు. నేరస్థులను వారి బిడ్డలను యిచటఅధికారులు చూచే ఆదరణ విధానాన్ని చూడాలిగాని చెప్పితే నమ్మకంకుదరదు. నిజానికి జైల్లో జబ్బుపడడంకంటె మించిన హీనమైన శిక్ష ఒకమానవ మాత్రునికి వేరొకటి వుంటుందని నేను అనుకోను.

ఆవృద్ధమహారాష్ట్రవనిత-లక్ష్మీబాయి బాపతు తిరిగి వచ్చింది; ఈతూరి విచారణ లోవున్న ఒక 'సి' క్లాసుఖైదీగా ఆమె ప్రవేశించింది...! భగవంతుడు యిక మమ్ములను కొంచెం కనిపెట్టి కాపాడాలి...!!

1942 అక్టోబరు 2 ______

బాపూజీ 74వ జన్మదినము.

1942 అక్టోబరు 3 ______

పొద్దుటి పూటలు, రాత్రిలుకూడా వాతావరణం బాగావుండి ఉల్లాసకరంగా వుంటున్నది. ఈరోజున పదకొండుగంటలైనా వాతావరణం చల్లగాను, అనుభవనీయంగాను వున్నది.

లేఖను బాధించిన సెగగడ్డ చివరకు మంచితనంగానే మళ్లిపోయింది. పోతూపోతూ అది ఒక ముద్దవంటి పుండును దిగవిడిచి, నడిచింది. దానికి 'అయొడిన్' లేపనాన్ని అంటించి మాన్పయత్నిస్తున్నాము. బాధ లేదు

కనుక-యించుమించుగా లేఖ తన మామూలు పనులనన్నిటిని చేసుకొన గలుగుతున్నది; చదువు, వ్యాయామము యథాక్రమంగా నిర్వర్తించు కొంటున్నది.

రెండు రోజుల క్రితం-యిక గదులకు బీగాలు బిగిస్తారనగా-ఒక యువతిని-రెండు నెలల పసికందుతోసహా లోనికి తీసుకొనివచ్చారు. ఆమె యింకా విచారణలోవున్న 'సి-క్లాసు' ఖైదీ. త్రివర్ణపతాకాన్ని చేత పట్టుకొని రోడ్డువెంట నడుస్తూవుండడమే ఆమెచేసినఅపరాధం. కాంగ్రెసు కరపత్రాలు పంచిపెట్టినాడనే నేరానికి ఆమెభర్త పదిరోజులక్రితం నిర్బంధింపబడినాడు.

ఆమె వట్టి అమాయికపుమనిషి. అంత ప్రపంచానుభవం లేని పిల్లను నేనిదివరకెప్పుడూ చూచివుండలేదు. తనచుట్టూతా-ప్రపంచంలో ఏమిజరుగుతున్నదో కూడా అవగాహన చేసుకోలేనంత ముగ్ధ ఆమె... చివరకు తన బిడ్డను తాను సంరక్షణ చేసుకొంటూ సాకుకొనడం కూడా ఆమెకు చేతకాదు. యింతకీ చెప్పవచ్చేదేమంటే ఆబిడ్డ ఆమెమూడవ సంతానం!

ఒక్కొక్కప్పుడు-ఈజీవితం మాత్రం అనిర్వచనీయంగా, నాకు కనపడు తూవుంటుంది! ఏమిటో ఓపర్వతతుల్యమైన పెద్ద ప్రశ్నార్థకం నాకట్టెదుట నిలుస్తుంది; ఎంత ప్రయత్నించినా అది ప్రత్యుత్తరంలేని, రాని ప్రశ్నార్థ కంగానే గోచరిస్తూవుంటుంది...!

1942అక్టోబరు 4

యిందిర లేఖ, వేను మాముగ్గుర్ని 'ఏ'క్లాసులోనికి మార్చినామని, యికనుండి మాకు 12 అణాల బత్తెపుసొమ్ము యివ్వబడుతుందని_నిన్న డాక్టరు వచ్చిచెప్పాడు. రంజిత్‌ను, డా॥ కట్జునుకూడా అట్లే 'ఏ'క్లాసు లోకి మార్చినారట! యింతకంటె ఎక్కువ సమాచారం డాక్టరుగారికి తెలియకపోవడం మూలాన-ఈతరగతులమార్పు ఏకారణాల వల్ల జరిగిందో యింకా అదనపుసౌకర్యాలు మాకేమి లభింపనున్నవో - మేము ఏమీ ఊహించుకోలేకపోయాము. ఏది ఏమైనప్పటికి-నాకు బత్తెములో యివ్వ బోతూన్న ఆ అదనపుసొమ్ము అందుకు సంబంధించిన-అసలు వివరాలు

పూర్తిగా తెలిసేటంతవరకు వాటిని అంగీకరించకూడదని నేను నిశ్చయించుకొన్నాను. వెంటనే ఈ నానిర్ణయాన్ని సూపరింటెండెంటుకు ఉత్తరం ద్వారా తెలియజేశాను.—

సరే! యింతవరకు జరిగినదేదో జరిగింది. రేపు 'పేరేడ్' సమయంలో యింకా మరికొన్ని విశేషాలను నేను తెలుసుకోగలుగుతాను.

1942 అక్టోబరు 5 ——————

నిన్న అర్ధరాత్రివేళ జైల్లో పెద్ద కలకలం బయలుదేరింది. సుమారు 2 గంటలవేళ 'జోరా' నేను పడుకున్న చోటికి దగ్గరగావున్న కటకటాల వద్దకు వచ్చి అరుస్తూ నన్ను లేపింది. 'కంట్రోల్ గడియారం' వద్దకు ఒక పాము వచ్చినదని, దానిని తాను అటకాయించలేకపోయినానని—ఒగుర్చుకుంటూ తడబడుతూ గబగబా చెప్పేసింది. పరుపుమీదనుంచి లేవాలని మొదట్లో నాకు బుద్ధిపుట్టలేదుగాని 'జోరా' గాభరాచూస్తే-కంగారుపడుతూ లేచిపోయాను. వెంటనే 'బేటరీ టార్చిలైటు' వేసి చూచాను. నాగడికి వెలుపల, సరిగ్గా నాకు తిన్నగా దొడ్డిగోడను అంటిపెట్టుకొని మిలమిల మెరుస్తూ పడుకొనివున్నది ఆపాము. బూడిదరంగులో, సన్నగా సుమారు ఒక గజం పొడుగున్నది ఆవిషసర్పం.

తక్షణం పహరావాణ్ణి పిలిచి చెప్పితే-అతడు వచ్చి పామును చంపుతాడని జోరాకు మేము సలహా చెప్పాము. కాని ఆ ఇద్దరు 'వార్డ్రెస్'లు ఎంతచెప్పి మొత్తుకున్నా-ఆ పహరావాడు ఈసమాచారాన్ని మేట్రిన్‌కు చెప్పడానికిగాని, లేక తానే వచ్చి ఏదోఒకటి చెయ్యడానికిగాని నిరాకరించాడు. ఆవిషనాగు 3 గంటలనుండి 3-45 గంటలవరకు అక్కడనే కదలకుండా మెదలకుండా పడుకొనివుంది. ఇంతసేపు ఆపాము చలనం లేకుండా పడుకొనివున్నా- దానిని చంపడానికి 'వార్డ్రెస్'లకు ధాతువులు చాలినవిగావు; భయపడుతూ నిలబడిపోయారు. పహరావానికైనా దానిని చంపడం అంత అవసరంలేకపోయింది. మాగదులన్నీ బంధింపబడివున్నందువల్ల మేము ఏమి చెయ్యడానికిన్నీ అవకాశం లేకపోయింది.

చివరకు ఆపాము అదృశ్యం అయిపోయింది. ఎక్కడికి పోయిందో నేను గుర్తుపట్టలేకపోయాను; ఏమంటే నాకటకటాలలోంచి ఆప్రిక్క—

ప్రదేశం చాలా తక్కువగా కనపడుతుంది.-కర్మంచాలక అది ఎవరినైనా కరిచినదంటే ఏమి జరిగేదో అని నామనస్సు పరిపరివిధాలపోయింది.

పాము వచ్చినదని హెచ్చరిక చేదామని 'వార్డ్రెస్'లు పహారా మనిషి నిశ్చయించుకోనేలోపల మేట్రిన్‌కు ఈకబురు చేరడం, ఆమె ఆదరాబాదరా లేచి, దుస్తులు వేసుకొని బయటికిరావడము, అంతట ప్రధాన ద్వారపు తాళాన్ని ఆమె వద్దనుండి సంపాదించి ఆడవారి జైలు కొట్టాన్ని తెరవడము — అన్నీ జరిగిపోయాయి. కానిఈసరికి ఆవిషనాగు ఎక్కడో క్షేమంగానే కాలక్షేపం చేస్తూవుండి వుంటుంది...!

ఏమైనప్పటికీ ఆపాము తలపుకు వస్తే భీతావహం అవుతోంది...!

1942 అక్టోబరు 6 ————————

ఈవేళ ఉదయం చల్లగా, హాయిగానేవున్నది కాని, వంటికి కొంచెం వెచ్చగావుండడానికి నావున్నిగౌను కొంతసేపు ధరించవలసివచ్చింది.

రంజిత్ మాకు కొన్నివిత్తనాలను, మొక్కలను పంపించాడు. అతడు వున్నజైలులో-నిరుడు అతడు వేసి పెంచినతోట ఇప్పటికి ఇంకా పుష్పఫలశోభితంగా పెరుగుతూవుంది. క్రిందటిదఫా మేమిద్ద రము జైల్లో కలుసుకొన్నప్పుడు నాకోసం ఓపువ్వులగుత్తి పట్టుకొనివచ్చి బహూకరించాడు.

మావొడ్డి అంతా రాళ్లు, రప్పలతో నిండివుంది. అందుచేత కొన్ని కుండ్లను, తొట్టెలను, గింజలను పాతి, మొక్కలను పెంచడానికి తెప్పించి ఇస్తానని మేట్రిన్ చెప్పింది.

ఈవేళ పిల్లలిద్దరూ చాలా అలిసిపోయారు.

ఈమధ్య కొన్నినాళ్ళనుండి జైలు వాతావరణం అంతా కొంచెం విచారమయంగావుంది. అప్పుడప్పుడు ఏడుపులుకూడా వినవస్తున్నవి. దీనికి హేతువు ఏమిటయ్యా అంటే-మేట్రిన్ తన అభిమానాన్ని ఒక నేరస్థురా లగు తయినాతీమీదనుంచి తొలగించి, వేరొక నేరస్థురాలిమీద ప్రస రించిందట!

యిట్టివి నాకు చాలా చిత్రాన్నీ, ఆశ్చర్యాన్నీ కలిగిస్తూవుంటాయి. నెలలతరబడిగా ఒక ఖైదీ-తయినాతీ మేట్రిన్ చిత్తమలరగా ప్రవర్తిస్తూ అయినదానికీ కానిదానికీ ఆమెచెవి కొరుకుతూ-జైలు విషయాలలో తన మాటనే శాసనంగా చెల్లిపోయేటంతవరకు ప్రవర్తిస్తూవుంటుంది. ఆమె మేట్రిన్‌కు ఒక గూఢచారిణిగా వర్తిస్తూవుంటుంది. అందు కామెకు మేట్రిన్ కొంచెం అన్నం ఎక్కువగా పెట్టి, పొగాకు యిచ్చి, చిరిగిపోయిన గుడ్డలు బహూకరించి, కడకు డబ్బుకూడా లంచమిచ్చి (యిది మాకు తెలియదని వారి అభిప్రాయం) దానిని మంచిగా వుంచుకొంటూవుంటుంది. దానికా ఖైదీ-తయినాతీ ఉబ్బి తబ్బిబ్బు అవుతూవుంటుంది.

యిలా వుంటూవుండగా - చటుక్కున-అకారణంగా - ఒకనాడు మేట్రిన్ తన కరుణాకటాక్ష వీక్షణాలను ఆ తయినాతీమీదనుండి తప్పించి ఆమెవిరోధికి వాటితో అలంకారంచేసి, ఆమె స్థానాన్ని అధిష్ఠింపజేసింది...! యిట్టివి సహజంగా కలహాలను, కార్పణ్యాలను కల్పించి-తత్ఫలితంగా అనవసరపుగొడవలను రేకెత్తించి కళ్ళనీళ్ళపర్యంతం కొనితేవడమేగాదు-జైళ్ళలో జరిగే కుట్రలకు, కుతంత్రాలకు ఇవే ప్రధానకారణాలుఅవుతూ వుంటాయి.

1942 అక్టోబరు 7 ______________________

తెల్లవారుతూవున్నకొలదీ చలికూడా ఎక్కువ అయింది; మేము అంతా హాయిగా దుప్పటు కప్పుకొని పడుకొనడానికి వీలుగా చలి బాగా ముదిరింది. కాని నాచిన్నశాలువా నాకు సరిగా సరిపోవకపోవడం మూలాన, కాలివేళ్ళనుకూడా కప్పుకొనడానికి నేను ముడిచిపెట్టుకొని ముడివేసుకొనిపోయినట్లుగా పడుకోవలసివచ్చింది.

జైలంతా శుభ్రం చేయడమనే పని చురుకుగా ఈవేళ సాగింది. యిన్‌స్పెక్టరుజనరల్ వార్షికతనిఖీకి అంతా సర్వసిద్ధం చేస్తున్నారు. జైళ్ళ యిన్‌స్పెక్టరు జనరల్ - అతణ్ణి ఈజైళ్ళపరిభాషలో "జండేలీ" అంటారు ఏసమయంలోనైనా అరుదెంచవచ్చునని, ముందుగానే జైలునంతా శుభ్రం చేస్తున్నారు. ఏదో యితర పనిమీద యిన్‌స్పెక్టర్ జనరల్ రేపు అలహా

బాద్ వస్తాడట! అంతట అతనికి ఈజైలును కూడా చూచిపోదామని బుద్ధి పుడితే యిచటికికూడా రావచ్చును.—

నిజానికి - కొంత శుభ్రపరస్తేగాని యిది దర్శనీయంగావుండదు. నే డున్నంత కంగాళీగా ఈప్రాంతాన్ని నే నెప్పుడూ చూడలేదు.

శుచి, శుభ్రాలవిషయంలో — యిదివరకటి మేట్రిన్ను గూర్చి మంచిమాటే చెప్పుకోవాలి. ప్రతీదీ నిర్మాల్యంగావుండేది. చివరకు గోడలన్నీ బెల్లులు బెల్లులుగా రాలిపోతూ ఇక మరమ్మతుకుకూడా అలవికాని మాశాలకూడా సాధ్యమైనంతవరకు శుభ్రంగానే వుంచబడేది. కటకటాలు పైకప్పులు, దూలాలుకూడా వారానికి రెండుసార్లు ఆమె తుడిపిస్తూ వుండేది.

కాని ప్రస్తుతం పరిస్థితులన్నీ మారిపోయాయి; అందుచేత ఎవరూ దేనిని గురించీ అంతగా పట్టించుకోవటంలేదు. అప్పుడప్పుడు ఆ నారాయణిని వృద్ధురాలు, ఉత్తమురాలు కనుక అటక ఎక్కిస్తూవుంటాను. ఆమె అదంతా తుడిచి యిన్ని సాలిగూళ్ళతోటీ, దుమ్ముదూగరాలతోటి క్రిందకు దిగి వస్తూవుంటుంది. అయితే ఏమి? మరల కొద్దిరోజుల వ్యవధిలోనే అది వెనుకటివలెనే తయారైపోతూవుంటుంది.

మేమున్న శాలలో ఎలుకల పీడ అయితే పెచ్చుపెరుగుతూ చీకాకు కలిగిస్తున్నదిగాని—కప్పలు మాత్రం ఎట్టకేలకు శెలవుపుచ్చుకొన్నాయి.

ఈవేళ ఉదయం చిన్నపిల్ల 'జమిని' బడినుంచి వచ్చి, తల్లిదగ్గరకు పరుగెత్తుకొనిపోతూవుండగా, వార్డ్రెస్ దానిని నిలిపి 'ఏమిటే సమాచారం' అని అడిగింది. కొంచెం పొగాకుముక్కకోసం వచ్చినట్లు ఆపిల్ల చెప్పింది! ఆచిన్నపిల్లకు అదొక దురలవాటు మప్పారు. నిత్యకృత్యంలాగ ఆపొగాకు ముక్క నోటిలో వేసుకోనిదే వుండలేదు. జెమిని కొక్కర్తికే కాదు— జైలులోవున్న యితర పిల్లలకు-జెమినికంటె చిన్నపిల్లలకుకూడా ఈపాడు అలవాటువుంది. యిది ఒక దుర్భాగ్యమైన వ్యసనం: అయినా దానిని నివారించ నశక్తయై మేట్రన్ ఊరుకొన్నది. మూడేండ్లవయస్సుగల పిల్లదగ్గర నుంచి—యిక్కడ అందరి పలువరుసలు ముక్కవిరిగిపోయాయి! ప్రతివారు మత్తుదెయ్యాల్లా వుంటారు.

యిది లజ్జించవలసిన అంశం. దీనికంతకూ హేతువేమంటే— ఇక్కడ ఒకకట్టుబాటు అంటూ లేకపోవడమే. ప్రతిస్త్రీవద్ద రహస్యంగా దాచుకొనివున్న డబ్బు వుంటుందని— 'వార్డ్రిస్'ల ద్వారా వారు పొగాకు మొదలైనవి కొని తెప్పించుకొంటూవుంటారని మేట్రిన్‌కు బాగా తెలుసును. తమ కిచ్చిన నూనె, సబ్బు మొదలైనవాటిని యిచ్చి ఖైదీలు పొగాకు, వక్కలు తెప్పించుకొంటూ వుంటారనికూడా మేట్రిన్‌కు తెలియకపోలేదు; అయినా యింతవరకు ఆమె ఎట్టిచర్య కైకొనివుండలేదు. నేరస్థులకుకూడా బాగా తెలుసు; అట్టి కఠినచర్యలేవీ యిచ్చట అమలు జరుగవని, అందుకు అనుగుణంగా తాము నడుచుకో నవసరం లేదనీని...!

యిక, యిచ్చట కొనసాగిపోతూవున్న 'స్త్రీపురుష సంబంధమైన' వాటిపట్లకూడా అధికారుల దృక్పథం చాలా వింతగాను, ఆశ్చర్యకరంగాను వుంటుంది. ఈసందర్భంలో వార్డ్రిస్‌లు ప్రధానమైన అపరాధులు. వీరైన అన్నివిధాలా వారు యిందుకు సహాయ, సహకారాలను ఇస్తూవుంటారు. సరైన స్త్రీలు ఈఉద్యోగాలకు నియుక్తులు కానంతవరకు, మేట్రిన్ తనపదవికి సంపూర్ణంగా తాహతుకలది కానంతవరకు ఈజైళ్ళలో నిజమైన మార్పును ఆశించలేదు. అంతవరకు ఈపాపానికి విముక్తిలేదు.

యింటివద్దనుండి మూడుకొత్తపుస్తకాలు వచ్చాయి. వాటిలో లిన్ యుటాంగ్ విరచితమైన "తుపానులో ఒక ఆకు" అనేనవల ఒకటి, మరి రెండు యితరములూను.—

1942 అక్టోబరు 8

యిన్‌స్పెక్టరు జనరల్ ఈవేళ మధ్యాహ్నం మూడు గంటలకు వచ్చి, మాశాలలో సరిగా మూడున్నరనిమిషాలసే వున్నాడు. అతడేదో కొంచెం సంతోషంగానే వున్నట్లు కనపడ్డాడు. "మీరంతా కులాసాగా వున్నట్లు తెలుసుకొనడానికి నేను సంతోషిస్తున్నాను" అంటూ రెండు సారులు అన్నాడు ఆ ఆనందంలోనే.

అతడు వెళ్ళిపోయిన తరువాత జైలుఅంతా ఓ నిట్టూర్పు విడిచింది. మేట్రిన్ అమితంగా అలిసిపోయి నాపరుపుమీద నడుమువాల్చింది.

శ్రీమతి బోతాజూసతి ఎంతో హుషారుగా తన జీవితకథలను — టీకోసం రొట్టెముక్క—కోసం జరిగినపోరాటాలలో ఆమె వెనుక ఆర్జించినవిజయాలను గురించి—చెబుతూ మాకు కులాసా కలిగించింది.

పశువుల దొడ్డిలో ఏదో పేచీ వచ్చింది. అందుచేత 6_30 గంటలైనా పాలు రాలేదు. ఫలితంగా 'చీగాలబిగింత' కూడా కొంచెంసేపు ఆలస్యం అయింది సాయంసమయాలు సత్వరంగా ఆగమిస్తూ సంకుచితాలు అవుతూ వున్నాయి. అందువలన 'చీగాలు వేయడానికి ముందుగా ఒక అరగంటసేపు చాలా మనోహరంగా వుంటున్నది.

చాలా రోజులనుంచి అమెరికన్ విమానాలు జైలుపైన గిరకాలు కొడుతూవున్నాయి. వేగువిమానాలట అవి! కాపలాలు తిరుగుతూ—యిచటకూడా కొంతవడి తిరుగుతాయట! రాత్రిళ్లప్పుడు అవి చాలా చూడ ముచ్చటగా కనపడుతూ వుంటాయి. నక్షత్రమండలంలో—అప్పుడప్పుడు రాలుతూవుండే ఉల్కలవలె దర్శింప ఉత్సాహం కొల్పుతూ వుంటాయి. ఆకుపచ్చనివి, ఎర్రనివి వాటి దీపాలు అంత ఎత్తునుండీ, ఆభరణాల్లా తళతళ మెరుస్తూవుంటాయి.

1942 అక్టోబరు 9 ——————

రాత్రి సుఖప్రదంగానే గడిచింది. రేపు రంజిత్‌ను చూడడానికి నాకు లేఖక అనుజ్ఞ యిచ్చినట్లు మేట్రన్ వచ్చి చెప్పింది. నాలో ఏదో ఉత్సాహం పెనలుతిరిగి వివశనైపోయాను. బొంబాయినుంచి బయలుదేరకపూర్వమే అతడు మనుష్యులను చూడడానికి అనుమతిని కోరుతూ ప్రభుత్వానికార్జును కోరినాడు. ప్రభుత్వ యంత్రంలో తిరిగి తిరిగి ఆ అనుజ్ఞ యిన్నాళ్లకు వచ్చింది; ఆపరిపాలనా పద్ధతులు ఆలంబనానికి అణుమాత్రము సిగ్గుపడరు చిత్రం! "ఏమైనా-అనుజ్ఞ అంటూ యిచ్చారు; అందుకు మేము కృతజ్ఞులమై వుండాలి,

1942 అక్టోబరు 10

లేఖ, నేను ఈవేళ రంజిత్‌ను చూచాము. అరికాలిలో నొప్పి యింకా బాధిస్తున్నప్పటికిని అతడు ఉత్సాహంగా, కాంతివంతంగానే కనపడ్డాడు. అతణ్ణి తిరిగి చూడడం మంచిదే కాని—జైల్లో కలుసుకోవడం ఎంత అసంతృప్తికరంగా వుంటుంది—!

1942 అక్టోబరు 11

నిన్నరాత్రి అవతలిశాలలో భగవాన్‌దాయ్‌కి నారాయణికి నడుమ పెద్ద కజ్జా చెలరేగింది.—ఒక అల్పాతిఅల్పవిషయంమీద ప్రారంభమై—అతివేగంగా అది బ్రహ్మాండమంత పెద్దదిగా పెరిగిపోయింది. గొంతులు చించుకొనే పర్యంతము అరవడం దాకానే కాదు; తిట్లతోటి, బూతులతోటి గాలి అంతా కల్మషంగా మారిపోయింది.

యిటువంటివి అప్పుడప్పుడు సంప్రాప్తమవుతూవుంటుంది; దానితో అంతా చీకాకు రేగుతూవుంటుంది. నాకు ప్రాణం విసిగి మేట్రిన్‌తో ఈవిషయమై చెప్పక తప్పినదిగాదు. రాజకీయ ఖైదీలున్న శాలలో అక్కడ బాగా అలవాటుపడిన ఏదో ఒక నేరస్థురాల్ని మాత్రమే నిర్బంధించాలని ఆమెతో గట్టిగా చెప్పాను. భగవాన్‌దాయ్ 'క్రిమినల్' నేరస్థురాలైనప్పుడు—సాధారణ నేరస్థురాలైన నారాయణికూడా ఆమెవున్నచోటనే వుండవలసిన అవసరంలేదు. సర్వసాధారణంగా నారాయణే ఇటువంటి గిల్లికజ్జాలను ప్రారంభిస్తూవుంటుంది; అయినా చివరకు ఆమెయే వాని ఫలితం అంతా అనుభవిస్తూవుంటుంది.

నిన్నరాత్రి పురుషుల జైలునుండి ఒకడు పారిపోవడానికి ప్రయత్నించాడు. పాపం! ఆ నిర్భాగ్యుడు యిప్పటి కప్పుడే ఐదు సంవత్సరాల శిక్షను పూర్తిచేశాడు. యిక రెండు మాసములలోగా విడుదలనందనున్నాడు. క్షయ జబ్బుతో అతను బాధపడుతున్నాడు. యిప్పుడు అతడు తిరిగి విచారింపబడి మరియొక ఏడాది ఖైదు శిక్ష విధింపబడతాడు; కాబోలు...!

1942 అక్టోబరు 12

'ఈద్' పర్వంమూలాన ఈరోజున 'పేరేడ్' జరుగలేదు.

నిన్నరాత్రి మాపండ్ల బుట్టకు చెదలుపట్టి సగం, 'ఏపిల్' పండును, కొంత 'దానిమ్మ' పండును తినివేశాయి.

1942 అక్టోబరు 14

రంజిత్‌కు ఈరోజున కొన్ని పుస్తకాలను పంపించాను. గోడకు అవతల వైపున ఎక్కడో అతడు వున్నప్పటికి—నాకు అతడు ఎంత దూరంలో వున్నట్లున్నది. అతణ్ణి చూడాలని, మాట్లాడాలని నాకు ఎంతో ఆశగావున్నది.

నాఆరోగ్యం ఏమీబాగుండటంలేదు. నాడీసంబంధమైన వ్యాధి వలన అమితమైన చెమట పడుతూవుంది. అందుచేత నాఆకారం చూడ నసహ్యంగా వుంటున్నది. దీనికితోడు నాకున్న కోకల్లో రెండు జైలు చాకలివద్దవున్నాయి. పదిరోజులుగా వాడిదగ్గర అవి మూలుగుతూవుండడము మరిరెండు చీరలతో నేను కాలక్షేపం చెయ్యడము మూలాన—ఆరెండు చీరలు మాసిపోయి కాఫీ రంగుగా మారిపోయాయి. నేను ఎంత తంటాలు పడ్డా వాటిని తెల్లగా వుంచుకొనలేకపోతున్నాను. జైల్లో నాకు మనఃక్లేశాన్ని కలిగించే వాటిలో 'శుచి శుభ్రమైన దుస్తులు లేకపోవడం' ఒకటి ఎంత సబ్బు పెట్టి ఉతుకుకుంటూవున్నా అవి తెల్లగా మాత్రం వుండటం లేదు. యింతకీ—"జైల్లో తెల్లటి దుస్తులు ధరించబోకు!" అనేది ఒక సూత్రంగా పాటించడం మంచిది! తప్పకుండా దానిని ఒక నియమంగా పెట్టుకోవాలి!!

1942 అక్టోబరు 15

జీవిత క్రమం మామూలుగానే సాగిపోతూవుంది.

పాపం! లేఖకు తిరిగి కురుపుల బాధ ప్రారంభమైనది. కుడిముంజేయి మడతలో ఐదు కంతులు బయలుదేరాయి. యింతవరకు వాటివలన పెద్ద అవస్థ ఏమీలేదుగాని, యిక ముమ్ముందు అవి పెరిగి బాధపెట్టవచ్చు. ఈ జైలు వైద్యాలు ఏఒక్కరోగాన్ని కుదిర్చిన పాపానపోవు; యిదంతా

చూస్తూవుంటే నాకు మతిపోతోంది. ఈవేళ పొద్దుట 'బిలాసామాయ్' వచ్చి—కంతులకు పక్కగా కొంచెం మర్దనచేస్తే అవి నయం కావచ్చునని-- సలహా యిచ్చింది. ఆసలహా ప్రకారం లేఖ కొంతసేపు మర్దన చేసింది. ఈప్రక్రియవల్ల కంతులు పోతాయో లేదో నేను చెప్పలేనుగాని— 'బిలాసామాయ్' యిట్టి విద్యలలోను, మర్దనాలలోను మాత్రం మంచి అనుభవము, పాండిత్యము సంపాదించింది.

'బిలాసామాయ్' చిత్రమైన ముసలమ్మ. ఆమె వార్డ్రెస్. గత ఎనిమిదేండ్లుగా యిక్కడ పనిచేస్తున్నది. ఆకర్షవంతమైన ఆమె ముఖం ముగ్గుబుట్టవంటి ఆజుట్టులో చుట్టబెట్టినట్లు వుంటుంది. ఆపేర్చు శిరోజాల ముచ్చటముడి చూడ ముచ్చటగావుంటుంది. ఆమెను చూడగానే నెమ్మదియైనది, మంచి మనిషి అనే అభిప్రాయం కలుగుతుంది తన కిష్టమైన వారితో అదేపనిగా ఆమె మాట్లాడుతూవుండడం చాలా సార్లు నేను చూచాను. ఉపకార స్వభావంకల మనిషి యిక్కడ వారిలో ఆమె ఒక్కతే. ఎవరేనకోరినా అడ్డు చెప్పక సహాయపడుతూవుంటుంది. హృదయంకూడా కరుణాపరిపూరితమైనది. యిక్కడవున్న కొంతమంది నిర్భాగ్యులకు తన అన్నంలోకూడా కొంత వాటా పంచిపెడుతూవుంటుంది, అన్నమే కాదు. తనకున్న ఏవస్తువునైనా దురదృష్టజీవులకు యివ్వడానికి వెనుదీయదు. చిన్నచిన్న జంతువులంటే ఆమెకు అమితమైన ప్రీతి. చిలకలను, ఉడతలను పట్టుకొని, మచ్చికచేసుకొని పెంచుతూవుంటుంది.

రంజిత్ కొన్నిపుస్తకాలను పంపించాడు; అవి చూడ చక్కగా వున్నాయి.

ఈరోజున మమ్మల్ని - తూకంతూచారు. వచ్చిన నాటికంటె లేఖ నాలుగు పౌనులు తరిగిపోయింది; నేను ఆరుపౌనులు కోల్పోయాను యిందులో పెరుగు తరుగు లేమీలేవు. అసలే అమె వుండవలసిన దానికంటె ఎక్కువ బరువుగావుంది; యింక అదనంగా బరువేమి పోగొట్టుకొంటుంది?

1942 అక్టోబరు 16

నా శరీరపు బరువుకొంచెం తగ్గిపోవడంవల్ల నామనస్సుకు కొంత ఆందోళన కలిగింది. ఈవేళనుంచి రాత్రిపూట భోజనం కొత్తరకంగా మార్పుచేయాలని సంకల్పించుకొన్నాను. పాలను కొంచెం అధికంగా పుచ్చుకొందామంటే- ఇప్పటికే నాకిచ్చే రేషనులో తొమ్మిది అణాలవరకు అందుకే ఖర్చు అవుతూవుండటంవల్ల – అదివీలులేని సమస్యే అయింది. పైగా నాపాలలో – అవతలి శాలలోని వారి అవసరాలను తీర్చటానికి కూడా కొంత పాలు వ్యయం అవుతూవుంది. అది ఒకచిక్కు వ్యవహారమే అవుతున్నది. ఏమిచేయడానికీ తోచటంలేదు.

మేట్రిక్ వచ్చి మరిముగ్గురు – పన్నెండవఏళ్ల తరగతిలోనికి, అనగా ఫస్టుక్లాసులోనికి, మార్చబడినారని చెప్పింది. వారు – టండోక్ జీ, రాయ్, అమర్‌నాథ్, పూర్ణిమ.

నిన్నసాయంకాలం ప్రసిద్ధమైనా గ్రంథకర్త లిన్-యుటాంగ్ వ్రాసిన క్రొత్తగ్రంథాన్ని గురించి మేము చర్చించుకొంటూవున్న సమయంలో–లేఖ అన్నది 'తాను చిన్నప్పుడు బౌద్ధమతస్థురాలట! కాని యిప్పుడు, ఆబౌద్ధమత విజ్ఞానంమీద గౌరవమున్నప్పటికిని, తనపూర్వుల మతంలోకి వచ్చివేసిందట!! నాకు చిత్రమేసింది. నాబిడ్డలు నిజంగా తెలివి తక్కువవారుకాదు.

1942 అక్టోబరు 17

'రామ్‌కాలి' చిన్నకొడుకు, పదహారేళ్లవాడు, జైలునుండి విడుదలనందినాడని వార్త వచ్చింది. ఆవార్త ఆమెకు అమితమైన మనశ్శాంతిని కలిగించింది. అతనికొరకు ఆమె యిన్నాళ్లనుండి ఎంతో మథనపడుతూ వుంది.

1942 అక్టోబరు 18

విజయదశమి.

దసరా పండుగ జరుపుకొన్నాం. అవతలి శాలలోని వారిని ఫలాహారాలకు పిలిచి, విందుచేసుకొన్నాం. విందు ఆనందంగా జయప్రదంగా జరిగింది.

'ఆపురాతనపు మనిషి, తన గుణాన్ని కొంచెం బయలుపెట్టింది. ఆమెకు నేను ప్రత్యేకంగా కొంచెం "ప్రసాదం" పెడుతూవుంటే— ఆమె కొంచెం వినోదంగాను, ఉత్సాహంగాను దానిని స్వీకరించి వెంటనే అన్నది. "నాకు ఈపండుగలు, పర్వాలు జరుపుకోవలెననే ఊహ జనించడానికి కారణం నేను ఒక 'కొంకణ' జాతీయుని వివాహం చేసికొనటం వల్లనేనట!" ఆమెకూడా కొంకణ జాతీయురాలననే చెప్పుకొని గర్వించింది! యింతకీ—రంజిత్ వంశవృక్షాన్ని గురించిన భోగట్టా ఆమె ఎలా తెలిసికొన్నదో, ఆ భగవంతునికే తెలియాలి...!

దసరాపండుగను జరుపుకోనేందుకు అనుమతి నీయవలసినదిగా ఖైదీలందరు మేట్రిన్‌ను బ్రతిమలాడుకొన్నారు. పాటలు పాడుకొనడానికి, నృత్యం చేసికొనడానికి ఆమె వారికనుజ్ఞ యిచ్చింది. ఖైదీలందరు పాటలుపాడుతూ నృత్యంచేస్తూవుంటే — వారిలో అంత కళాప్రవీణత వుండడం నాకెంతో విస్మయాన్ని కలిగించింది. వారిపాటలలోను, నాట్యంలోను కొంత అసభ్యతానీడలు వున్నాయికాని — యిదిసహజం అయితే—వారిలో చాలామంది కంఠాలలో మాత్రం కిన్నెరలు మ్రోగుతున్నాయి.

బిలాసాహాయ్ ని నాట్యం చేయమని వాళ్ళందరు పట్టుపట్టారు. యిదినాకు అన్నిటికంటె ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆమెకు 50 ఏళ్లుపైబడ్డాయి; జీవితంలోని వినోదఘట్టాలపై ఆమెకు ఇంకా మక్కువ, మమత వున్నట్లు కనపడదు. ఆమెకూడా నాట్యంచేసింది; అదెన్ని అత్యంతహృదయంగమంగా యౌవనంలో ఆమె ఇంతకంటె యింకా అద్భుతంగావుండి వుండాలి. నిజానికి ఆమె ఏ నృత్యకళాపీఠానికో అంకితమైవుండివుంటే అద్భుతకళా ప్రౌఢిమ ప్రపంచానికి లక్ష్యమైవుండేది; ఈపాడు జైలు నౌకరీలో ఆమె జీవితం వృథాఅయిపోయింది.

1942 అక్టోబరు 22 ———

ఈవేళ ఇందిరను చూడడానికి సివిల్ సర్జన్ వచ్చాడు. యిందిరను పరీక్షించి ఆమె ఆరోగ్యస్థితి ఎట్లున్నదో వివరంగా తెలుపవలసినదిగా ప్రభుత్వం అతన్ని ఆదేశించింది.

ఈ మధ్యాహ్నం యింకొక రాజకీయ ఖైదీ జైల్లో ప్రవేశించింది. రంజిత్ నియోజక వర్గంలోని భాగమైన బరోఖార్ ఫిర్కా కాంగ్రెసు సేవకుని భార్యయే. యిదివరలో ఆమె ఒకసారి జైలుకు వచ్చి వెళ్ళింది. ఆమె హరిజన కులస్థురాలు; పేరు దుబాక్షి.

యిక బీగాలు బిగిస్తారనగా 'ఆపురాతనపు మనిషి' ఒక చిన్న పేచీ లేవదీసింది; ఆకొత్తగా వచ్చిన యీ ఆమె అస్పృశ్యురాలని, తన పక్కను దగ్గరగా ఆమె శయనించడం తనకు సమ్మతం కాదని గొడవ పెట్టింది. దీనితో ఆమె తనరంగుల్లో బయటపడింది. వస్తుతః ఆమె ఎటువంటిదో ఇతరులు అవగాహన చేసుకొనేందుకు ఈఅవకాశం బాగా లభించింది. ఇన్నాళ్ళనుండి ఆమె తన అసలు బుద్ధిని గుప్తంగా దాచిపెట్టుకొన్నదిగాని—ఈసంఘటనతో ఆమె నిజస్వభావాన్ని స్వరూపాన్ని నలుగురు అర్థం చేసుకొన్నారు. అందువల్ల ఆమె పెట్టిన అల్లరికి అందరికీ అసహ్యం కలిగి ఆమెను ఎదుర్కొని, చీవాట్లు పెట్టినదానితో ఆమె సద్దణిగింది. ఫలితంగా తాళాలు వేసిన పిదప అవతలి శాలలో ఏమీ గొడవ లేదు; అంతా నిశ్శబ్దంగానే వుంది. యథార్థంగా అది మంచిపనే అయింది. లేకపోతే - తెల్లవార్లు - నిద్రవుండేదిగాదు. అయినా, ఈనిశ్శబ్దత ఆట్టే సేపు వుంటుందని తోచదు. తెల్లవారిన తరువాత-గ్రంథ భాగాలను వల్లిస్తూ, నీతులను ఏకరువు పెడుతూ ఆమె తన మామూలు ధోరణిని ప్రవాహ తుల్యంగా సాగించకుండా వుంటుందా?

1942 అక్టోబరు 25

ఈవేళ రీటా పుట్టిన రోజు. గత పదమూడు పుట్టిన రోజు పండుగులలోను-ఆమె వద్ద నేనానాటికి లేకపోవడం ఇది మూడవ పర్యాయం. ఆమె మూడవ పుట్టిన రోజు పండుగునాడు 193[illegible] లో మొట్టమొదటి సారిగా ఆమె పూనాలోను, నేను లక్నో సెంట్రల్ జైలులోను వుండటం తటస్థించింది తరువాత 1933 లో నేను లండన్‌లో వున్నప్పుడు, తదుపరి ఈనాడున్నూ-ఇట్టి ఎడబాటు కలిగింది. ఈసారి మేమిరువురము ఒక పట్టణంలోనేవుండికూడా ఒకరికొకరం ఎంత దూరంగా వుండవలసి వచ్చింది!

కళావతిని ఆముసలమ్మను యీవేళ విచారించారు. చెరిమూడు మాసములు వారికి ఖైదు శిక్ష విధించారు.

జైలులోవున్న భార్యాభర్తలు ఒకరినొకరు చూచుకొనడానికి తరుచు 'ఇంటర్‌వ్యూల' సౌకర్యం కలుగజేయడం సందర్భంలో నేను వ్రాసిన ఉత్తరానికి సూపరింటెండెంటు యింతవరకు ప్రత్యుత్తరం యివ్వలేదు. రంజిత్‌ను కలుసుకొని అప్పుడే పదిహేను రోజులు దొర్లిపోయాయి. అతణ్ణి తిరిగి చూడవలెననే కోరిక నాకు ప్రారంభమైనది.

జైలు జీవితంలో-అన్నిటికంటె పెద్ద అవస్థ ఏమిటంటే-కనీసం కబుర్లు చెప్పుకోనేందుకుకూడా మనస్కరించని మనుష్యులతో కాలం గడపవలసిరావడం.-"...ఒక గుంపు ఉన్నదంటే వారందరు స్నేహితులు అవరు; వారి ముఖాలను చూస్తూవుండడం ఒక బొమ్మల ప్రదర్శనాన్ని చూడటంకంటే వేరుకాదు; వారితో మాట్లాడడమంటే-ఏదో గతిలేక వాగడమేగాని, అభిమానపురస్సరమైన సంభాషణ మాత్రం ఎన్నటికీ కాదు..."-యిది ఒక గ్రంథభాగం. యిందులో 'అభిమానం' అనేపదం ఉన్నది అంత వరకు పోనక్కరలేదు కనీసం 'భావసహితమైన' ప్రసంగంకూడా కరువైపోతుంది. 'బేకన్'మహాశయుడు రచించిన ఈభాగం నాలో గత కొన్నివారాలనుండి కలత కలిగిస్తున్నది. ప్రియహృదయాల సన్నిహితత్వము ప్రియమైన సంభాషణలకొరకు నాలో తహతహ ప్రారంభమైనది. రంజిత్‌ను కలుసుకొని మాట్లాడడం అది ఎంత స్వల్పకాలమైనా-నాకిప్పుడు శాంతిని లభింపజేస్తుంది. అయితే- అధికారులకు యీవిషయంలో తొందరపడవలసిన అవసరంఏమున్నది...?

1942 అక్టోబరు 26

ఈవేళ పేరేడ్ జరిగింది. సూపరింటెండెంటు మామూలుప్రకారంగా అటూ ఇటూ కలయ తిరిగాడు. ఆసమయంలో 'రంజిత్‌తో ఇంటర్‌వ్యూ' విషయమై అతణ్ణి పృచ్ఛచేశాను. చివరకు అతడన్నాడు:"పదిహేనురోజులకొకసారి మీకొకతూరి, లేఖకొకతూరి, 'ఇంటర్‌వ్యూ'ప అనుమతి ఇవ్వగలను" అన్నాడు.సరి! ఇదే కొంతమంచిదే!

1942 అక్టోబరు 29

మేము కోరిన ఇంటర్వ్యూల విషయమై సూపరింటెండెంటు మళ్ళీ డిస్ట్రిక్టుమాజిస్ట్రేట్‌కు వ్రాసివున్నాడని_కొంతమంది తర్జన భర్జన చేసి

విచారించినవిూదట నేను తెలుసుకోగలిగాను. యిది-యిక్కడ వ్యవహారాలు నడిచేవిధానం. ముందుకు వెనుకకు నడుస్తూ వుండడమేగాని-'మనం ఈ పరిస్థితిలోవున్నాం' అనే విషయం ఏ ఒక్కడికీ అర్థం అవదు-సర్వమూ మామూలుగానే నడుస్తూవుంది.

1942 అక్టోబరు 30 ______

లేఖ ఆరోగ్యం ఈవేళ బాగానేవుంది. గడ్డలు యింకా అలాగే వున్నప్పటికిని ఆమె ఉత్సాహంగానేవుంది. జానకి ఈవేళ డిస్ట్రిక్టు జైలుకు వెళ్ళింది. ఆమె కేసువిచారణ అచ్చట జరుగవలసివున్నది. కాని రేపటికి కూడా ఆ విచారణ వాయిదాపడింది.—

గత రాత్రి మా శాలకు తిన్నగా ఆకాశంలో విమానాలు గిరకాలు కొట్టసాగాయి. సాయంకాలం ప్రారంభించి-తెల్లవారు ఝామున మూడు గంటలవరకు అవి గిరగిరా అలా తిరుగుతూనేవున్నాయి. చివరి దండు ఒక వరుస క్రమంలో వచ్చింది. వాటిని చూడటానికని నేను వేచికూర్చున్నాను. అవి సుమారు ఐదు వచ్చినట్లుగావున్నాయి; కాని, చీకటి చాలా దట్టంగా వుండటంవల్ల వాటిని సరిగా గుర్తుపట్టలేక పోయాను. అయితే యీవిమానాలు యిలా ఎందుకు తిరుగుతున్నాయో నాకు ఏమీ పాలుపోయింది కాదు; యిటీవల చిట్టగాంగుపై బాంబులు పడడానికి యీనాటి సంచలనానికీ ఏమైనా సంబంధంవున్నదో! ఏమో!-నాకు ఏమీ అర్థమైనది కాదు!!

1942 అక్టోబరు 31 ______

యీవేళ ప్రొద్దుట మేము 'టీ' త్రాగుతూవున్నాము. సుమారు 8-30 గంటలు అవుతుంది. యింతలో మేట్రన్ వద్దనుండి మాకు ఒక చీటి వచ్చింది. లేఖ, నేను రంజిత్‌ను చూడడానికి, ద్వారక్‌ను యిందిర కలుసుకోనడానికి-సరిగా 9-30 గంటలకు 'యింటర్వ్యూ' ఏర్పాటు చేయబడిందని ఆచీటీద్వారా కబురు...! యింకేం-లేఖ ఎగిరి గంతేసింది.

ఈవేళ "యింటర్వ్యూ" ఫలితంగా లేఖ ఉత్సాహం యినుమడించింది; అది ఆమెకు మంచిపనేచేసింది.-కాని నాకే అంత సంతృప్తికరంగాలేదు. పదిమందిలో రంజిత్‌ను కలుసుకోవడం అంటే నాకు అసహ్యం. అదేమిటో-నేను చెప్పవలెనని అనుకొన్న విషయాలన్నిటిని ఆసమ

యానికి మరచిపోతాను. ప్రత్యేకమైన ఏకాంతం కొంచెమైనా లేకపోవడంవల్ల నాకు కంగారు, తడబాటు, చీకాకు కలుగుతూవుంటాయి.

మావద్దకొన్ని పువ్వులకుండ్లు వున్నాయి. అవి అంత మంచి రకాలు కాకపోయినా—మొత్తంమీద వాటిని పువ్వులనడానికి ఏమీ ఘనాలేదు. మామనస్తత్వాలమీద ఈ పువ్వుల ప్రభావం చూస్తూవుంటే నాకు చిత్రం కలుగుతూ వుంటుంది. గోడకు ఆవలివైపున రంజిత్ పూలతోట బాగా ఏపుగా పెరిగి పుష్పిస్తున్నది. నిజంగా అతడు కొంతమనశ్శాంతి చేకూర్చుకొనడానికి ఆతోట చాలా సహాయపడుతున్నది. అతడున్నశాల—మిగిలిన జైలువలెనే— చాలా కిక్కిరిసివుంటుంది; నిరుత్సాహకరంగా వుంటుంది.

1942 నవంబరు 1

నిన్నరాత్రి గం. 11-30 లకు దీపం తీసివేసి, యిక పడుకుందామనుకుంటున్నాను. యింతలో వెలుపలిద్వారం తెరుస్తూవున్నట్లు ఏదో గొడవ బయలుదేరింది; ఎవరో ఒక నూతనఖైదీని తీసుకొని వస్తూవున్నట్లుగా మేట్రిన్ చెబుతూవుండడం వినపడింది. మేమంతా లేచి సర్దుకుంటున్నాము. పూర్ణిమ, యిందూలకు నిద్రాభంగమైనందులకు చాలా విసుక్కుంటూ పక్కలమీదనించి లేచారు. యింతలో ఆనూతనస్త్రీ మాశాల దగ్గరకు వచ్చింది. ఆమె ఎవరో కాదు, 'చింతామాలవ్యా'. ఆమె ఏదో పెద్దవుద్రేకంగా మాట్లాడుతూవుంది. ఆమె స్నేహితురాలొకామె కూడా అరెస్టయిందని, ఈజైలుకే వస్తూవున్నదని ఆమె ఆమాటల్లో చెప్పింది. ఈలోపుగా ఆమెకొక పరుపు అదీ సమకూర్చబడమై పోయింది; అంతట మేట్రిన్ వెళ్లిపోయింది. కాని పదినిమిషాలలో ఆమె ఆరెండవఖైదీ, 'విమలావర్మ'ను తోడ్కొని తిరిగి వచ్చింది.

ఈయిద్దరు యువతులు యూనివర్సిటీ విద్యార్థినులు. వారి జీవితంలో యిది ఒక పెద్ద సంఘటన! ఒక బ్రహ్మాండమైన అనుభవం!! అందుచేత యీవేళ జైలు అంతా తిరుగుతూ 'జైలు పక్షులు' ఐన ఆపాత ఖైదీలందరితో సంభాషించ నారంభించారు. కాని ఆఖైదీలలో చాలామంది ఖూనీలు చేసినవారని తెలుసుకొనడంతో వారిరువురు భయకంపితలైపోయారు.

1942 నవంబరు 2

యీరోజున 'పేరేడ్' జరుగుతూవుండగా సూపరింటెండెంటు చెప్పాడు: 'యీ జైల్లోవున్న భార్యాభర్తలకు ప్రతిపక్షందినాల కొకసారి ఒకరి నొకరు కలుసుకొని మాట్లాడుకొనడానికి ఒక అరగంటసేపు అవకాశం యీయబడుతుం'దని...! గుడ్డిలో మెల్ల...!

1942 నవంబరు 7

ప్రత్యేకంగా పేర్కొనదగిన విశేషాలు ఏమీ సంభవించివుండలేదు. కాని-నాకు యింటిమీద ధ్యాసపోయి, పిల్లల్ని చూడవలెననే కోర్కె నిక్కటమైంది. మాశాలలో వున్నవారందరికి పూర్ణిమ ఎర్రటి గాజులను బహు

మతిగా యిచ్చింది. వాటితో మేమంతా చాలా సురూపంగా కనపడుతున్నాము.

నిన్న రాత్రి గదులకు తాళాలు వేయడానికి ముందుగా మేమంతా కలిసి ఆ వెలుపలిదొడ్డిలో 'దీపావళి' పూజ చేసుకొన్నాము. మాశాలలలోను, ఎదురుగుండావున్న గోడమీద దీపాలను పెట్టుకొన్నాము.

సూపరింటెండెంటు 'పేరేడ్'కు తయారయ్యాడు. అప్పటికింకా మేము అందుకు సంసిద్ధులం కాలేదు. ఆదేమిటో అతడు ఎప్పుడూ ముందుగానే వచ్చి, మాకు ఎంతో అసౌకర్యాన్ని కలుగజేస్తుంటాడు. మాశాలకువున్నది ఒక్కటే పాకిదొడ్డి, ఒక్కటే కుళాయీని. ఉన్న మేమారుగురము వాటిని ఉపయోగించుకొని భళ్ళున తెల్లవారేలోగా తయారు కావడం అసంభవం. అందుచేత యికముందునుంచి 8-30 దాటితేనేగాని 'పేరేడ్' జరుగకూడదని అతనితో గట్టిగా చెప్పాము.-

పైగా-వాతావరణంకూడా యిటీవల దారుణంగా వుంటున్నది. రాత్రి 10 గంటలకు ప్రారంభమైన చలి ఉదయం 7, 8 గంటలయ్యేవరకు వొళ్ళు చిల్లులు పొడిచేస్తూ వుంటున్నది. అక్కడనుంచి క్రమేణ వేడెక్కి రోజంతా ఎండమాడ్చేస్తున్నది. యిన్నాళ్ళనుండి ఎండకు, వానకు, గాలికి బాహాటంగా తెరుచుకొనివుండే మాశాలకు ఈమధ్య అకస్మాత్తుగా జనపనార తెరలు కట్టేశారు. రాత్రింబగళ్ళు ఆతెరలు అలానే క్రిందకంటా వ్రేలాడుతూ వుండులాగుననే వుంచేస్తున్నారు.

1942 నవంబరు 10

జైలులో వుండటంవల్ల గత జీవితావలోకనాన్ని చేసికొనడానికి ఎంతో వ్యవధి వుంటుంది. అందులోను ఒంటరిపాటుగా వుండటంవల్ల ఎన్నో తీయని తలంపులు స్మరణకు వస్తూవుంటాయి. నాచిన్నతనపు రోజులు ఒకటి రెండు నాకు బాగా జ్ఞప్తిలోవున్నాయి. తదుపరి నాయౌవన జీవిత దినాలలో-నాసోదరుడు నిర్వహించిన ప్రముఖపాత్రను, ప్రభావాన్ని నేను ఒక్కనాటికిన్నీ మరచిపోలేను. నాకు యీజన్మతోనే భగవంతుడు అనుగ్రహించిన అన్ని మంచి విశేషాలలోను ఉత్తమోత్తమమైనది-నాసోదరుడు అని సగర్వంగా చెప్పుకుంటాను. అతని తోబుట్టువుగా జన్మించి, అతణ్ణి ప్రేమించి, అతణ్ణి బాగా అర్థంచేసుకొని, అతని చెంతనే

వుండగలగడం నాఅదృష్టానికి ప్రబల తార్కాణం. మరికొన్ని రోజులలో అతని జన్మదినం వస్తుంది. మరియొక పుట్టిన రోజు జైలులో గడిచి పోనున్నది. అతని మహత్తర జీవితంలో ఎన్నో ఉత్తమసంవత్సరాలు యిట్లే వృథాగా గడిచిపోతున్నాయి. అతడు గడుపవలసిన యీ నిరుపయోగావస్థల నన్నిటినీ చూస్తూవుంటే నాలో ఏదో తిరుగుబాటు ఉవ్వెత్తున పొంగుతూ వుంటుంది.

1942 నవంబరు 12.

ఏది ఎలావున్నప్పటికీ - నేననుకొన్నదానికంటె రోజులు త్వరగానే గడిచిపోతున్నట్లు వున్నాయి. దీనికి కారణం-లేఖ, యిందు నాతో వుండడమేనని నేను అనుకొంటున్నాను. నిజానికి వాళ్ళిద్దరు నావద్ద వుండడం వల్ల నాకు ఎంతో నైతికశక్తి సమకూరుతున్నది. అన్నయ్య క్షేమసమాచారాలు ఏమీ తెలియక నాకు ఏమీతోచటం లేదు. యుద్ధవార్తలు, యితర రాజకీయ వృత్తాంతాలు కూడా ఏమీ తెలియకపోవడం నాకుకొంత చీకాకు కలిగిస్తున్నది.

1942 నవంబరు 18

గత కొలదినాళ్ళుగా ఏదైనా వ్రాతామంటేకూడా నాకు బుద్ధిపుట్టకుండావుంది. నేనెంత కళాకళల మనిషిని కావడం ఎందుచేతో నాకు అర్థమవటంలేదు. నాచుట్టూ వున్నవాళ్ళందరూ-తమతమ జీవితాలను యథాతథంగా లభించినంతవరకు శాంతంగా గడుపుకొంటూవుంటారు; నడుపుకొంటూవుంటారు. ఏదైనా తామాశించిన దానికి వ్యతిరేకంగా జరిగినట్లయితే-అది తమ దురదృష్టమని సమాధానపడి ఏదో అనివార్యమైన శక్తిపై భారంవేసి, వూరుకొంటూవుంటారు. కాని నాతత్వంమాత్రం అట్టిది కాదు. నాలో ఏదో ఒకచిన్న అగ్నిపర్వతం - ఎప్పుడు బద్దలవుదామాఅన్నట్లు సిద్ధంగా వుంటుంది; సిద్ధంగా వుండడమే కాదు; నేను అనుకోకుండానే అతితరుచుగా బద్దలవుతూవుంటుంది. అంతటనాకు వళ్ళుమండి పిచ్చికోపం వస్తూవుంటుంది. వెంటనే నాఅసహాయతను చిరబాడుతూచుట్టు పక్కలవాళ్ళమీద చర్రున లేస్తూవుంటాను; యిక్కడివి అక్కడ, అక్కడివి యిక్కడ చెబుతూవుండే చాడీలమారీలమీద [illegible]

జీవనంలో ఈరకంగానైనాకూడా తప్పని సరిగా ఒకశాఖగా వుంటూ వుంటాయి—నిప్పులు కక్కుతూను—యిక్కడవుండే ఈకలపరిస్థితులకు అల వాటుపడి, సుతరామూ సర్దుకుపోలేక పోతున్నాను. పోనీ-యిక్కడి పరి స్థితులను యథాతథంగా స్వీకరిస్తూ, మనకెందుకులే అనుకొని సమాధానపడి ఊరుకోనూలేక పోతున్నాను. సరే...”

రంజిత్‌ను చూడడానికని ఆ 14 వ తేదీకోసం ఆతురతగా ఎదురు చూస్తున్నాను. ఆరోజున అన్నయ్య పుట్టిన రోజుకూడాను, అందుచేత నాకు ఎంతో ఆనందంగావుంది. రంజిత్‌ను కలుసుకొనడానికి సరిగ్గా 9 గంటలకు ఏర్పాటైంది. కాని జైలు అధికారుల మామూలు మందకొడి వ్యవహారం మూలంగా కొంత అనవసర జాప్యం జరిగింది. “యింటర్‌వ్యూ” సమాచారాన్ని వారు 8-30 గంటలకు రంజిత్‌కు తెలియపరచారు; అందు వల్ల అతను పదిగంటలకు కాని ‘జైలు ఆఫీసు’కు రాలేనని కబురు పంపించాడు.

సుమారు గం. 9-15 లకు ‘రీటా’ జైలుకు వచ్చినట్లు కొన్ని గుసగుసలు నా చెవిని పడ్డాయి. మా యింటివద్ద ఏదో ప్రమాదకరమైన విషయం జరిగినట్లు-ఆసందర్భంలో నా సలహా కావలసివచ్చినట్లు, అందుకోసం నాతో మాట్లాడిపోవాలని ఆమె వచ్చినట్లు నాకు తెలిసింది. ప్రాకార ద్వారంవద్ద ‘రీటా’ వున్నదేమో చూదామని ప్రయత్నించాను; కాని ఆమెను చూడటానికి ప్రత్యేకమైన అనుమతి కావలసివుంటుందని నేను కలలోనైనా అనుకోలేదు. సూపరింటెండెంటు కార్యాలయానికి వెళ్లి ‘రీటాను చూడవచ్చునా?’ అని అతణ్ణి అడిగాను. వెంటనే అతను ‘టెలి ఫోను’ ద్వారా డిప్యూటీ మాజిస్ట్రేట్‌తో సంప్రదించి - “వీల్లేదు” అని ప్రత్యుత్తరమిచ్చాడు. యింతలోపుగా నా ఆతురత నన్ను మించిపోయింది. రీటాను నా చేతుల్లో ఎత్తుకొని కొంతసేపు ఉంచుకోవాలనే నా ఆశ నన్ను ముప్పిరిగొన్నది. ఏదో పెద్ద ఆతురతతో నన్ను కలుసుకోవాలని యిన్ని మైళ్ళు ప్రయాణంచేసి వచ్చి, ఆశాభంగంపొంది మనోవైక్లబ్యంతో రీటా యింటికి తిరిగిపోవాలి...! ఈ ఆలోచన దుర్భరమైపోయింది; నన్ను తల్ల కిందులు చేసింది. నాలోనుంచి దుఃఖంపొంగి పొరలబోతున్నది, కళ్ళ నీళ్ళు ప్రవాహంలా కారిపోయింది... యింతలో రంజిత్ చక్కా వచ్చారు; దర

హాసంతో, ఉత్సాహంగా నన్ను సమీపించి-"ఏమిటి విజయ్! ఏమి అలా వున్నావు? యింటివద్దనుంచి ఏమైనా చెడువార్త వచ్చిందా? "అంటూ తెల్లబోయి అడిగారు, నా భుజంమీద చేయివేసి, నా కళ్ళలోకి చూచారు; నేను వికలనై పోయాను. అయినా అంతలోనే తెప్పరిల్లి-విషయం చెప్పాను. ఆయన ఆశ్చర్యపోతూ కొంత ఉద్వేగంగా యిలా అన్నారు." ఇటాను చూడడానికి అనుమతి నివ్వమని నీ అంతట నీవే కోరినావని చెబుతున్నావా? మనమీద దూతల్లా పెట్టబడిన ఈ చిల్లర ఉద్యోగులనుంచి ఎట్టి సదుపాయాలను మనమాశించకూడదని నీతో నేను ఎన్నోసార్లు చెప్పివుండలేదు? ఏవేవో వెర్రిమొర్రి ఆశలు నిన్ను లోబరుచుకోవడానికి నీవు ఎట్టి అవకాశాలు ఇవ్వకూడదు. ఇతరులవద్దనుండి ఉపకారాలు పొందవలెనని ఆశించడానికి నీవు చిన్నపిల్లవుగావు సుమా...! కృపాకటాక్షాలకు. ఉపకార ఉపాయనాలకు ఈనాటి పోరాటంలో ఆవంతైనా అవకాశం లేదు. తెలుసునా!... ధైర్యం వహించు; భీరురాలవు కాబోకు..."

—ఇంతే కాదు; యింకా యిచట వ్రాయనవసరంలేని మాటలు కూడా అన్నారు. అయినా కొందరు జైలు అధికారులు ఆఫీసు లోపలికి వస్తూ, పోతూ ఈమాటలు విని లోలోపల ఆనందించారు...! ఈ జైలు వాతావరణంలో మన మెన్నడు ఆశించని రవంతమంచితనం వుంటుందని అనుకోవడం ఆశ్చర్యం కలిగించక మానదు.

సరే-రంజిత్‌తో 'ఇంటర్‌వ్యూ' ఉండవలసిన విధంగాగాక వేరొక మాదిరిగా జరిగిపోయింది. తాత్కాలికంగా నన్ను లోగొన్న ఆ దౌర్బల్యానికి నాలో నాకు చాలా సిగ్గయింది; నాయెడల అపారమైన అభిమానమున్న-రంజిత్‌కు కూడా అంతలో ఆగ్రహం కలిగింది...!

194 నవంబరు 19

మొన్న శనివారంనాడు మొదలుకొని మంగళవారంనాటి వరకు మేట్రిన్, భర్తకు ఏదో శస్త్రచికిత్స జరుగనుండడంవల్ల సెలవుమీద వెళ్ళింది. ఆమె లేని సమయంలో-బోతాజు సతి-మామూలు ధోరణిలో ఆమె అధికారాన్ని, తన అధికారాన్ని కూడా చెలాయించడం మొదలు పెట్టింది.

నిజంగా ఆమె ఒక విషసర్పం వంటిది; అక్షరాల ఆ పెద్ద పొట్ట మీద పాకుతూ వున్నట్లే నడుస్తుంది. రాజకీయ ఖైదీల వద్దనుండి ఏమైనా భోగట్టా కావాలంటే — మెల్లిగా చప్పుడు లేకుండా మావద్దకు చక్కా వస్తుంది. తరువాత మేట్రిన్ మంచితనాన్ని సంపాదించాలని, మమ్మల్ని గురించి— ఏవేవో కల్పిత గాథలను ఆమె ముందు వెళ్ళబోస్తుంది. ఆమెకు కొంచెం బెదురు కలుగునట్లుగా నేను ప్రవర్తించినంతసేపూ ఆమె నా కాళ్ళ బేరంలోనే వుంటుంది. ఆమెకాక ఆమెనొక 'మనిషి'గా భావించి నడిచినట్లయితే మాత్రం నా నెత్తికెక్కి కూర్చుంటుంది.—లోపలవుండే విషపుటాలోచనలకు సరిగ్గా సరిపోయిన బాహ్యశరీరాకారం కల మనిషి— నేను చూచినంతవరకు ఈమె ఒక్కతే...! ఆమె శరీరాకారము ఛాయవున్నట్లుగానే ఆమె బుద్ధులుకూడా నల్లచేవమానును పోలివుంటాయి...!!

ఈవేళ మేట్రిన్ వచ్చి-రేవానగరంనుండి నలుగురు రాజకీయ ఖైదీలు రాబోతున్నారని, వారుకూడా మేమున్న శాలలోనే వుంటారని చెప్పింది.—అయితే—యిక దేవుడే మమ్మలను కాపాడాలి...!

1942 నవంబరు 20 ———

నిన్న యిందిర పుట్టిన రోజు. పక్షందినాల కొకసారి యిచ్చే 'యింటర్‌వ్యూ' రోజు నిన్న-అందుచేత ఆఫీసులో—ఆమె ఫెరోజ్‌ను కలుసుకొని, ఎంతో ఆనందంతో తిరిగి వచ్చింది. మధ్యాహ్నం పూర్ణిమ మమ్మలనందర్ని 'టీ'కి పిలిచింది-మాశాలలో పూర్ణిమ ఉండే ఆమూలను మేమంతా సమావేశమై చాలా హాయిగా, ఉల్లాసంగా గడిపినాము.

రేవానగరంనుండి రావలసిన స్త్రీలు అనుకున్నట్లుగా యింకా రాలేదు; ఏక్షణంలోనైనా వారు రావచ్చు...!

ఈవేళ అకస్మాత్తుగా ఓవిశేషం సంభవించింది.—మేట్రిన్ మమ్మలను విడిచి వెళ్ళిపోతుందట.-యిన్‌స్పెక్టర్ జనరల్ వేరొక క్రొత్త మేట్రిన్‌ను యిక్కడ నియోగించాడట! నూతనంగావచ్చే ఆమె ఈనగరంలో వుండే ఒక డాక్టరు ఈవార్త అందరికి అసంతృప్తిని కలిగించింది. మేట్రిన్ కూడా అప్రీతిగా కనపడింది. ఏదో తానొక ఉద్యోగంకోసం అర్జీపెట్టుకొన్నట్లు-దానిని అధికారులు నిర్దయగా త్రోసివేసినట్లు ఆమె బాధపడజొచ్చింది.

1942 నవంబరు 27

రేవానగరంనుంచి స్త్రీలు నిన్న మధ్యాహ్నం జైలుకువచ్చారు; నలుగురు పెద్దవాళ్ళు, ఏడు సంవత్సరాలు, రెండు ఏళ్లువయస్సుగల యిద్దరు ఆడపిల్లలూను. సామానంతా వెనుక దిగవిడచి దారంతా లారీలో వచ్చారు; చివరకు పడుకొనేందుకు పరుపైనా వారికిలేదు. రేవా జైలు అధికారులు ప్రయాణానికి సిద్ధం కావడానికికూడా వారికి వ్యవధి నివ్వలేదని వారు చెప్పారు. తామిక్కడ పడవలసిన కష్టాలను గురించి చెప్పుకుంటూ వారు రోజంతా గడిపివేశారు-వారిలో ఒకామె - రాజకీయేతర చర్యలవల్ల పోలీసులకు పాతచుట్టమే... ఆమె అంటే కూడావున్న యితర స్త్రీలకు సుతరామూ గిట్టదు... ఆమెవిషయం-అదొక చిత్రమైన కథ...!

అవతల శాలలోవున్న మహాదేవి, రామ్‌కాలి యిద్దరున్నూ నాతో వుంటానికి వచ్చారు; రేపటినుండి నావంటశాలలోనే వారికూడా వంట వండి, భోజనం చేస్తారు.

పిల్ల లిద్దరు-శాలలో మేమున్న భాగాన్ని చక్కగా అలంకరించడం లోనిమగ్నులై ఎక్కడా ఊపిరాడకుండా వున్నారు. మాశాలలో ప్రతిభాగానికి వారొక పేరు పెట్టారు. ఇందు తానున్న భాగానికి 'చింబరాజో' అని పేరు పెట్టింది.-లేఖ తానున్న భాగానికి 'బీన్ వెన్యూ' అని నామకరణం చేసింది. అట్టి పేరు పెట్టడానికి కారణమేమంటే-వెనుక నేను ఆక్రమించుకొన్న స్థలమది; బహిఃప్రాకారద్వారం అచటికి కనపడుతుంది. ప్రస్తుతం నేనున్న భాగానికి-"వాల్ ఫ్యూ" అని పేరు పెట్టకతప్పలేదు; ఏమంటే-అంతకంటే దానికి ఏ ప్రత్యేకతా లేదు కాబట్టి...! మాముగ్గురికీ మధ్యగా ఊదారంగుపాతకంబళీ పరిచాము. అది చాలా పురాతనపుది... వెనుక 'శిశుసంరక్షణశాల'లో అది నేలమీద పరచివుండేది; నేను నాపయనములోచుట్టి దానిని నావెంట తెచ్చుకొన్నాను. కంబళీవున్న ఆమధ్యస్థలాన్ని "డ్రా-డ్రాయింగ్ రూమ్" అని పిలుస్తున్నాము. అచటనే మేము భోజనాలు చేస్తాము; తోచనప్పుడు కూర్చుని కబుర్లు చెప్పుకుంటాము; రాత్రిలప్పుడు చదువుకొంటాము.

యిందు, లేఖ-యిద్దరు అదృష్టవశాత్తూ మంచి మంచి మనుషులతో చనవుకు పెట్టిపుట్టారు, అందుచేత సాయం సమయాలు- ఎప్పుడోకాని-

నిరుత్సాహంగా వుండవు. శేషప్పలో కొంచెం కొంచెం మిగిల్చి - 'బ్లూ-డ్రాయింగ్ రూమ్'లో సాయంత్రంలోనే ఓ చిన్న విందు చేయాలని వాళ్ళు ప్రయత్నిస్తున్నారు. చేయబోయే ఆవిందులో చేయవలసిన వంటకాలు ఏమిటా? అని నాకు ప్రతిదినము, ఎంతో ఉత్సాహంగా చర్చిస్తున్నారు. ఆవంటకాల వివరాలను ఫ్రెంచి భాషలో వ్రాయడమా; మానటమా అన్న విషయమే వారికింకా ఒకపట్టాన తేలలేదు—

జైలుపిల్లికి—'మెహిటబెల్' అని యిందు పేరుపెట్టింది. దానికి నాలుగు పిల్లలున్నాయి. ఆపిల్లికూనలను చూచి యిందుకు, లేఖకు, కొంత విసుగు జనించక తప్పలేదు. యికనుండి మా రేషన్ పాలలో కొంత భాగము ఆ పిల్లికూనలకు, తల్లికి కూడా పోయవలసి వుంటుంది. అయితే— ఈ పిల్లికూనలవల్ల యికనుండి ఓ పెద్ద గొడవ, అసౌకర్యాలు తప్పక కలుగుతవి, అని నాకు కొంత విసుగు జనించింది—కాని—జైలులో యిట్టి గొడవ కూడా ఒక్కొక్కప్పుడు చాలా అవసరమవుతూ వుంటుంది.—ఏమంటే ఈ జైలులో ఏమీతోచక మనస్సు గంగవెర్రి లెత్తుతూ వుండే సమయంలో ఈలాటి పిల్లుల అల్లరి దానికి కొంత అడ్డకట్టు వేయడానికి, అన్యధ్యాస కలగడానికి ఉపయోగపడుతుంది.

కనపడిన ప్రతి వస్తువుకూ ఏదో ఒక పేరుపెట్టడం యిందు లేఖకు అలవాటైపోయింది. లాంతరు, బల్ల, పరుపు, చివరకు మొన్న కింద పడి మూతి విరిగిన ఆ తలనూనెసీసాకు కూడా వాళ్ళు ఏదో పేరుపెట్టేశారు. నూనెసీసా పేరేమంటే—'రూపర్-ది హెడ్‌లెస్ ఎరల్.' లాంతరు పేరు "లూసిఫర్"-వీటి పేర్లన్నిటిని జ్ఞాపకం వుంచుకోవడం నాకు చిక్కుగానే వుంటున్నది; కాని వాళ్ళకు మాత్రం ఈ బాధ లేదు.—ఈ పేర్ల గొడవతో వాళ్ళు ఎంతో ఆనందాన్ని తెచ్చుకొంటూ, సరదాగా కాలాన్ని పుచ్చ కలుగుతున్నారు.

గదులకు తాళాలు వేసిన తరువాత-వాళ్ళు నాటకాలను - తలకొక పాత్రను తీసుకొని చదువుతారు.. నేను ప్రేక్షకురాలుగా వుంటాను. యిది చాలా సరదాగా వుంటోంది.

నైనీ జైలు గోడలు చాలా ఎత్తుగా వుండి, మనుష్యుల్ని బాగానే కాపలా కాస్తూవుంటాయి.; అయినా వార్తలు మాకు చేరిపోతూనే వుంటాయి.—

మొన్న రీటా యిక్కడకు వచ్చినప్పుడు—ఆమెను మేట్రిన్ యింటిలో నాకోసం ఎదురుచూస్తూ వుండమన్నారట. ఆ రోజున రంజిత్‌తో నాకు 'యింటర్ వ్యూ' వున్నది. యింటర్ వ్యూ కోసం నేను పాఠశాలనుండి పురుషులుండే ఆ ప్రధాన బంగాళాకు వెళ్లాలి-మాశాలను, ఆ బంగాళాకు మధ్యను వున్న రోడ్డుమీద నేను నడిచి వెడుతూవుంటే-రీటాకు నేను కనబడతా నేమోనని అధికార్లు అలా చేశారట! జైలు అధికార్లు తలవనితలంపుగా ఎప్పుడు ఏమి జరిగిపోతుందో అని అమితభీతితో జీవిస్తూవుంటారు. ఏదో కనికట్టుజరిగినట్లుగా నేను, రీటా కలుసుకొంటామేమో అని వారు భయపడివుంటారు.

ఏది ఏమైనప్పటికిని ముసలి ఉపాధ్యాయిని బోతాజానతి మాత్రం-రీటాకోసం కబురుపంపింది-కాని ఆమెవున్న గదినుండి బైటవరండాలోనికి రాకుండా వుండాలని గదికి బైటతాళం వేయబడివుంది-అందువల్ల 'రీటా' చాలా భయపడ్డదని, ఆమె మనస్సు చెదిరిపోయి, యింటికి తిరిగి వెళ్లిపోవునప్పుడు సుస్తీగా కనపడింది.

యిదంతా నిజానికి మాకు ఆశ్చర్యం కలిగించే విషయం కాకపోయినా-ఈజరిగినదంతా వినేటప్పటికి నాకు ఒళ్లు మండుకుపోయింది. కాని యిందుగురించి మేట్రిన్‌ను అడిగి ప్రయోజనం లేదు-'అబ్బె-నేనేమీ ఎరగను' అంటుంది ఆమె—

1942 నవంబరు 28

రంజిత్‌తో ఈవేళ 'యింటర్ వ్యూ'-'ఋతు-సంహారము' గ్రంథానువాదాన్ని అతడు పూర్తిచేశాడు. ఆ అనువాదంలోని కొన్నిభాగాలను నాకతడు చదివి వినిపించాడు. అనువాదం చాలా హృదయంగమంగా వుంది.

1942 డిశెంబరు 4

మన దేశంలో మానవ మనస్తత్వాలు చాలా సుళువుగా కోపఘూర్ణితాలైపోతూవుంటాయి. ఎందుచేతనో! కొందరు ఎప్పుడూ చిరచిరలాడుతూనే వుంటారు. మరికొందరు ఏదో తాము తక్కువ వారమనే అల్ప స్వభావంతో బాధపడుతూవుంటారు. అట్టివారి ముఖాలు చూడడం అసహ్యంగావుంటుంది.

చూస్తూచూస్తూవుండగా ఈవేళ జైలులో ఓ పెద్ద హడావిడి బయలుదేరింది-'ఓవర్ సీర్' అను నతను ఎవరో జైలు తణిఖీకి వస్తాడట! మేట్రిన్ చెప్పింది. జైలును 'ఓవర్ సీర్' ఎందుకు తనిఖీ చేయవలసి వచ్చిందో-ఎంత ఆలోచించినా నా ఆలోచనకు అందిందికాదు. ఓవర్ సీర్ అంటే-కూలీలను క్రమంగా వుంచే ఒక విధమైన మనిషి అని నేను అనుకొంటూ వుంటాను.

1942 డిశెంబరు 6

యీవేళ నాకేమీ తోచక మనస్సు ఏదో వికలంగావుంటే-ఆవృద్ధుడు 'మారుతి'ని పిలిచి, కొంచెం కబుర్లు చెప్పమన్నాను. కోరగానే అతడు వచ్చాడు. గౌరవమర్యాదలు తెలిసివున్నవాడు కనుక-అతడు గౌరవంగానే కాస్సేపు ఆకబుర్లు ఈకబుర్లు చెప్పి నాకు కొంత తోపింప జేశాడు. అతనికి నేను కృతజ్ఞురాలను. హృదయ దౌర్బల్యం కలవాళ్లంటే అతనికి గాఢమైన సానుభూతివుంది.

ఆ ముసలిది-వెర్రికోపం కారణంగా గత మూడునాళ్ళుగా అనవసరంగా ఉపవాసాలుచేస్తోంది. నిన్న నాశాలవైపువస్తే, కూర్చోబెట్టి గృహధర్మాలకు సంబంధించిన నాల్గు మాటలు చెప్పాను. కొంచెం నచ్చచెప్పేటప్పటికి ఉపవాసాన్ని ఉపసంహరించడానికి సమ్మతించింది. అబ్బో ముసలిదైనా-ఆమె చాలా గట్టి మనిషి.

1942 డిసెంబరు 8

ఈ వంటకట్టెలకోసం, బొగ్గులకోసం, నేను ఎడతెరిపి లేకుండా అవస్థపడవలసి వస్తున్నది—అవి ఏమాత్రం వచ్చినప్పటికి - పాపం దుర్గి ఎల్లాగో వాటితో కాలక్షేపం చేస్తున్నది - వంట చేసుకొనేవేళ అయ్యేటప్పటికి ఆమె ఈసమస్య చిక్కుతీసి ఎల్లాగో మమ్మల్ని గట్టెక్కిస్తోంది. యిది ప్రతి దినమూ ఓ సమస్య అయిపోతుంది. దీనికితోడు ఈ రోజున వంటచెరకు లేని కారణంచేత మేము వంటకాలు తగ్గించుకోవలసివచ్చింది. శోచనీయం!! యింతేకాదు_మాశాలలోని వాతావరణం చల్లగా ముద్దకట్టుకొనిపోయి వుంటున్నది. _"జీరో టెంపరేచరుకు యింకా కొన్ని డిగ్రీలు తక్కువే...! అదృష్టవశాత్తూ నేనున్నవైపు తడకలు పొద్దుకెదురుగా వుండడంవల్ల వీపు అటువైపు పెట్టి కొంచెం వెచ్చగా వుండగలుగుతున్నాను. ఏమిచిత్రమయజీవితము!!

1942 డిశంబరు 9

మొన్నటి రోజున కమీషనరు అకస్మాత్తుగా జైలులోకి వచ్చాడు ఆరోజున, నిన్న పొద్దుట, యీవేళ ఉదయం కూడా చలి విపరీతంగా వుండి యివతాళించేస్తోంది.—యీమధ్య అలహాబాదులో శీతోష్ణస్థితి 50 డిగ్రీలు వుంటున్నదని_ఈవేళ పేరేడ్ సమయంలో సూపరింటెండెంటు చెప్పాడు. అందుచేత నేకాబోలు చలినీళ్ళస్నానం చేయడమంటే నాకు బుద్ధిపుట్టకుండావుంది. స్నానంచేయకుండా యిలా వంటిమురికితో ఎలావుండగలుగుతున్నానో నాకే చిత్రంగావుంది...!

సెక్యూరిటీ ఖైదీలు, ఒకటి, రెండు, మూడు తరగతులుగా విభజింపబడివుండేవారు. ఈవిధానం ఈ 'నైనీ' జైలులో మాత్రమే అమలులోవుంది. యిప్పుడాపద్ధతిని ఎత్తివేశారు. యిదివున్నన్నాళ్ళు యిచట జైలు ఉద్యోగాలు తమతమ సౌకర్యాన్ని బట్టి చట్టనిబంధనలకు తోచిన వ్యాఖ్యానాలు చెబుతూ వుండేవారు... అందుమూలంగా వారికేమి ప్రయోజనాలు సిద్ధించేవో ఆభగవంతుడికే తెలియాలి...?

1942 డిసెంబరు 10

యింతకు పూర్వం_అంటే-రాత్రి 9 గంటలవుతుంది_అవతలిశాలలో పెద్ద గలభా బయల్దేరింది. చివరకు తేలిందేమంటే-ఆ 'ఛాందసపు మనిషి' తలకాయను యినపఊచలకేసి కొట్టుకుంటోంది. - రక్తం వచ్చేదాకా అలా కొట్టుకున్నది. జోరా, సాలమన్ సతి_యిద్దరు 'మ్యాటీలా' వుండి కూడా, దానికి భయపడి_ఏమీ చేయలేక పోయారు.

1942 డిసెంబరు 12

యీవేళ రంజిత్‌తో 'యింటర్‌వ్యూ' వున్న రోజు. సరిగా పది గంటలకు ఈసమావేశం జరుగవలసివున్నది. కాని యిప్పుడు గం|| 10-50 నిమిషాలైనా-యింతవరకు మేట్రిన్ రాలేదు; వచ్చే సూచనలైనా కనపడటంలేదు. ఈజైలు ఉద్యోగులు మానవత్వాన్ని, మనస్తత్వ ప్రకృతుల్ని యిలా ఎందుచేత మరచిపోతూవుంటారో నాకు ఆశ్చర్యం కలుగుతూ వుంటుంది. ఒక్క చక్కని సదాలోచన చాలు-మనిషికి, ఎంతో ఉత్తేజాన్ని ఉల్లాసాన్ని కలిగించడానికి...!

నేడు 'బక్రీద్' పండుగ__

1942 డిసెంబరు 19

నాకు సోమరితనం ఎక్కువైపోతోంది. నాల్గు పంక్తులు యిలాంటివి వ్రాయడానికైనా ఎంతో బలవంతము. ప్రయత్నము కావలసివస్తోంది. క్రిందటిదఫా వ్రాసిన తరువాత నాకీ బదకాన్ని పెంపొందించే పరిస్థితులే యిచట సంప్రాప్తమైనాయి. 'ఆ ముసలమ్మ' మమ్మల్ని వదలి_తాను అలవాటు పడిన అవతలిదొడ్డిలోకి వెళ్ళిపోయింది. యికనుండి ఆమె అచ్చటనే వుండ నిశ్చయించుకోవడం_నిజానికి మాకొక పీడ వదలి పోయినట్లైఅయింది. పాపం ఆ ముసలమ్మ యిక్కడవుండే సౌకర్యాలను కొన్నిటిని యిక వదులుకోవలసి వస్తుంది; అయితే-అటువంటి ఆడదానికి ఎవరు మాత్రం ఏమి సహాయం చేయగలుగుతారు...!

రామ్‌కాలి, మహాదేవి-యిద్దరు యీవేళ ఉదయం అకస్మాత్తుగా విడుదల చేయబడ్డారు. సాయంత్రం 'కాంతి' కూడా అట్లే విడుదల చేయబడింది.

నేను మేట్రిక్ పుట్టినరోజు

1942 డిసెంబరు 21 ———

వ్రాయడానికి కొత్త విశేషాలు ఏమీ లేవు జీవితం—యథాలాపంగా క్రమబద్ధమైన వృత్తాలలో జరిగిపోతోంది.—కాని—తలకాయనొప్పులు రావడం నాకు ఒక అలవాటు ఐపోతోందా—అని ఆశ్చర్యం కలుగుతున్నది.

194 డిసెంబరు 31 ———

నాలో బద్ధకం, యింకా బలపడి పోతోంది.

మొన్న శనివారంనాడు మేము రంజిత్‌ను కలుసుకొన్నాము. లేఖపై నేరం మోపించడానికిగాను పోలీసుల కేమీ ఆధారం దొరకలేదని, అందుచేత ఆమెను వదిలి పెడతారని చెప్పుకొనడం మేము విన్నాం అప్పుడు. కాని యిందుకు రవంతైనా ఆధారం వున్నదని మాత్రం నేను నమ్మలేక పోతున్నాను—అయితే, తార, రిటాలను స్మరించుకొని యీ వదంతి నిజం కాకూడదా అనికూడా నేను అనుకొన్నాను. యింటివద్ద వాళ్ళిద్దరికీ తోడుగా లేఖ కూడా వుండడం నిజంగా ఎంతైనామంచిది.—

గదులకు బీగాలు వేసిన తరువాత లేఖ, యిందిర కలిసి పూర్ణిమను "బాత్‌రూమ్"లో విందుకు ఆహ్వానించారు. గతకొన్నినాళ్ళనుంచి, రేషన్‌లో కొంచెం కొంచెం మిగిల్చి ఈవిందుకోసం వాళ్లు ఆయత్తపడుతున్నారు. కాని మాబల్ల గుడ్డలు మాత్రం ఆకర్షణీయంగాలేవు. తరుచు వాటిని ఉతుకుకోవడంవల్ల అవి నీరుకావిరంగుగా మారిపోయాయి. పింగాణి పళ్లాలు, కత్తులు ఒక్క భోజనానికి సరిపడ్డవేవున్నాయి. ఫోర్కులు మాత్రం మనిషి కొక్కొక్కటివున్నాయి. మాకు పెద్ద కత్తి ఒక్కటే వున్నప్పటికీ—మంచి విందునే సమకూర్చుకోగలిగాము; ప్రతిదినము తినే భోజనంకంటె—నేడు మాకొక 'మంచి' భోజనం మాకు లభ్యమైంది.—

గత 23వ తేదీ మొదలుకొని కలకత్తా నగరంమీద విమాన దాడులు జరుగుతున్నాయి; వాటిలో కొన్ని చాలా ప్రమాదకరమైనవికూడాను.

కొన్నాళ్ళ క్రితం మిస్ విలియమ్స్ మమ్మల్ని చూడడానికి వచ్చింది. ఆమె 'జైలు విజిటరు'. వచ్చేటప్పుడు బండెండు గులాబీ పువ్వులు, మల్లెలు మొదలైనవి పట్టుకొని వచ్చింది. ఆమె మెత్తని హృదయంగలది;

సరదామనిషి ని-మాట్లాడుతూవుంటే — ఎంతో హాస్యరసం చిప్పిలుతూ వుంటుంది.

చింతా మాలవ్యా-ఆమె రెండు నెలల జైలుశిక్ష నిన్నటితో ముగియడంవల్ల నిన్న విడుదల చేయబడింది.

ఈనాటితో 1942 సంవత్సరం ముగిసిపోతుంది.

నిరుడు ఈ రోజుల్లో నేను కాకినాడలో వున్నాను. లేఖ, తార, నావెంట వున్నారు. రిటా మాత్రం బొంబాయిలో రంజిత్ వద్ద శెలవు రోజులు గడుపుతోంది. అంతకు ముందు సంవత్సరం ఈ శాలలోనే వున్నాను. ఈ తడక దగ్గర కూర్చొని, నిశిరాత్రిలోకి చూస్తూ పాతయేడు నుండి-కొత్తసంవత్సరంలోకి ప్రవేశించాను.

ఏండ్లు ఎంత త్వరిత గతిని పర్యవసిస్తూ వుంటాయి! మన మనోఫలకాల మీద ఎటువంటి భావాలను, సంఘటనలను అవి మధించి వుంటాయి!! ఇక ఈ 1943 సంవత్సరం మనకోసం ఏయే విశేషాలను గుప్తపరచివున్నదో కదా అని నాకు ఆశ్చర్యం కలిగింది. వెనుకటికంటే అధికమైన విచారము, బాధలు వున్నాయో! లేక ఆశ యలక్ష్యము కొద్దిగానైనా దృగ్గోచరమవుతుందో!! అది ఏమైనప్పటికి—ఆ భవిష్యత్తును ధైర్యంగా ను, ప్రతిష్ఠాకరంగాను మనం ఎదుర్కోవాలని — నేను భగవంతుని ప్రార్థిస్తున్నాను.

ఆనందభవనంలో ఒంటరిగావున్న నాచిన్ని బిడ్డలవైపు నా ఆలోచనలు, దృష్టి వెనుకటికంటె ఎక్కువగా తరుచుగా లగ్నమవుతూ వున్నాయి. కాని వాళ్ళు ధైర్యంగాను, గౌరవనీయంగాను వుండగలుగుతారనే విశ్వాసం నాకు వుంది. ఆ విశ్వాసమే నాకు కొంత సహకారి వుతూవున్నది.—

1943—నూతనసంవత్సరాది

సచ్చిదానంద మాశించి సాధనమున
మాటికిని నాయెడంద యారాటపడును
అదియు చిక్కదు — నేనును నటమటింతు
నాయగోచరమైన బ్రహ్మము స్మరించి.

లేరు నెయ్యులు బాంధవుల్ లేనె లేరు
నేను సాగించునట్టి యన్వేషణమున
కాని యొకమారు కనుంగుదు - కానుపించు
నంతలో నీ చరాచరమైన జగము.

జైలు అధికారులు మాకీవేళ ఒక వార్త తెలియజేశారు.

"కాంగ్రెసు కార్యకారిణీ సభ్యులు తమ కుటుంబీకులతోటి - స్వకీయమైనవి, సంసార సంబంధమైనవి — అయిన విషయాలమీద ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుకోవడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. శ్రీమతి విజయలక్ష్మీ పండిట్‌కుగాని, ఇందిరాగాంధీకిగాని అట్టి ఉత్తరాలేమైనా వచ్చినట్లయితే వారికి అందజేయబడుతవి; తిరిగి వారు ప్రత్యుత్తరాలను వ్రాయదలచుకొన్నట్లయితే — పైనిబంధనలననుసరించి — అసలు విషయాలను గురించి మాత్రమే వ్రాసుకోవడానికికూడా ప్రభుత్వం అనుమతిస్తుంది..."

—దీని అంతర్యమేమీ నాకు బోధపడలేదు. ఇద్దరు వ్యక్తులు ఒకరితో ఒకరికి సంబంధంలేకుండా వేర్వేరు జైళ్ళలో ఆరు మాసములనుండి వుంటూ, ఇతరులతో ఏలాటి ప్రమేయమూలేక - సంసార విషయమైన వర్తమానాలు తెలియకుండా వుంటూవున్నప్పుడు - వారు కౌటుంబిక సమాచారాలను గురించి ఒకరికొకరు ఉత్తరాలను ఏమి వ్రాసుకోగలుగుతారో దురూహ్యంగావుంది. అయితే - 'ఇది ఏమిటి?' అని అడిగేతత్వం కాదుగా మాది...!

ఖైదులోవున్న పిల్లలకు అప్పుడప్పుడు మేము భోజనం పెడుతూ వుంటాము. వాటికోసం వాళ్లు తరుచు ఎదురుచూస్తూవుంటారు; మావద్దకు వచ్చే ముందు శుభ్రంగా ఒళ్లు కడుక్కొని; శుచిగా వస్తూవుంటారు.-

నాశాలకు ముందునైపున ఒక చిన్న డేరావంటిది వేశాను. దానిని నేను వంటశాలగా ఉపయోగించుకుంటూ వుంటాను. ఆపిల్లలు వంటశాల వద్దకు వచ్చి నేను వంటవండుతున్నానో లేదో కనిపెడుతూవుంటారు. కూరగాయలను బాగుచెయ్యడంలోను, బియ్యం కడగడంలోను వాళ్ళు నాకు సహాయంచేస్తూ వుంటారు. చక్కని భోజనం చూచి వాళ్ళుపడే ఆనందం గమనించడానికి ఎంతో సరదాగావుంటుంది. వాళ్ళు చాలా మంచిగా ప్రవర్తిస్తూవుంటారు. 'నమస్తే' అని అనకుండా వాళ్లు ఎప్పుడూ నావద్ద శెలవు పుచ్చుకొని వెళ్లరు.-

ఈనిర్భాగ్య బాలబాలికల క్షేమసౌకర్యాలకోసమైనా కొంచెం మంచి ఏర్పాట్లు ఉంటే బాగుండును... లేకపోతే వారు సద్వర్తనులుగా మారే అవకాశం వుండదు.

తోటలో పూపువ్వుసంతతి తలలెత్తుకొని చూస్తూవుంది. ఉదయపు రాగం సుమనోహరంగావుంటూ—ప్రొద్దెక్కుతున్నది. ఊదారంగు పూలు ఆఉదయ శోభలకే వింతసోయగాన్ని కూర్చుతున్నవి.

కొన్ని కూరగాయ విత్తనాలనుకూడా పాతమని కొన్నాళ్లక్రిందట మేట్రన్‌తో చెప్పాము; అవికూడా మొలిచి బాగా పెరుగుతూవున్నాయి. టొమాటో, మిర్చి, కొత్తిమిరి మొక్కలు ఏపుగానే ఎదుగుతున్నాయి. నిన్న సుమారు ఓడజను టొమాటోలు కోశాము కూడాను.

లేఖ, నేనూ కలిసి అప్పుడప్పుడు కొంత చదువుతున్నాము 'ప్లేటో' వ్రాసిన పుస్తకాలు చదువుతూ ఈమధ్య సరదాగా గడుపుతున్నాము. లేఖ 'రిపబ్లిక్' గ్రంథాన్ని అస్తమానమూ చదువుతున్నది. హిందీ, సంస్కృతాలనుకూడా ఈమధ్య బాగా చదువుకొన్నాము. గతకొన్నేండ్లుగా లేఖ, నేను కలిసి పనిచేయగలగడం ఇదే మొదటిపర్యాయం. మేమిద్దరమూకూడా జైలుప్రవాసం ఒకళ్ళ కొకళ్ళం అతిసన్నిహితంగా వుండడానికే కాబోలు! చిత్రంగా వుంటుంది! కాని ఈప్రపంచమే ఒకచిత్రమయజగత్తు...!

సింక్లెయిర్ కవివ్రాసిన "డ్రాగన్సుటీత్" అనే పుస్తకాన్ని ఇటీవల చదువుతూవున్నాను. 1938లో నేను ఐరోపాఖండసంచారం చేస్తూవుండినప్పుడు అక్కడక్కడ విన్నకథలు ఈపుస్తకం చదువుతూవుంటే జ్ఞప్తికి వస్తున్నాయి. ఆసమయంలో మామిత్రులు చాలమంది, ఈపుస్తకంలోని కథలవంటి సంఘటనలనే ఎదుర్కొంటూ వున్నారు.

ఈనాటి ప్రపంచాన్ని మనం లోతుగా సమీక్షించిచూస్తే రెండే రెండు ప్రధానవర్గాలు గోచరిస్తాయి. ఒకవర్గం పీడించేది; వేరొకవర్గం పీడింపబడేది. ఏవోకొన్ని ఆశయాలకోసం అవస్థలపాలయ్యేవారు కొందరు; ఏవోకొన్ని అవస్థలను ఇతర్లపై రుద్దేవారు మరికొందరూను. ప్రపంచం ఈ రెండు ప్రధానవర్గాలుగా చీలి బాగా ఘనీభవించినట్లు కనబడుతుంది. నవనాగరికత పెంపొందుతూ వున్నదనుకొంటూవున్న ఈరోజుల్లో-ఒకర్ని ఒకరు పీడించుకోవడమే నిత్యకృత్యంగావుంటున్నది. ఒకర్ని ఒకరు బాధించుకోకుండా—దుఃఖాన్ని క్షోభను తెచ్చిపెట్టుకోకుండా-తమతమ అభిప్రాయభేదాలను తొలగించుకొంటూ మానవజాతి శాంతంగా, భద్రంగా వుండలేక పోతున్నదే! ఇంతకంటె విచారకరమైన విషయమేమివుంటుంది?

జైలులోవుంటూ వివిధములైన ఆలోచనలతో బుర్ర వేడెక్కినప్పుడు అందులోను ఏదో నిస్సహాయత మనస్సును పట్టి దిగలాగుతూవున్నప్పుడు—ఎవరికైనా కలతజనించడం సహజం. అదొక నియమంగా తరుచు ప్రాప్తమవుతూవుండే ఈ జైలుయాత్రలవల్ల మనస్సు నిస్తేజమైపోతుంది; జడమైపోతుంది. ఆయా ఆలోచనా వ్యగ్రతల ఫలితంగా హృదయాలపై కలిగే 'మచ్చ'లను ఎవరును నివారించుకోలేరు; అలాగే ఆ పాతఅనుభవాలను తిరిగి తిరిగి అనుభవించలేరు.

ఈజైలు జీవితంవల్ల విహ్వలచిత్తులు కానివారు చాలా కొద్దిమంది వుంటారు. ఎందుచేతనంటే వారి స్వాతంత్ర్యకాంక్షా దృష్టి ఈజైలు కటకటాలను, బీగాలనుకూడా అధిగమించి బైటకు పోగలుగుతుంది; దైహికమైన అవరోధాలు వారి మనస్స్వేచ్ఛను అపహరించలేవు; వారి మనశ్శక్తి అటువంటిది,—

ఇక్కడ ఈ జైల్లో యిలా కూర్చుని, ఆలోచిస్తూవుంటే ఈ విరుద్ధభావాలను నేను ఏవిధంగానూ అర్థంచేసుకోలేక పోతున్నాను - సమన్వయించుకోనూ లేకపోతున్నాను.

స్వార్థకలుషితమైన ప్రపంచం ఒకటి—సత్యం, శివం, సుందరం—మూడింటిని నేలమట్టంచేస్తూ, మానవ మర్యాదలను మసిచేసివేస్తూ, నాగరికతను నవ్వులపాలుచేసే ప్రపంచం వేరొకటి - ఈ రెండు ప్రపంచాలమధ్య ఊగులాడుతూవుండే వ్యక్తులు మరికొందరు - స్వార్థమే పరమార్థంగా ఎంచుకొనే ఆవ్యక్తులను చూచి నేను హర్షించలేకపోతున్నాను; వారిని క్షమించలేకపోతున్నాను. యిటువంటివాళ్ళు లెక్కకు మిక్కుటంగా పెరిగిపోతూవున్నట్లు కనపడుతుంది. వారి మాతృభూమియొక్క దైన్యస్థితినిగాని, భయంకరమైన ప్రపంచమహాసంగ్రామాన్నిగాని చూచి వారు అణుమాత్రమూ చలించరు; చిత్రం...!

నరున కెప్పుడైననుగా మరణమ్ము ధ్రువము
అట్టిచో బిట్టు విలపింపనగునె నీవు
అతని యింతింతలణువుల నాదరమున
అక్కునను జేర్చు భూదేవి—అమ్మతల్లి!

ప్రాణములతోడ శవసేటి భగ్నుడనెడి
వాడు—బంధితుడో యుద్ధభటుడుచూవె
అతడు తప్పక యెట్లైన బ్రతుకవలయు
నెన్నఁ డాతని కొఱకునీ వేడ్వరాదు.

కన్నులను కట్టునట్టి కిగ్గాడిచేత
తెరిగి యెరిగియు హాక్కు—బంధించుకొన్న
కీరికి పందలకై నీవు—పెన్ననీరు
కన్నులను నింపుమోయి యే కాలమునను.

బాపూ ప్రాయోపవేశం చేయబోతున్నట్లు ఓ వదంతి మాచెవిని పడి, మాహృదయాలను కలచివేసింది. సరియైనవార్త వచ్చే వరకూ ఏమీ తోచదు...!

1943 ఫిబ్రవరి 9

ఈవేళ లేఖ, నేను రంజత్‌ను కలుసుకున్నాము. 'బాపూ' ప్రాయోపవేశాన్ని రేపు ప్రారంభింప నున్నాడని జైలు ఆఫీసులో చెప్పటంగా మాకు తెలిసింది. జైలులోని పురుషులందరు విచారసూచకంగా ఒకరోజు ఉపవాసం వుండడానికి నిశ్చయించుకొన్నారని రంజిత్ చెప్పారు. తమ నిశ్చయాన్ని సూపరింటెండెంటుకు ఎరుకపరుస్తూ ఒకలేఖ వ్రాసినాడు రేషన్లను పంపనక్కరలేదని కూడా తెలియజేయబోతున్నారు. 'బాపూ ప్రాయోపవేశ సంకల్పాన్నిగూర్చి ప్రతివారూ, సహజంగా, చాలా వ్యాకులపడుతున్నారు....!

రంజిత్‌తో ఇంటర్‌వ్యూ ముగించుకొని తిరిగివచ్చి, పరిస్థితులను గురించి, మేమంతా చర్చించి, పురుషులు చూపినమార్గాన్నే అనుసరించి, మేముకూడా ఒకరోజు నిరాహార దీక్షపూనాలని నిర్ణయించుకున్నాము. పురుషులువ్రాసిన ధోరణిలోనే నేనుకూడా సూపరింటెండెంటుకు ఒకఉత్తరాన్ని వ్రాశాను; మేమంతా దానిమీద సంతకాలు చేశాము.

1943 ఫిబ్రవరి 13

బాపూ ఉపవాస దీక్షలో నేడు ఐదవరోజు. అధికార్లు వేయికళ్ళతో కనిపెట్టిచూస్తూవున్నా మేము బాపూ పరిస్థితిని గురించి వార్తలను సంపాదించగల్గుతూనే వున్నాము. అనుకొన్నట్లుగా మొదటిరోజున మేమంతా ఉపవాసమున్నాము. యికతాళాలు బిగిస్తారనగా మేమంతా ప్రార్థనలకొరకు కొన్నినిమిషాలపాటు సమావేశమైనాము. మాలో ప్రతి ఒక్కరూకూడా ప్రస్తుతం ఎంతో హృదయారాట పడుతూవున్నాము.

——వో తెలి
క పోయాను. పరి
ో తెలియని

1943 మార్చి 17 ————

గత కొన్ని నాళ్ళుగా నేనేమీ వ్రాయలేక పోయాను. పరిస్థితులు అన్నీ ఆందోళకరంగా వుంటున్నాయి: మాకు ఏవో తెలియని ఆందోళనతో నరనాడులూ కృంగి పోతూవున్నట్లనిపిస్తూవుంది.

పరమేశ్వరానుగ్రహంవలన బాపూ ఉపవాస క్రతువు పరిసమాప్తి చెందింది; ఆయన సురక్షితంగా వున్నాడు. తిరిగి కోలుకొంటున్నాడు. ఈవార్తవిని సంభ్రమంతో ఉత్సాహంగుతూ వున్నాయో అన్నట్లుగా మాతోటలోని పువ్వులుకొన్ని తలలెత్తుతూ వున్నాయి. యిక ఒకటి, రెండు వారాలు గడిస్తే మాకుకొంచెం ఆనందకరంగా వుంటుంది.

గతకొన్నినాళ్లు, నిజానికి నాకు చాలా ఆందోళన కలిగించిన రోజులు. యింటివద్ద పిల్లలకు తోడుగా వుంటూవున్న ఆ చైనా యువతి అంత మంచిగాలేదు; అందుచేత ఆమె సమాధానం చెప్పలేనన్ని సమస్యలు మొలకెత్తుకు కూర్చున్నాయి. అట్టి సమయములలో నాహృదయం రెండుగా విభాగింపబడి కలతజెందుతూ వుంటున్నది. బిడ్డలయెడల నేను నిర్వర్తించ వలసినవిధి దేశానికి సేవచేయవలసిన నాధర్మము ఈ రెంటి వ్యధలమధ్య నామనస్సు రెండింతలుగా మధనపడుతూవుంది. దేశసేవా ధర్మం!—యీధర్మం అంటే - మాయెడ దీర్ఘకాలమైన కారాగారవాసాలుగా ఏర్పడిపోతూవుంది.—

నేను ఇల్లువదలి బయటకు వచ్చిన మరుక్షణంను. చి— దశదిశలనుండి కష్టపరంపరలు బయలుదేరడం ఓ అలవాటైపోయింది.—నేను యింట్లోవున్నట్లయితే—నూనెపోసిన చక్రాలు దొర్లినట్లుగా బండి చక్కగా నడిచిపోతుంది. ఇది నిజంగా నాకు ఆశ్చర్యం కలుగుతూ వుంటుంది.

1943 మార్చి 21 ————

కొన్నాళ్ళు 'పెరోల్' మీద నేను యింటికివెళ్ళి రావచ్చునని యిప్పుడే నాకు తెలిసింది. యీఉదయమే నేను వెళ్ళబోతున్నాను. యిందును, లేఖను యిప్పుడు దిగవిడిచి వెళ్ళడం నాకు మనస్కరించక పోయినా చేసేదిలేదు. నేను వెళ్ళిపోయిన తరువాత వాళ్ళంతటవాళ్లే వంటచేసుకోవాలి — అయినా ఆ అనుభవంవల్ల వాళ్ళులాభాన్నే పొందుతారు.

——+——

1943 ఏప్రిల్ 20

మూడురోజుల తరువాత నేను తిరిగి జైలుకు వచ్చాను. నేను 'పెరోల్'లో వుండగానే లేఖ విడుదల చేయబడింది. అందుచేత ఆమెతో అమెరికాలోని 'వెల్లస్లీ కాలేజీ'లో చేరి చదువుకొనవలసిన విషయాన్నిగురించి ప్రస్తావించగలిగాను. కాని భారతదేశాన్ని వదలి వెళ్లడానికి ఆమెకు సుతరామూ యిష్టంలేదు; అందుచేత అందుకు వ్యతిరేకంగా వాదించసాగింది.

కాని ఒక స్వతంత్ర్యదేశంలోవుండే విద్యావిధానం వలన లభించే విశాలదృక్పథాన్ని అలవరచుకొనే అవకాశాలను మాబిడ్డలకు కలుగజేయవలెనని, నాకు, రంజిత్‌కు చాలా అభిలాషగావుంది. అందుచేత ఈ మా అభిప్రాయాన్ని గురించి ఆమెకు గట్టిగా నచ్చచెప్ప యత్నించాను. అమెరికా కళాశాలలవలన, తన్మూలంగా ఎన్నెన్నో ఘనకార్యలు చేస్తూ వున్న సత్పురుషుల పరిచయ భాగ్యంవల్ల విశేషప్రయోజనాలను లభ్యంచేసికొని-మాతృభూమిని, నేడున్న పరిస్థితిలోకంటె ఎక్కువగాను, ఘనంగాను సేవించ వచ్చునని లేఖకు బాగా భోధచేశాను. పద్దెనిమిదేండ్ల పిల్లకు నచ్చజెప్పడం చాలా కష్టం అయినా లేఖ కడకు అంగీకరించింది. ఆమెతో తారకూడా వెళ్లడం మంచిదని నేను అన్నాను. రంజిత్ యిందుకు హృదయపూర్వకమైన సమ్మతిని తెలియజేశాడు.

వెంటనే, అమెరికా, సంయుక్తరాష్ట్రాలలోవున్న నామిత్రులకు 'కేబిల్' పంపించినాను. నాబిడ్డలకచటి కాలేజీలలో చేర్చుకొనుటకు వలసిన యేర్పాట్లనన్నిటిని చేయుమని మరి 48 గంటలలోనే వెల్లస్లీ కళాశాలాధ్యక్షునివద్దనుంచి జబాబు వచ్చింది; "మీకుమార్తెలరాకను ఆహ్వానపూర్వకంగా స్వీకరించడానికి వెల్లస్లీ కాలేజీ ఆనందిస్తున్నది; గర్వపడుతున్నది."

యీసమస్య పరిష్కృతం కావడంతో నాకెంతో బరువు తీరినట్లు అనిపించింది. ఇక పూర్తిచేసుకొనవలసిన పనులు పెక్కులున్నాయి. పాస్‌పోర్టుల కోసం బోలెడంత ఉత్తరప్రత్యుత్తరాల గ్రంథం జరుపవలసి

వుంది. 'డాలరుమారకం' కోసం ఏర్పాట్లు చేసుకోవాలి ఇవి కాక ఇంటి వ్యవహారాలు' నౌకరుల సమాచారాలు, యింకా ఒకటెదున్నవి. వీటిన్నిటిని చూచుకొనడానికి వ్యవధి వుండదు......మరి...!

నిన్న బిడ్డలను బొంబాయికి ప్రయాణంచేసి పంపాను; అస్టేషన్ నుండి తిన్నగా నేను 'జైలు'కి వచ్చివేశాను. ఒకరిని ఒకరం విడిపోవడం, అబ్బ, చాలా దుర్భరమైపోయింది. మాకందరికి కళ్ళనీళ్ళపర్యంతం అయింది, అయినా ఆపుకొని-యితరవిషయాలను గురించి మాట్లాడుకోవడంతో మనస్సులు తిప్పుకొన్నాము. రైలు కదులుతూవుండే బిడ్డలు చేతులు ఊపుతూఅన్నారు. "అమ్మా! మేమెక్కడవున్నా జెండాఅలా ఎగురుతూనే వుంచుతాం...నీవేమీ కించపడకు...పాపను నీవు కలుసుకొన్నప్పుడు వానికి మాముద్దులను అందీయి..."

వాళ్ళను సంయుక్తరాష్ట్రాలకు పంపంపడం-మేము మంచిపనే చేశాము అని నాకు గాఢ విశ్వాసం కలిగింది. వాళ్లు అభివృద్ధికి రావడానికి సువిశాలమైన అవకాశాలు లభిస్తాయి...స్వతంత్ర్యశక్తి, ఆత్మధీరత్వం వాళ్ళకు లభ్యం అవుతాయి...కాని...కాని...ఆ! అమెరికా చాలా దూరంలో వుంది....

జైల్లో మాస్వంతఖర్చులుమీద వార్తాపత్రికలను తెప్పించుకోవడానికి మా కిప్పుడు అనుమతినిచ్చారు.

1943 ఏప్రిల్ 21

నేను అనుకొన్నదానికంటె _ అతిసులువుగానే నాకు స్థిమితం చిక్కింది. జైలుకు వచ్చినతరువాత కొన్నిగంటలకు _ నాస్వస్థలానికి నేను తిరిగి చేరుకున్నట్లే నాకు అనిపించింది.-బహిప్రపంచం నాకు ఒకొత్త ప్రపంచంలా కనిపించడంచూస్తే నాకు ఆశ్చర్యం కలుగుతున్నది. 'పెరోల్' రోజులు జరుగుతూవున్నన్నినాళ్లు నేను 'రిప్ వాన్ వింకిల్'లా (ఒక అమెరికన్ కథలో కథానాయకుడు) మారిపోయాను. కొన్ని దశాబ్దాల తరువాత తిరిగి తన స్వగ్రామానికి వచ్చి, ఏమీ ఆనమాలు పట్టలేక నూతన వాతా

పరిణామాన్ని. నూతన వ్యక్తుల్ని చూచి అతడెంతగా కలవరపడ్డాడో—అదే విధంగా నాకనన్ను అనిపించింది. వాతావరణం మారిపోయింది; ప్రజలలో మార్పు కనిపించింది; వెనుకటి మిత్రులందరూ జైళ్ళలో వున్నారు. ప్రతి చోటా ఏదో నిస్పృహా, దైన్యం వాలాడుతున్నది. ఏదో విధిలేక జీవించవలసి వస్తున్నట్లే ప్రజానీకం కనిపించింది. తిరిగి ఇక్కడికి వచ్చిన తరువాత నేను మామూలు మనిషిని అయిపోయాను.

జీవితపరిధి సంకుచిత పరుపబడవచ్చు! కాని మాలో చాలామంది అలవరుచుకొన్న విశాలదృష్టి ముందు-దైహికస్వేచ్ఛ కుంచింపబడినా మాకంత గణనీయం కాదు; ఈ ప్రభుత్వ నిబంధనలు, ఈ జైలు ఊచలు మా విశాలదృష్టిని, మానుండి హరించజాలవు. స్వేచ్ఛాస్వాతంత్ర్య సముపార్జనే పరమావధిగా పెట్టుకొని పాటుపడువారు—జైళ్ళలో విశేషమైన ప్రశాంతతను ఆచికొనగలుగుతారని—చెబుతారు; ఇది అక్షరాలా నిజం. అయితే నేనుకూడా ఈ తరగతికి చెందుతానని మాత్రం చెప్పలేను, కాని వీలైనంతవరకు ఆ తరగతిని చేరడానికే నేను ప్రయత్నిస్తున్నానని మాత్రం చెప్పక తప్పదు.

విభ్రాంతికరములైన విశేషాలను కలిగించగలదీ జైలు. మనసు అతీతమైనటువంటి శక్తులు సర్వకాల సర్వావస్థలయందు మనపై పనిచేస్తూ వున్నట్లే కనపడుతూవుంటాయి. అంతలోనే జీవితం మాలిన్యకలుషితమైనట్లు అనిపిస్తుంది; అసహ్యాము; రోతజనిస్తుంది. 'ఎర్నెస్టు టాలర్'-జైలు నుండి వ్రాసిన ఉత్తరాలలో ఒకచోట దీనినే చక్కగా వివరించి చెప్పాడు. అతడు వ్రాసిన దానిని చదువుతూవుంటే - భారతదేశంలోని జైలును గురించి, ఇచటి జైలు అనాకార యంత్రం పెంపొందించే అవినీతిని గురించి అతడు అచ్చంగా వ్రాశాడా అనిపిస్తుంది.

మొదటి తరగతి ఖైదీలందరు ఆరుబయట పడుకోవచ్చునని అధికారులు అనుమతించారు. కాని ఇందు, పూర్ణిమ-యిద్దరూ శాలలలోనే పడు

కుంటున్నారు-ఏమంటే లోన విమల ఒక్కర్తె పడుకోవలసి వస్తుంది; ఆమె రెండవ తరగతి ఖైదీ. అసలేనా ఆరోగ్యం సరిగా లేనప్పుడు నేనుకూడా లోపల పడుకొని, త్యాగం చూపించడం మతిలేని పని అని, నేను బయటనే పడుకుంటున్నాను. నిజంగా నాలో ఇది ఎంతో మార్పును కలిగించింది. విశాలమైన ఆవరణ, చక్కని గాలి,-వీటన్నిటికంటె - ముఖ్యమైనది—పైన నక్షత్రాలూను...నిజంగా వాటిని చూస్తూ పడుకుంటే మనలో ఉదాత్తములైన భావాలు ఏవేవో ఉత్పన్నములవుతాయి; మనస్సు ప్రశాంతమౌతుంది. శాలలోపలవున్నన్నాళ్లు ఈప్రశాంత హృదయానికే నేనెన్నడూ నోచుకోలేదు కదా!

మామూలుగానే నాకు సరిగా నిద్రపట్టలేదు; పిల్లల్ని గురించి నామనస్సు ఏదో అనిర్వచనీయమైన బాధపడుతున్నది, నిద్రపట్టకపోవడానికి యిదే కొంతవరకు కారణమైవుంది. అమెరికాకు వెళుతూవున్న వాళ్లు ఈప్రయాణంలో ఏమి కష్టాలకు లోనవుతారోకదా! కాని-నాలో నేను ఓకొత్త ధైర్యాన్ని, సంతృప్తిని కలిగించుకొనకపోతే హృదయదౌర్బల్యానికిలోనై పోతానేమో అనిపించింది. కొత్త ధైర్యాన్ని తెచ్చుకొన్నాను. నాకు తెలియకుండానే నిద్రపట్టేసింది...!

1943 ఏప్రిల్ 25

నాబిడ్డల్ని అమెరికాకు పంపడంవల్ల-యికనుండి అంతులేని ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుతూవుండవలసిన అవసరం ఒకటి కొత్తగా ఏర్పడింది. యిందువల్ల జిల్లా మాజస్ట్రేటు ఏమనుకుంటాడో తోచటంలేదు. నిజానికి_యిందుమూలంగా అతనికి అదనపుపని తగిలితీరుతుంది; బహుశః అతని మంచితనంకూడా కొంత సన్నగిల్లవచ్చు...!

గత రెండు రోజులనుండి వాతావరణం చాలా వేడిగావుంది; సగం రాత్రివరకు గాలి బిర్రబిగుసుకుపోయినట్లే వుంటున్నది. యిందుకూడా ఆరుబయట పడుకుంటే బాగుండును. సగం రాత్రి అయిన తరువాత గాలి చల్లబడుతోంది. మినువీధి నక్షత్రాల క్రింద పడుకుంటే హాయిగా

వుంటున్నది. అయితే దొడ్డిచిమ్మడం ప్రారంభించడానికి ముందుగానే లేచి పోవాలి; చిమ్మట మారంభమైనదంటే- ఎవరికైనా యిచట ప్రశాంతంగా పడుకోవడం దుర్ఘటమే...!

దొడ్డిలోవున్న ఆకాసిన్ని పువ్వులను ఎవరో పుణుక్కునిపోయారు ఆప్రదేశం అంతా చూడడానికి అసహ్యంగాను, ఏదో వెలితిగాను వుంది. జైలుపక్షులుగావుండే బాపతువాళ్లు దొడ్డిలోని ఈవైపుకు రావడానికి వీల్లేదు. నామటుకు నాకు ఈఏర్పాటు చాలా మంచిదనిపించింది. ఏమంటే ఆదెబ్బలాటలు, గందరగోళంలేకుండా, మాకు ఎంతో ప్రశాంతత లభిస్తూ వుంది. ఏగోలజరిగినా, అది అవతలవైపునే వుండిపోతోంది. అస్తమానమూ విధి విరామము లేకుండావుంటూవుండే ఆతిట్లు ఆగోల - విని భరించడం దుర్భరం...!

1943 ఏప్రిల్ 27

మొదటి తరగతికి చెందిన పురుషదేటెన్యూలను కొద్దిరోజుల్లోనే 'జేర్లే-జైలు'కు మారుస్తారని ఈవాళ నాకు చెప్పారు. రంజిత్‌ను, 'జేర్లే' కుబదిలీచేయకుండావుంటే బాగుండును! 1932 లో ఆజైలే అతని ఆరోగ్యాన్ని పూర్తిగా విచ్ఛిన్నంచేసింది. అనారోగ్యకేంద్రమని దానికి చెడ్డ పేరువుంది. అందులోను రంజిత్ ప్రస్తుతమున్న స్థితిలో అచటికి వెళ్ళడంటే-అతనికి వెంటనే జబ్బుచేయకమానదు. వేసవి సమీపిస్తూవున్నకొలది అతడు నీరసించిపోతున్నాడు; తిరిగి ఆ ఊపిరిబాధ అతణ్ణిపీడిస్తూవుంది. అతడు జైలులో వుండడం నేను చూడలేకుండావున్నాను. విశాల ప్రశాంత ప్రదేశాలలో పెరిగిన సుకుమారపుబిడ్డఅతడు...!

1943 ఏప్రిల్ 28

బొంబాయి నుంచి యిప్పుడే టెలిగ్రాం వచ్చింది. నాపిల్లలకు 'పాస్‌పోర్టు' యివ్వడం విషయమై ఏదో తకరారు బయలుదేరింది. అందువల్ల అనవసరంగా కాలయాపన జరుగుతోంది. అమెరికాపోయే ఓడ ఒకటి కొద్దిరోజులలోనే బయలుదేరబోతూవుంది. కాని-ఆటెలిగ్రాము మరియొక మంచివార్తకూడా కొనితెచ్చింది. అమెరికానుండి తృప్తికర

మైన ప్రత్యుత్తరాలేవచ్చినవట! యిదివిన్న మీదట నాలోకలిగిన భావాలను గురించి నేనేమీ చెప్పలేకపోతున్నాను...!

నాబిడ్డలు వెంటనే అమెరికావెళ్లిపోవడం మంచిదని నాకు ఆత్రుతగానేవుంది. ఎన్నివిధాల ఆలోచించినా వాళ్లు అమెరికావెళ్లి చదువుకోవడం ఉత్తమమనే నాకు తోస్తున్నది. అయితే వాళ్లు బయలుదేరే ఘడియలు సమీపిస్తూవున్నకొలదీ-ఏదో అనిర్వచనీయమైన వేదనతో నాగుండెలు బరువెక్క నారంభించాయి. సృష్ట్యాదినుండి-ప్రతి-తల్లి తనబిడ్డలయెడ యిట్టి ఆందోళననే పడుతూవున్నదిగదా! ఈఆందోళన ఒకవంక - నాపిల్లలకు భవ్యమైన భవిష్యత్తును నిర్మించడానికి నాకు చేతనైనదినేను చేయాలనే ఆశతోపాటు వాళ్ళకు ప్రయాణంలో ఏ అసౌకర్యాలూ లేకుండా చేయవలెననే ఆత్రుత వేరొకవంక నన్ను కలతపెట్టాయి; రెండు విధాలుగానే మథనపడి అలిసిపోయాను.

జీవితం కష్టభాజనమైనది—

ఒక్కొక్కప్పుడు-సమాన ప్రాముఖ్యంగల రెండు సమస్యలు కట్టెదుట నిలుస్తూవుంటాయి. ఆ రెంటిలో ఏది ముఖ్యమో తేల్చుకోవడం కష్టసాధ్యమైపోతూవుంటుంది. లేక ఆ రెంటిని సమన్వయపరచుకొని ముందుకు పోవడంకూడా ఓపెద్ద ప్రశ్నఐపోతూవుంటుంది...! అయితే - పిల్లల్ని చదువుకోసం అమెరికా పంపించడం సందర్భంలో రంజిత్ నాతో పూర్తిగా ఏకీభవించాడు. నిజంగా యిదినాకు చాలా సంతృప్తిని' ధైర్యాన్ని ఒనగూర్చింది; అతనికి కృతజ్ఞురాలను.

ఈ 19 1943 మే 3 ———————

ఈ వేళ ఉదయం సూపరింటెండెంటు వచ్చి ఓ పిడుగులాంటి వార్త చెపా రెజెంజిత్‌ను, అతనితోడి మొదటి తరగతి ఖైదీలతో సహా యీ రాతిరికా ను, జైలుకు మార్చివేస్తారట! యీ కబురు వినడంతో నామీద ఓ 'బాంబు' విసిరినట్లయింది. నేను యిక నేమి అంటాను? అమ్మాయిలు అమెరికా ప్రయాణమై వెళ్ళడానికి కావలసిన ఏర్పాట్లన్నీ పూర్తిచేసుకొనేదాకా అతడు యిక్కడనే వుండడానికి అనుమతిస్తారని అనుకొన్నాము. రంజిత్, నేను యీ ఘడియ వరకు ఆ విశ్వాసంతో నేవున్నాము.

'బేరిల్లీ' జైలుపేరు చెబితేనే నాకు అసహ్యం వేస్తోంది. అచట రంజిత్ చాలా అవస్థపడడం తథ్యం. అతడు చాలా మెత్తని మనస్సుకలవాడు; అచటి పరిస్థితులు వాతావరణం అతనికి అతిత్వరలోనే చెరుపు చేస్తాయి.

అశాంతి పూరితమైన ఈ భారత రాజకీయాలలో అసలు వుండవలసినవాడు కాడు అతడు. అపారమైన విద్యావైదుష్యం కలిగి, అఖండమైన విజ్ఞాన వికాసం కలిగి, అపూర్వమైన కళాభినివేశం వుండి—జీవిత పరమావధిని అన్ని కోణాలలోను తరిచి చూచి, అర్థంచేసుకొన్న కొద్దిమందిలోను అతడు ఒకడై—ఉన్నప్పటికిని—ఈ జైలు ఆ వాసం-తవకర్వార హస్తాలతో మూఢ నడవడితో అతణ్ణి దైహికంగా కృంగదీసేస్తూవుంది.

నెమ్మదిగా, ప్రతినిత్యమూ అతనిలో జరుగుతూవున్న ఈ త్యాగం తలప దుర్భరంగా వుంటున్నది. ఏదో ఒక ఉద్రేకపు పొంగులో క్షణిక మాత్రంగా చేసే ఒకధీర కార్యాచరణకంటె—ఈ విధంగా జరిగే కనపడని త్యాగం మహాఘోరమైనది....! కాని—మన 'జైలర్లు' దీనికి అంగీకరించరు; వారవాదన ఇందుకు పూర్తి వ్యతిరేకంగా వుంటుంది.

ఏది ఏమైనా—మంచియే జరుగగలదని ఆశించడం కంటె నే నింకేమి చేయగలను? ప్రస్తుతం జరుగుతూవున్న ఈ మార్పు రంజిత్‌కు ఎక్కువగా హానిచేయదని— అతనుకున్న అపారమైన ఆత్మశక్తి సహాయంతో—అచట

ఆయన మానసికంగాను, దైహికంగానూ, కూడా ఆరోగ్యకరంగా వుండ గలుగుతారని–నేను ఆశిస్తాను.

ఇక్కడనుంచి ఆయన వెళ్ళిపోయిన తరువాత అనేక నిషేధ నిరోధాలకావృతంగా పరిమితమైవున్న నాజీవితం యింకా సంకుచితమై పోతుంది. అతడు యీగోడకు అవతలవైపున వున్నాడని అనుకుంటూ వుంటే–యిన్నాళ్ళనుండి ఎంతో ధైర్యంగాను, తృప్తికరంగాను వుంటూ వుండేది. ఒకర్ని ఒకరు విడిచి-ఎడబాటుగా ఎన్నో ఏండ్లు గడిపినప్పటికిని-రంజిత్‌తో నేను యీ 'ఏకత్వ' భావాన్ని కలిగివుండడం – నాలోనాకే అప్పుడప్పుడు ఆశ్చర్యం కలుగుతూవుంటుంది...!

1943 మే 6——

అన్ని సివిల్ సర్జను వైద్యసలహాననుసరించి నాకిస్తూవున్న రేషన్ సామానులను మార్చవలసినదిగా కోరిన నాకోరికను యిన్‌స్పెక్టర్ జనరల్ తిరస్కరించాడు. తిరస్కరిస్తూ అతడు చెప్పిన కారణాలు ఏమంటే– 'జైల్లో, ఇస్తూవుండే రేషన్ సామగ్రి) మంచి భోజనానికి సరిపోయేవిగానే వున్నాయట! పైగా నేను ఏమైనా ఇతర వస్తువులు కొనుక్కోదలుచు కొన్నట్లతే అందుకు నాకు రోజు 1కి మిగులుతూవున్న' 'పూరా మూడ ణాలు' వున్నాయట!!

ఇందుకు బదులుగా నేను ఇంకోటి మనవిచేశాను. రోజూ నాకు ఇస్తూవున్న రేషన్లకు బదులుగా-ఓ రొట్టిముక్క, కొంచెం వెన్న, మరికొన్ని తాజా కూరగాయలు ఇమ్మనమని కోరాను. ఇంతవరకు మాకు ఇస్తూవున్న కూరగాయలు: వడలిపోయి, అసహ్యంగావుంటున్నవి; ఇక బంగాళా దుంపల మాట చెప్పనక్కరలేదు; అవి ఎప్పుడూ కుళ్ళిపోయినవే వస్తూ వుంటాయి. ఇది ఏమిటంటే–ధరలు చాలా ప్రియంగా వున్నాయని, అందుచేత మంచి సరుకు కొనజాలమని–సమాధానం వస్తూవుంటుంది—

యిన్‌స్పెక్టర్ జనరల్ చెప్పిన ఆ 'మూడు అణాలు' మొదటి తరగతి ఖైదీలకు యిప్పుడు యిస్తున్నారు. రోజూ యిచ్చే రేషన్లకు:

తోడుగా యితర వస్తువులను ఏమైనా కొనుక్కోవడానికని వారికి ఈ మూడణాలను అదనంగా యిస్తున్నారు. కాని ఏమి ప్రయోజనం? మనం ఏసరుకు తెప్పించుకోవాలన్నా అది జైలు కాంట్రాక్టరుద్వారా రావాలి. అతను చెప్పే ఖరీదు — అసలే మార్కెట్టులో పెరిగిపోయివున్న ధరలకు మరికొన్ని రెట్లు పెరిగిపోయివుంటాయి. అందుచేత ఈమూడు అణాలకు అందుబాటులోవుండే సరుకు ఏదీ కనపడదు. పోనీ-వారాంతం వరకూ యీ డబ్బునుకూడ దీసుకొని, ఏవన్నా కొనుక్కుందామనుకుంటే — దానికెన్ని ఎన్నో అవరోధాలు! 'ఆఫీసులో ఏదో లేఖల పొరపాటు జరగడంవల్ల మాఖాతాను నిల్వ ఎంతవున్నదో తెలియదని' ఓమారు జవాబు వస్తుంది; లేక - జైలు నిబంధనావళిలోని ఏదో ఒక సూత్రాన్ని ఎత్తిచూపుతూ - దాని ప్రకారంగా మాకీయవలసిన సొమ్ముకు కాలదోషం పట్టిపోయిందని - మరియొకతూరి సమాధానం వస్తూవుంటుంది. అంటే - మాకు యిస్తున్నామని చెప్పబడే ఆమూడణాల ముచ్చట యింత వైభోగంగా వున్నదే కాని, యిన్‌స్పెక్టర్ జనరల్ ఊహిస్తూవున్నమాదిరిగా లేదని వేరే చెప్పనక్కర లేదు.

సెక్యూరిటీ ఖైదీల విషయంలో నేడు కొన్ని కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. అవి ఏమంటే:—(1) మొదటి తరగతి ఖైదీలు ఆరుబయట పడుకోవచ్చు; వారివారి శాలల్లో ఒక్కొక్క పంకా పెట్టుకోవచ్చు. (2) వారి ఖాతాను ఆఫీసులో కొంత సొమ్ము వుంచుకోవచ్చు. (3) వారి స్వంత ఖర్చులమీద వార్తా పత్రికలను తెప్పించుకోవచ్చు. (4) నెలకొక పర్యాయం 500 మాటలుగల ఉత్తరాన్ని వ్రాసుకోవచ్చు, రప్పించుకోనూవచ్చు. (5) తోటపని సరదావుంటే అట్టి దానికి ఏలాంటి అభ్యంతరాలు వుండవు.—

ఈకొత్త సౌకర్యాలు మొదటి, రెండవతరగతి ఖైదీలకందరకు వర్తిస్తాయి; అయితే మొదటిసూత్రం ఒక్కటీమాత్రం రెండవతరగతి ఖైదీలను వర్తించదు.

500 పదాలుగల ఉత్తరం!! ఈనిబంధన రచించడానికి ఎవరి కారణమైవున్నారో నాకు తెలుసుకోవాలనివుంది. నిజంగా అది తెలివితేటల

తోకూడి చేసిన నిబంధనే; అందుకు మెచ్చుకోవలసిందే-కాని—మా అదృష్టాదృష్టాలపై అధికారం చెలాయించివున్న ఈ అనుచిత స్వభావులైన జైలు ఉద్యోగుల బుద్ధులు యిలానేవుంటూ వుంటాయని చెప్పక తప్పదు.

రాత్రి చాలా వేడిగాలివేసింది; అయినా ఆ నక్షత్రమండలం క్రిందపడుకుని వుండడంవల్ల కొంతలో కొంతశాంతి లభించింది. ఆతారకలు ఆవిశాల నీలాకాశంలో అలాఅచంచలంగా వుంటాయి; అనుక్షణమూ ఉత్పన్నమయ్యే ఈక్లిష్టదైనిక సమస్యలు వాటిని ఏవిధంగాను తల్లక్రిందులు చేయలేవు; అంతేకాదు-ఈజైళ్ళమీదకూడా అవి మినుకు మినుకుమంటూ మెరిసిపోడానికి ఏమాత్రము వెనుదీయవు. అంబరవీధిని ఆహ్లాదకరంగా మెరిసిపోతూవుండే ఆతారాసందోహంకేసి చూస్తూ పడుకొనివుంటే హృదయం దూది పింజెలా తేలిపోతూవుంది; ఆనాటి విచారాలన్నీ హృదయంలో ఏదోమూలకు క్రమేపీ ఒరిగిపోతున్నాయి. అంతట నిద్రాదేవి ఒడిలో సుఖంగా మనం వాలిపోతాము. సుఖనిద్ర...బహుశః మధుర స్వప్నాలతో గిలిగింతపెట్టే సుఖనిద్ర...!!

1943 మే 11

ప్రతినిత్యమూ మానకుండా 'డైరీ' వ్రాయాలని—రోజూ ఎన్నో తీర్మానాలు చేసుకొంటూనే వుంటాను; కాని—తీర్మానాలదారితీర్మానాలది, నాదారినాది అవుతున్నది. అన్ని గొడవలూ కట్టకట్టుకొనివచ్చి నాకు మనశ్శాంతిలేకుండా చేస్తున్నాయి మరి...!

మొన్న 5వ తేదీని—మమ్మల్ని జైలు ఆఫీసుకురమ్మని కబురు చేశారు; వెళ్ళాము. యిందును, నన్ను మర్నాటి ఉదయం విడుదల చేస్తామని,—అయితే మేము తిన్నగా 'ఆల్మోరా'కు వెళ్ళి—అక్కడ 'ఖాళీ'లోనే వుండి పోవాలనే నిబంధనతో ఒక కొత్త ఉత్తర్వు మామీద జారీ చేయబడుతుందని — మాకు చెప్పారు. అక్కడ మా స్వంత ఖర్చులమీద మేము జీవించాలి! ఆల్మోరా డిప్యూటీ కమీషనరు మా మీద కాపలా కాస్తూవుంటాడు!—ఈ వింత ఉత్తర్వులను చూస్తే మాకు అసహ్యం

వేసింది; అంతట వాటిని మేము తిరస్కరించాము. అయితే—నాటినుంచి నేటివరకు వాటివిషయం ఏమైనవీ మాకు తదుపరివర్తమానం ఏమీరాలేదు

ఏ చల్లని ప్రదేశానికో పోయివుండే సౌకర్యాన్ని కలుగజేయవలెననే తలంపు కనుక ప్రభుత్వానికి వున్నట్టయితే—ప్రభుత్వం అనుసరించవలసిన సరియైన విధానం ఒక్కటేవుంది. మమ్మల్ని వెంటనే విడుదలచేసి, మాయిష్టంవచ్చిన ఏచల్లని ప్రదేశానికో మమ్మల్ని స్వేచ్ఛగా వెళ్లిపోనివ్వడము. [illegible]నా— వారియిష్టంవచ్చిన ప్రదేశానికే మమ్మలను డిటెన్యూలుగా తీసు[illegible]పోవడం.—యిందులో ఏదో ఒకటి చెయ్యాలి కాని—ఈ అసందర్భపు [illegible]మాత్రంకాదు. నాతోడివారందరు యిక్కడ వుంటూవుండగా నేను [illegible]ను ఏదో ఒక చల్లని ప్రదేశానికి వెళ్ళివుండవలెననే ఆశ నాకు

[illegible]లో జరిగే కూరిర సంఘటనలను గురించిన వార్తలు [illegible] ప్రదేశావుంటాయి. అయితే పత్రికలుకూడా వాటికి [illegible] వచ్చిన ను ఏకొద్ది మాత్రమో ప్రకటిస్తూ వుండకపో[illegible] [illegible]వారియిుంటలోవున్న జటిలమైన 'సెన్సారు' పద్ధతివల్ల [illegible] [illegible]ంగా మాకు పూర్తిగాను, విరివిగాను రావటంలేదు.

[illegible]నుూరి [illegible]ంగా తిరస్కృతులు నిబంధనలను కొన్నిటిని యింకా కొంచెం [illegible]నుూఘన్నానికి తదుప సోదాలు జరుగుతూవున్నాయి. ఆఫీసునుండి, [illegible]ననే [illegible]డం [illegible] స్తకాలు గాని తెచ్చుకుంటే వాటికి సంతకాలు [illegible] [illegible]ంగా [illegible]—[illegible]లకు నెంబర్లు వేసిగాని తేచ్చుకోడానికి వీలు [illegible]నుూ [illegible] తతంగం అంతా ఎందుకని నేను అడిగితే [illegible]ననే దొంగతనంగా దాటిపోతున్నాయి." అంటూ

[illegible] ప్రయాణాల్ని నిలుపుచేయాలంటే— [illegible]ంగాదు జరుపవలసినది—బాగా చదువుకున్న [illegible]లు యిచ్చి ఉత్తమ తరగతి వార్డర్లను [illegible] ఉచితమైన మార్గం.—

జైల్లో ఉన్నప్పుడు అన్నిటికంటె సులువుగా చేయగలిగేది ఉత్తరాలను పంపించడ మొక్కటే—అయితే స్వానుభవంకొద్దీ నేను మాత్రం అలాంటి పని చెయ్యను. ఎందుచేతనంటే—జీవితంలో నాకు ఒక అంతస్తు వున్నదని, నేను అసమరాలనని—ఒక భావం—అది మంచిదే అనండి, చెడ్డదే అనండి—నాకున్నది. ఆస్మీయగాభిజాత్యంవల్ల—యితరులు చేస్తువుండే పనులతో నేనుకూడా చెయ్యాడమేమిటి? అనే భావంతో నాకీ పనులుచేయ బుద్ధి పుట్టదు. యిందువల్ల—ఒక్కొక్కప్పుడు నాకీ అవస్థలు లేకుండా పోతూ వుంటాయి.

రంజిత్‌ను, మరికొందరిని, 'టాండోంజీ'తోసహా ఈవేళ ఁ నుంచి బదిలీచేశారు. 'టాండోంజీ'ని కూడా మార్చడంవల్ల—ఁ కొంత గొడవ జరిగినదట! ఏమంటే—ఆయన చెరుకు రసం తాగుతూవుంటాడు. అందుకోసం చెరుకు రసంతీసే ఈ 'నైనీ' జైలుకువస్తూ కూడా తెచ్చుకున్నాడు. ఆఁ మితంగా వుంటుంది. పళ్ళరసాలే ఆయన తాగుతూ ఎటువంటిదైనాసరే—ఆకారం పూర్తిగావున్నా లేకపో ఆ'మిషను' సహాయంతో ఎట్లో కాస్త రసం తీస అందుచేత ఆయనవెంట ఆ'మిషను' వుండితీరాలి. గొడవ జరిగిన మీదట జైలు అధికారులు ఆ'మిషను'ని ఆయనకు అనుమతి నిచ్చారు.

బెరెల్లీ సెంట్రిల్ జైలు! ఈపేరు వినడానికే నా తుంది. అది మంచి ప్రదేశంలో లేదు—ఈరాష్ట్రం లేదని దానికి పెద్దప్రసిద్ధి. 1933 లో రంజిత్ అక్కడ జబ్బుపడ్డాడు. కారణమేమంటే - ఆజైలుకు నుండివచ్చే పొగయావత్తు జైలులోనే వుంటు జబ్బుచెయ్యకుండావుండదనుకోనా! అక్కడ నెలలపాటు, అతనికి ఎంతో ఉపచారం చే కుదుటపడలేదు. రంజిత్‌తో కూడా బదిలీ చే అంతఆరోగ్యంగాలేదు;మరి; బేరెల్లీ జైలు వ

Blank Page

1180

Book Number	CP035211	**Date**	2-07-20
Front Cover	yes	**Back Cover**	yes
Blank Pages	CI, 121		
Missing Pages	1 - 8		
Prepared	Nandini	**Scanned**	K.Akshaya
PS		**Pages**	116

BOOK SIZE

H : 16.9

W :- 12.85